సూర్య
www.suryaa.com
**18** వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 26 సెప్టెంబర్ 2025 విజయవాడ

సంపుటి 18 | సంచిక 335

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం ఆశ్వయుజ మాసం చవితి ఉదయం 6.19 వరకు తదుపరి పంచమి, విశాఖ రాత్రి 8.13 వరకు, వర్జ్యం రా.12.38 నుంచి 2.25 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.06 వరకు తిరిగి మ.12.23 నుంచి 1.12 వరకు


6 లో



# స్వదేశీ ఉత్పత్తికే ప్రోత్సాహం

- అన్ని రంగాల్లోనూ ప్రజల ఆదాయం పెంచడమే లక్ష్యం
- జీఎస్టీ సంస్కరణలు నిరంతర ప్రక్రియ
- యూపీ పర్యటనలో ప్రధాని మోడీ వ్యాఖ్య
- ఉత్తర్ ప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన 2025ను ప్రారంభించిన ప్రధాని
- ఆత్మనిర్భర భారత్ వైపునకు దేశం సాగాలని సూచన

*అన్ని రంగాల్లోనూ స్వదేశీ ఉత్పత్తిని ప్రోత్సహించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. భారత్ తన భవిష్యత్ ప్రయాణంలో స్వదేశీ ఆర్థిక వ్యవస్థగా మారడంపై ఎక్కువగా దృష్టి పెట్టాలని అభిప్రాయపడ్డారు. దేశంలో వ్యాపారాలు అభివృద్ధి చెందడానికి తమ ప్రభుత్వం అనవసరమైన నిబంధనలను తొలగించిందని వెల్లడించారు. ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా' తయారీకి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చిప్ నుంచి షిప్ వరకు ప్రతిదీ భారత్లోనే తయారు చేయాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. ఉత్తర్రప్రదేశ్ అంతర్జాతీయ ట్రేడ్ షో-2025ను ప్రధాని మోదీ గ్రేటర్ నోయిడాలో ప్రారంభించారు. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్థ, భారత్-రష్యా బంధం వంటి పలు అంశాలపై మోదీ మాట్లాడారు.*

# మెగా డీఎస్సీ సూపర్ హిట్


2 లో

- అసాధ్యమన్నోళ్ల నోళ్లు మూత పడ్డాయి
- ఉపాధ్యాయ వృత్తి పవిత్రత కాపాడేలా హుందాగా వ్యవహరించండి
- మెగా డిఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు
- నవంబర్‌లో మరో టెట్ నిర్వహించి టీచర్ పోస్టులన్నీ భర్తీచేయటమే మా లక్ష్యం
- 150రోజుల్లో 150 కేసులు వేసినా విజయవంతంగా డిఎస్సీ పూర్తిచేశాం
- గురువుల మార్గదర్శనం వల్లే నేను ఈ స్థాయికి చేరుకున్నా: మంత్రి లోకేష్

*మెగా డీఎస్సీ సాధ్యమా అన్నారు..*
*మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేసి చూపించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై 15,941 మంది మెగా డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.*

## అసెంబ్లీ ప్రాంగణంలో అనెక్స్ భవనం ప్రారంభం

ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు


2 లో

## వైసీపీ హయాంలో శాంతిభద్రతలు లేవు

శాసనసభలో హోం మంత్రి అనిత








తోటి మనిషి కంటే గొప్పగా ఉండటంలో గొప్పతనం లేదు!నిజమైన గొప్పతనం అంటే తన పూర్వ స్వభావానికి ఉన్నతంగా ఉండటం."- ఎర్నెస్ట్ హెమింగ్‌వే



"హృదయం యొక్క సున్నితత్వానికి సమానమైన ఆకర్షణ లేదు." జేన్ ఆస్టెన్



"మోసం సమయంలో నిజం చెప్పడం ఒక విప్లవాత్మక చర్య." -జార్జ్ ఆర్వెల్

# అసెంబ్లీ ప్రాంగణంలో అనెక్స్ భవనం ప్రారంభం

● ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ● రూ.3.75 కోట్ల వ్యయంతో నిర్మాణం ● గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన భవనం
● అన్ని హంగుల ఏర్పాటుతో ఎంతో సౌకర్యవంతం ● గ్రౌండ్ ఫ్లోర్‌లో మీడియా సమావేశాలకు వీలుగా విశాల ప్రాంగణం
● కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పయ్యావుల, నారాయణ




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన వ్యవస్థ ప్రాంగణంలో నిర్మించిన అనెక్స్ భవనాన్ని గురువారం రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మంత్రులు పయ్యావుల కేశవ్, పి.నారాయణలతో కలిసి ప్రారంభించారు.అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్లో స్పీకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఈ భవనాన్ని అన్ని హంగులతో పునరుద్ధరించేందుకు సుమారు 5 కోట్ల రూ.లు వ్యయం అవుతుందని అంచనా వేయగా ఈ-టెండరింగ్ విధానం ద్వారా కేవలం 3 కోట్ల 57 లక్షల రూ.లకే నిర్మించడం జరిగిందని తెలిపారు.ఈభవనం గ్రౌండ్ ఫ్లోర్ లో మీడియా సమావేశాలకు వీలుగా సుమారు 100 మంది మీడియా ప్రతినిధులు కూర్చునే విధంగా మీడియా హాల్,ఈహాల్ ను ఆనుకుని డైనింగ్ హాల్,కిచెన్ నిర్మించామన్నారు.అదే విధంగా మొదటి అంతస్తులో ప్రభుత్వ చీఫ్ విప్ సహా 16 మంది ప్రభుత్వ విప్ ల చాంబర్లను,ఒక వెయింటింగ్ హాల్ ను ఏర్పాటు జరిగిందన్నారు.ఈ భవనంలో నిర్మాణాలను సకాలంలో కల్పించేందుకు రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ,రాష్ట్ర ఆర్థిక మరియు శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఎంతో సహకరించారని అదే విధంగా అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్,సిఆర్డిఏ అధికారులు నిరంతరం పర్యవేక్షించారని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ 5కోట్ల రూ.లు అవుతుందన్న భవనాన్ని 3కోట్ల 57 లక్షలకే ఆధునిక సౌకర్యాలతో నిర్మించడం జరిగిందన్నారు.రాష్ట్ర ఆర్థిక మరియు శాసన సభ వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ 5కోట్లు అవుతుందన్న ఈభవనాన్ని 3కోట్ల 57 లక్షలకే నిర్మించడం ఈ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనంగా ఈభవనం నిలుస్తుందన్నారు.ఏఅంశంలోను వృధా చేయకూడదనే లక్ష్యంతో ఈభవనాన్ని పారదర్శకంగా నిర్మించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విఫ్ జీవి.ఆంజనేయులు,అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్,ప్రభుత్వ విప్ లు దాట్ల సుబ్బరాజు,రెడ్డప్పగారి మాధవి,కాలవ శ్రీనివాసులు,బెందాళం అశోక్,శ్రీనివాస్,తంగిరాల సౌమ్య,పిజివిఆర్ నాయుడు,యార్లగడ్డ వెంకట్రావు,ధామస్,అరవ శ్రీధర్,తోట జగదీశ్వరి .

## అంతా ఇంతే!




మీలాగా సీఎం కావాలని శిష్యుడి జీవిత కాల ఆశయమేమో సార్ !

# వైసీపీ హయాంలో శాంతిభద్రతలు లేవు

● గతంలో స్కూల్ పిల్లలకు గంజాయి పంపిణీ చేసే దుస్థితి ● సీఎం కఠినంగా వ్యవహరించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది
● ఈగల్ విభాగం ద్వారా గంజాయిని కట్టడి చేశాం ● రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారు
● శాసనసభలో హోం మంత్రి అనిత

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్,సెప్టెంబర్ 25 :- రాష్ట్రంలో నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శాసనసభలో మాట్లాడిన ఆమె, వైసీపీ ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు లేవని, మద్యం ధరల భయంతో యువత గంజాయి వైపు మొగ్గుచూపిన దుస్థితిని గుర్తుచేశారు. అప్పట్లో స్కూల్ పిల్లలకే గంజాయి పంపిణీ చేసే దుస్థితి ఉండేదని, సీఎం చంద్రబాబు నాయుడు కఠినంగా వ్యవహరించడంతో పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చింది అని అన్నారు. గంజాయి మాఫియాను అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' విభాగం ద్వారా 40 వేలకు పైగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు.

నేరాలపై శాతం తగ్గుదల : జాతీయ స్థాయిలో వచ్చిన నివేదికల ప్రకారం రాష్ట్రంలో నేరాలు 60 శాతం మేరకు తగ్గాయని మంత్రి తెలిపారు. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా 'శక్తి' మొబైల్ యాప్ను తీసుకువచ్చాం. అలాగే న్యాయవ్యవస్థను పటిష్ఠం చేయడం వల్ల కేసుల్లో నిందితులకు శిక్షలు పడుతున్నాయి అని చెప్పారు.

ఫోరెన్సిక్ వ్యవస్థ పునరుద్ధరణ : వైసీపీ పాలనలో ఫోరెన్సిక్ ప్రయోగశాల నిర్మాణాన్ని నిలిపివేశారు. మేము ప్రభుత్వంలోకి వచ్చేసరికి 25 వేల ఫోరెన్సిక్ నివేదికలు పెండింగ్లో ఉండగా, వాటిని 1600కు తగ్గించాం. ఇది మా కట్టుబాటును చూపిస్తుంది అని అనిత పేర్కొన్నారు.

సోషల్ మీడియా ముప్పు పై ఆందోళన :రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారని, వారి ఉన్మాదం పరిశ్రమల అభివృద్ధికే అడ్డంకిగా మారిందన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం పట్ల విద్వేష ప్రచారం జరుగుతోందని, కొందరు కులపేర్లు మార్చుకుని అసభ్య పోస్టులు పెడుతున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ కుమార్తెపైనా అసభ్యంగా మాట్లాడటం దారుణమని చెప్పారు. ఈ తరహా



సోషల్ మీడియా నేరాలను అరికట్టేందుకు చట్టాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని హోం మంత్రి హితవు పలికారు. ఆర్థిక నేరాలు, డిజిటల్ నేరాల నియంత్రణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని తెలిపారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హోం మంత్రి స్పష్టం చేశారు.

# టైలరింగ్‌లో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు ప్రోత్సాహం

● గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి
● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మహిళా సాధికారితలో భాగంగా టైలరింగ్ లో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు రాష్ట్రంలోని వివిధ గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శాసన సభా సమావేశాల్లో ఆరో రోజు గురువారం ఎమ్మెల్యే బత్తుల బాలరామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి సవిత పైవిధంగా సమాధానమిచ్చారు. మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబు అని, ప్రతి ఇంటి నుంచి మహిళను పారిశ్రామిక వేత్తగా తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో మహిళల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 2019-24 మధ్య అప్పటి ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని గాలికొదిలేసిందన్నారు. మళ్లీ సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా, ఏపీ బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి మహిళల జీవనోపాధి నిమిత్తం ఉచిత టైలరింగ్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. 90 రోజుల పాటు టైలరింగ్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడమే కాకుండా సర్టిఫికెట్ కూడా ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళల కుట్టు శిక్షణ విజయంతంగా నిర్వహిస్తున్నామని, శిక్షణ పట్ల మహిళల్లో సంతోషం వ్యక్తమవుతోందని అన్నారు. శిక్షణకు హాజరయ్యే మహిళలను ఫేషియల్ రికగ్నేషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) హాజరు తీసుకుంటున్నామన్నారు. మహిళల ఉపాధి కల్పనకు ఏపీ స్కిల్ డవలప్ మెంట్ తో కలిసి పనిచేస్తున్నామన్నారు. పలు గార్మెంట్ సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి, టైలరింగ్ లో శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత సభకు వెల్లడించారు.

# మెగా డీఎస్సీ సూపర్ హిట్

● అసాధ్యమన్నోళ్ల నోళ్లు మూత పడ్డాయి ● ఉపాధ్యాయ వృత్తి పవిత్రత కాపాడేలా హుందాగా వ్యవహరించండి
● మెగా డిఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు ● నవంబర్‌లో మరో టెట్ నిర్వహించి టీచర్ పోస్టులన్నీ భర్తీచేయటమే మా లక్ష్యం ● 150రోజుల్లో 150 కేసులు వేసినా విజయవంతంగా డిఎస్సీ పూర్తిచేశాం
● గురువుల మార్గదర్శనం వల్లే నేను ఈ స్థాయికి చేరుకున్నా: మంత్రి లోకేష్



అమరావతి: మెగా డీఎస్సీ సాధ్యమా అన్నారు.. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేసి చూపించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై 15,941 మంది మెగా డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 150 రోజుల్లోనే డీఎస్సీ పూర్తి చేసిన.. విద్యాశాఖ మంత్రి లోకేశ్ను అభినందించారు.ఈ రాష్ట్రంలో పేదరికంలేని సమాజం రావాలి.. అది విద్య ద్వారానే సాధ్యమవుతుంది. అందులో టీచర్లదే కీలక పాత్ర. పిల్లల భవిష్యత్తు మారుస్తారనే టీచర్లను ఎక్కువగా గౌరవిస్తాను. నేను రాజకీయాల్లోకి రావడానికి ఎకనమిక్స్ ప్రొఫెసర్ డీఎల్ నారాయణ ప్రోత్సహించారు. యూనివర్సిటీ క్యాంపస్ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేశా. ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండేళ్లకే మంత్రి అయ్యాను. మనల్ని ప్రోత్సహించే వారుంటే ఆకాశమే హద్దుగా ఉంటుంది. పిల్లల్లో నైపుణ్యాలను ఉపాధ్యాయులే గుర్తించాలి. ప్రపంచ మార్పుల మేరకు ఏపీ యువత విద్య అభ్యసించాలి. పిల్లల మనోభావాల మేరకు చెబితే మంచి ఫలితాలు వస్తాయి" అని చంద్రబాబు అన్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా ఇకపై ప్రతిఏటా డిఎస్సీ నిర్వహిస్తాం, నవంబర్ లో టెట్ చేపడతాం, వచ్చేఏడాది మళ్లీ పారదర్శకంగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని పేర్కొన్నారు. సచివాలయం సమీప ప్రాంగణంలో మెగా డిఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 150రోజుల్లో డిఎస్సీ నిర్వహించడం ఒక చరిత్ర, ఇది నెవర్ బిఫోర్, ఎవర్ ఆఫ్టర్. రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో మాకు మూడుతరాలు డిఎస్సీ ప్రకటించే అవకాశం వచ్చింది. ఎన్టీఆర్, చంద్రబాబు తర్వాత నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు చేతులెత్తి నమస్కరిస్తున్నా. సమిష్టి కృషితో ప్రభుత్వ విద్యావ్యవస్థను దేశానికే దిక్సూచిగా మారుద్దాం...ఎపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం అంతా కలసికట్టుగా కృషిచేద్దాం. విద్యారంగాన్ని రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకు వ్యవస్థలో పలు కీలకమైన సంస్కరణలు తెచ్చాం. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యార్థిమిత్ర, డొక్కా




సీతమ్మ గారి పేరిట మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నాం. ప్రాథమిక విద్యలో నాణ్యత పెంచేందుకు 9600 స్కూళ్లలో వన్ క్లాస్ వన్ టీచర్ విధానాన్ని తెచ్చాం. విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావుగారిని క్యాబినెట్ ర్యాంకుతో సలహాదారుగా నియమించాం. కారు, ఫోన్ తోపాటు కనీసం బాటిల్ నీరు కూడా ఆయన తీసుకోలేదు. ఆయన నిబద్ధతను అభినందిస్తున్నా. నైతిక విలువలపై తాను రాసిన నాలుగు పుస్తకాలను విద్యార్థులకు అందించాలని ఆయన కోరారు. మహిళలను గౌరవించడం నర్సరీ నుంచే నేర్పించాలి. మార్పు మన ఇంటినుంచే రావాలి. మా ఇంట్లో మా తల్లి నుంచే గౌరవిస్తున్నాం. 1,2 తరగతుల పుస్తకాల్లో ఇంటిపనుల ఫోటోలను చెరో సగంగా ఉండేలా మార్పులు చేశాం. పాఠశాల విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చాం. విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించాం.. శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తున్నాం. నైతిక విలువలు, లింగ సమానత్వం, రాజ్యాంగం గురించి పాఠాలు రూపొందించామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**డిఎస్సీ అంటే సిబిఎన్...**

తెలుగుదేశం పార్టీ విద్యకు ఎప్పుడూ ఫస్ట్ ప్రయారిటీ ఇస్తోంది. సిబిఎన్ అంటే డిఎస్సీ... డిఎస్ సి అంటేనే టిడిపి గా పేరుపడింది. ఇప్పటివరకూ 14 సార్లు డీఎస్సీలు నిర్వహించ 2 లక్షల టీచరు పోస్టులు భర్తీ చేశాం. సెప్టెంబర్ 5న టీచర్స్ డేకి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు హాజరయ్యారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడు నిర్వహించిన డీఎస్సీలో ఎంపికైన వారు చేతులు ఎత్తండని కోరితే...హాలులో 99 శాతం మంది చేతులు ఎత్తారు. ఇదీ తెలుగుదేశం పార్టీ ఘనత....ఇదీ చంద్రబాబు గారి డీఎస్సీల చరిత్ర. ముఖ్యమంత్రిగా చంద్రబాబు గారు ప్రమాణ స్వీకారం చేసిన రోజున తొలి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టారు. చాలా మంది నవ్వారు.. కొందరు విమర్శించారు. కానీ డీఎస్సీల నిర్వహణలో టీడీపీ,



చంద్రబాబు గారి ట్రాక్ రికార్డు వీరెవ్వరికీ తెలియదు. బాబు గారు ఒక్కసారి కమిటైతే.. ఆ టాస్క్ కంప్లీట్ అయ్యే వరకూ ఆగరని ఈ డీఎస్సీ రిక్రూట్మెంట్ స్పష్టం చేసింది.

**అడ్డుకోవాలనే కుట్రతో కేసులు వేయించారు :** డీఎస్సీ ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదనే కుట్రతో కొందరు 150కిపైగా కేసులు వేయించారు. అధికారులు, న్యాయ సలహాలు తీసుకుంటూ ఎటువంటి లీగల్ సమస్యలు రాకుండా చూసుకున్నారు. 150 కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటూనే 150 రోజుల్లో డీఎస్సీ విజయవంతంగా నిర్వహించారు. మెగా డీఎస్సీ మెగా హిట్ కావడానికి కృషి చేసిన అధికారులు కోన శశిధర్, విజయరామరాజు, బి.శ్రీనివాసరావు, ఆకుల వెంకటరమణలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మెగా డీఎస్సీని ప్రభుత్వం 150 రోజుల్లోనే పూర్తిచేసి రికార్డు సృష్టించాం. సుమారుగా 16 వేల పోస్టులు ఒకేసారి భర్తీ చేయడం మరో రికార్డు. ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాత నిర్వహించిన మొదటి డీఎస్సీ లోనే ఇంప్లిమెంట్ చేశాం. స్పోర్ట్స్ కోటా 3 శాతం ఈ డీఎస్సీలో అమలైంది. మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు, స్పోర్ట్స్ కోటా సహా అన్ని కేటగిరీల్లో వెర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లు పకడ్బందీగా పాటించాం. విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో పురుషులకు సమానంగా మహిళలకు అవకాశాలు దక్కాలని తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి పనిచేస్తోంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి అత్యధికంగా డీఎస్సీలో 49.9% పోస్టులను మహిళలకు దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉంది.

**యువగళం యాత్రలోనే మెగా డిఎస్సీ ఆలోచన :** ఇంట్లో మొదటి గురువు అమ్మ. హెడ్ మాస్టర్ నాన్న. బడిలో గురువులే అమ్మానాన్నలు. అమ్మానాన్నల తరువాత పిల్లలు ఎక్కువ ఉండేది టీచర్ల తోనే. ప్రపంచంలో ఒక గొప్ప ఆస్తి ఉంది. అది దొంగలు దోపిడీ చెయ్యలేరు. అన్నదమ్ములు వాటాలు అడగరు. ఇతరులు మోసం చేసి తీసుకోలేరు. అదే విద్య. ఎంతో విలువైన విద్యా ఆస్తిని మీరంతా పిల్లలకు ఇవ్వబోతున్నారు. యువగళం పాదయాత్ర నుండి పుట్టింది మెగా డీఎస్సి ఆలోచన.



పాదయాత్ర లో నడిచేప్పుడు యువతీయువకులతో మాట్లాడేవాడిని. వాళ్ళు ఒక్కటే చెప్పేవారు. మేమంతా ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నాం. వైసిపి ప్రభుత్వం ఒక్క డీఎస్సి కూడా నిర్వహించలేదు. మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ వేయాలి అని కోరేవారు. అప్పుడే మెగా డీఎస్సీ ఆలోచన మొదలైంది. చంద్రబాబు గారు తొలి సంతకం డిఎస్సీపైన పెడతారని అప్పుడే చెప్పాను. నూతన ఉపాధ్యాయులంతా పట్టుదల, కమిట్ మెంట్ తో పనిచేయాలి. విద్యావ్యవస్థలో మార్పుతేవాలి. విద్య అంటే ఫిన్ ల్యాండ్, డిల్లీ మాత్రమే కాదు. ఆంధ్రా మోడల్ ఆఫ్




ఎడ్యుకేషన్ ప్రపంచానికి చూపాల్సిన బాధ్యత మీ అందరిపై ఉంది. వ్యవస్థలో మార్పు తెస్తానని విద్యాశాఖను కోరి మరీ తీసుకున్నా. అందరం కలసికట్టుగా పనిచేద్దాం, ప్రపంచానికి ఆంధ్రామోడల్ చూపిద్దాం. అయిదేళ్లలో ప్రతి విద్యార్థికి గ్యారంటీడ్ ఎఫ్ఎల్ ఎన్ అందిద్దాం. ఉత్తమ ఉపాధ్యాయులను ఫిన్ ల్యాండ్, సింగపూర్ అధ్యయనానికి పంపించాలని ముఖ్యమంత్రి గారికి నా విన్నపం.

**గురువుకు దక్కిన గొప్పగౌరవం :** ఒక గురువు దక్కిన గొప్ప గౌరవం గురించి ఈ రోజు మీకు చెబుతాను. అది అక్టోబర్ 3 , 1996 సంవత్సరం. అప్పటి రాష్ట్రపతి గౌరవనీయులైన శంకర్ దయాళ్ శర్మ గారు ఒమన్ దేశం అధికారిక పర్యటనకు వెళ్లారు. మస్కట్ ఎయిర్ పోర్టుకు ఏకంగా ఒమన్ రాజు ఖబూస్ బిన్ సైద్ వచ్చేశారు. ఆ దేశ అధికారులంతా కంగారు పడిపోయారు. ప్రోటోకాల్ నిబంధనలు పక్కనపెట్టి రాజు గారు ఎయిర్ పోర్టుకి రావడం ఏంటని షాక్ అయ్యారు. తాము ఏమైనా తప్పు చేశామా అని అందరూ భయపడుతున్నారు. డాక్టర్ శంకర్ దయాళ్ శర్మను సాదరంగా స్వాగతించారు ఒమన్ రాజు. రాజు తన కారులో శంకర్ దయాళ్ శర్మను ఎక్కించుకుని, తానే డ్రైవ్ చేసుకుంటూ తీసుకెళ్లారు. ఏమీ అర్థంకాని ఒమన్ ఉన్నతాధికారులు.. ప్రోటోకాల్ ఇలా బ్రేక్ అవడంపై సీరియస్ అయ్యారు. ఒమన్ రాజభవనంలోకి చేరాక తెలిసింది ఏంటంటే ఒమన్ రాజు గతంలో పూణేలో చదువుకున్నారు. అప్పుడు ఆయనకు పాఠాలు చెప్పింది మన శంకర్ దయాళ్ శర్మ గారేనట. ఒమన్ రాజు తన గురువుకి ఇచ్చిన గౌరవం చూశారు కదా. దేవుడు, గురువు ఒకేసారి ఎదురుపడితే మొదట గురువుకే నమస్కారం చేస్తానన్నారు గురు కబీర్ దాస్. అది గురువుల గొప్పతనం.

**నాకు లైఫ్ టైమ్ గురువు చంద్రబాబు గారే :** దేశానికి అధినేత అయినా గురువు దగ్గర చదువుకున్న విద్యార్థే. వరల్డ్ రిచ్చెస్ట్ పర్సన్ కూడా ఒక గురువుకు స్టూడెంటే. ఇంజనీర్, డాక్టర్, యాక్టర్, లీడర్, లాయర్... ఎవ్వరైనా ఓ గురువు వద్ద శిష్యుడే. సర్వేపల్లి రాధాకృష్ణన్ తనకు కృష్ణుడితో సమానమైన గురువు అని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే బాలికా విద్య కోసం ఎంతగానో కృషి చేసారు. నాకు లైఫ్ టైం గురువు మా నాన్న గారు చంద్రబాబు గారు. మిమ్మల్ని చూస్తుంటే నా టీచర్లు గుర్తొచ్చారు. వాళ్లు చెప్పిన పాఠాలు, కొట్టిన దెబ్బలు ఇంకా నాకు గుర్తున్నాయి. స్కూల్ లో మాది గోల బ్యాచ్ ... మేము ఫ్రెండ్స్ ఆఫ్ ఫస్ట్ బెంచర్స్. అంటే మాది లాస్ట్ బెంచ్. కానీ లాస్ట్ బెంచ్ నుండి స్టాంఫోర్డ్ కి నా ప్రయాణం ఎలా జరిగిందో మీకు చెబుతాను. స్కూల్ లో మంజులా మ్యాడం కొట్టిన దెబ్బలు, రమాదేవి మ్యాడం నేర్పిన డిసిప్లిన్ నాకు గుర్తున్నాయి. ఇంటర్ లో నారాయణ మాస్టారు బ్రిడ్జ్ కోర్సు. కార్నెగీ మెల్లన్ యూనివర్సిటీ లో ప్రొఫెసర్ రాజిరెడ్డి గారి డైరెక్షన్ నేను ఎప్పటికీ మర్చిపోలేను. ప్రపంచంలో ఏ రంగంలో ఉన్నవారైనా, ఎంత గొప్పవారైనా తమ టీచర్లను గౌరవిస్తూ ఉంటారని మంత్రి లోకేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, రాష్ట్ర మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# హంస వాహనంపై విహరించిన శ్రీనివాసుడు



తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీమలయప్ప స్వామి హంస వాహనంపై సరస్వతీ దేవి అలంకారంలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.

## శుక్రవారం తెల్లవారుఝామున మూడు గంటల నుంచే దర్శనం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి దసరా శరన్నవరాత్రులలో ఐదవ రోజైన శుక్రవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి గా భక్తులకు దర్శనమిస్తారని దుర్గగుడి ఈవో శీనా నాయక్ తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల నుంచే భక్తులను దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా కొందరు వీఐపీలు బంగారు వాకిలి నుంచే అమ్మవారిని దర్శించుకున్నారని, మిగిలిన వారు కూడా ఇదే రీతిలో దర్శించుకుంటే సామాన్య భక్తులకు మరింత త్వరగా దర్శనం లభిస్తుందని చెప్పారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండకుండా చూడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని చెప్పారు.గురువారం నాడు అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి గా దర్శనమిచ్చారని, పది సంవత్సరాలకు ఒకసారి ఈ అలంకారంలో దర్శనమిస్తారనిచెప్పారు. అందువల్లనే గురువారం భక్తుల తాకిడి పెరిగిందని వెల్లడించారు.గురువారం సాయంత్రానికి 29 లక్షల ఆదాయం నాల్గవ రోజు సాయంత్రం 5 గంటలకు 66,313మంది భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నట్లు చెప్పారు. రాత్రి గం. 12 వరకు అమ్మవారినీ దర్శించుకునే అవకాశం ఉన్నందున ఈ సంఖ్య మరింత పెరగవచ్చని తెలిపారు. చిన్నారులు తప్పిపోకుండా 6,483 ట్యాగ్ లు చిన్నపిల్లలకు వేశామన్నారు. 18,028 మందికి అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు.దసరా ఉత్సవాలలో నాల్గవ రోజు సాయంత్ర సమయానికి పలు రకాల సేవలు, దర్శన టికెట్ల విక్రయ రూపేణా రూ. 29లక్షల 63 వేల 455 రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. మూడు వందల రూపాయలు టిక్కెట్లు 2,351 విక్రయించగా 7,05,300 ల రూపాయలు, వంద రూపాయల టిక్కెట్లు 2,626 విక్రయించగా 2,62,600 రూపాయలు, 15 రూపాయల లడ్డులు 14,866 విక్రయించగా 2లక్షల 22వేల 990 రూపాయలు , వందరూపాయల లడ్డు బాక్స్ లు 15,899విక్రయించగా రూ.15,89,900 ఆదాయం వచ్చిందన్నారు. ఇది కాకుండా పరోక్షంగా జరిగిన ప్రత్యేక కుంకుమార్చనల ద్వారా 56 వేలు, ప్రత్యేక పరోక్ష చండిహోమం ద్వారా 12 వేలు అదేవిధంగా ప్రత్యేక ఖడ్గమాలార్చన ద్వారా రూ.25,580 ఫోటో%ఽ% క్యాలెండర్ల విక్రయం ద్వారా 5,500 రూపాయలు, కేశఖండన ద్వారా రూ.79, 400, ఇతరత్రా 4,185 రూపాయల .



మీరు ఎగరాలనుకుంటే, మిమ్మల్ని బరువుగా ఉంచే వాటిని మీరు వదులుకోవాలి."

-టోనీ మోరిసన్



"మన వెనుక ఉన్నది మరియు మన ముందు ఉన్నది మనలో ఉన్నదానితో పోలిస్తే చాలా చిన్న విషయాలు."

-రాల్ఫ్ వాల్డో ఎమర్సన్



"ప్రతి ఒక్కరూ ప్రపంచాన్ని మార్చాలని ఆలోచిస్తారు, కానీ ఎవరూ తనను తాను మార్చుకోవాలని అనుకోరు."

-లియో టాల్‌స్టాయ్

# బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమల స్థాపనకు కృషి

- రూల్స్‌కు విరుద్ధంగా ఇచ్చిన అనుమతులపై సమీక్ష
- పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి బొబ్బిలి గ్రోత్ సెంటర్లో పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె రంగారావు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలంలోని గొల్లపల్లి, మెట్టవలస, పనుకువలస, జి. సీతారామపురం, విజయరామాపురం గ్రామాల్లో 1149 ఎకరాలు, 81 సెంట్ల విస్తీర్ణంలో బొబ్బిలి గ్రోత్ సెంటర్ను ఏపీఐఐసీ అభివృద్ధి చేసిందన్నారు. ప్రస్తుతం 281 ఎకరాల 22 సెంట్ల విస్తీర్ణంలో 127 ప్లాట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అవసరమైన విధంగా పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎం.ఎస్.ఎంఈ పార్కు ఏర్పాటుచేస్తామన్నారు. విజయనగరం జిల్లాలోని బొబ్బిలి, కోటక్కిలో 20 ఎకరాల్లో ఎం.ఎస్.ఎం.ఈ పార్కు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. త్వరలోనే బొబ్బిలి గ్రోత్ సెంటర్ను విజిట్ చేస్తామన్నారు. అక్కడ పరిస్థితిలు క్షేత్ర స్థాయిలో చూసి పరిశ్రమలు వచ్చేందుకు వీలుగా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకంటే ముందు దీనిపై రివ్యూ చేస్తామని మంత్రి టి.జి భరత్ సభలో తెలిపారు.ఇక పరిశ్రమలు ఏర్పాటుచేస్తున్నవారు డీపీఆర్కు అనుగుణంగా లేకపోతే అలాంటి వాటిపై ప్రభుత్వం తగిన విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. నిబంధనలు పక్కనపెట్టి గత ప్రభుత్వంలో ఎకరం 10 లక్షలకే ఇచ్చారని సభ్యులు చెబుతున్నారని.. అలాంటి వాటిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే రూల్స్ కు విరుద్ధంగా ఉన్న వాటిని క్యాన్సిల్ చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రూల్సుకు విరుద్ధంగా ఉన్నవాటిని పరిశీలిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వంలో ఎలాంటి అవకతవకలు జరగడానికి వీలు ఉండదన్నారు. ఇక బొబ్బిలి గ్రోత్ సెంటర్లో పరిశ్రమలు పెట్టేందుకు తగిన నీటి వసతిపై అధ్యయనం చేస్తామన్నారు. అక్కడి పరిస్థితిని పరిశీలించి పరిశ్రమలకు కావాల్సిన విధంగా అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇండస్ట్రియల్ పాలసీలు రూపొందించే విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఎంతో అధ్యయనం చేశామన్నారు. ప్రభుత్వం తరుపున మెరుగైన ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.అలాంటి వాటిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే రూల్స్ కు విరుద్ధంగా ఉన్న వాటిని క్యాన్సిల్ చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రూల్సుకు విరుద్ధంగా ఉన్నవాటిని పరిశీలిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వంలో ఎలాంటి అవకతవకలు జరగడానికి వీలు ఉండదన్నారు. స్కిల్ డెవలప్మెంట్ విషయంలో మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు చెప్పారు. పరిశ్రమలు రావడం వల్ల వచ్చే ఉద్యోగావకాశాలపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు.తమ ప్రభుత్వంలో ఎలాంటి అవకతవకలు జరగడానికి వీలు ఉండదన్నారు.తగిన నీటి వసతిపై అధ్యయనం చేస్తామన్నారు. అక్కడి పరిస్థితిని పరిశీలించి ఇక బొబ్బిలి గ్రోత్ సెంటర్లో పరిశ్రమలు యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నామన్నారు. పరిశ్రమలకు ఎక్కువ ధరకు భూములు ఇస్తున్నారన్న అంశంపై మంత్రి క్లారిటీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భూముల రేట్లు నిర్ణయించడం జరుగుతుందన్నారు.

# జెట్ స్పీడ్‌లో హైదరాబాద్ - విశాఖ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి వచ్చే ఏడాది జనవరి నుంచి హైదరాబాద్, విశాఖపట్నం మధ్య రహదారులను ఆధునికరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. దీని వలన ప్రయాణ సమయం 5 గంటలు తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.. దీనికి ప్రధాన కారణం ఖమ్మం నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలోని దేవరపల్లి జంక్షన్ వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రూ.4054 కోట్ల వ్యయంతో ప్రారంభమైన పనులు తుది దశకు చేరుకున్నాయి. దీనిపై ప్రతి వాహనం 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించడానికి అనువుగా రహదారి నిర్మాణం జరుగుతోంది. అంటే ఈ రహదారిపై తిరిగే వాహనాలు వేగంతో ప్రయాణించాలన్నమాట. ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు కేవలం 11 ఎగ్జిట్స్ ఉంటాయి. విశాఖపట్నం వెళ్లేవారు విజయవాడ వెళ్లే అవసరం లేకుండా ఖమ్మం, సత్తుపల్లి మీదుగా దేవరపల్లి జంక్షన్ కు చేరుకుంటారు. అక్కడి నుంచి రాజమండ్రి, కాకినాడ, మీదుగా వైజాగ్ వెళతారు.. దీనివల్ల 125 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. జాతీయ రహదారు ప్రాధికార సంస్థ నిర్వహిస్తున్న ఈ రహదారి పనులు దాదాపు పూర్తవుతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య ఉన్న 676 కిలోమీటర్ల దూరం ప్రయాణించాలంటే 12 గంటల సమయం పడుతోంది. రైలులో వెళ్లాలన్నా ఇదే సమయం పడుతోంది. అలా కాకుండా ఈ హైవే అందుబాటులోకి వస్తే 125 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. హైవే మొత్తం పొడవు 162 కిలోమీటర్లు. ఇది అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం తగ్గడంతోపాటు ఇంధనాన్ని ఆదాచేయవచ్చు. అంతేకాకుండా సరకు రవాణాను వేగవంతం చేయవచ్చు.

# AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

AU SMALL FINANCE BANK – A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

## అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23660000477701, షేక్ నయాబ్ రసూల్, షేక్ రెహ్మత్ | 25-Jun-24 Rs. 10,70,692/- 20-జూన్-24 నాటికి పది లక్షల డెబ్బై వేల ఆరు వందల తొంబై రెండు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి బేరింగ్ నెం. బాపట్ల జిల్లా అద్దంకి ఎస్.డి. బి కొరిసపాడు మండలం - H/0 బొడ్డువారిపాలెం మేదరమెట్ల గ్రామపంచాయతీ- H/0 బొడ్డువారిపాలెం మేదరమెట్ల గ్రామ గ్రామకంతం డి.నెం.888- చేయండి. No.7-5B - 96.8చదరపు విస్తీర్ణంలో సరిహద్దుల పరిధిలో. యార్డ్‌లు లేదా 80.92 చ.మీ.లు అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన సైట్. తూర్పు: పంచాయిత్ బజార్, వెస్ట్ హౌస్ ఆఫ్ షిక్ మస్తాన్, ఉత్తరం: షేక్ మాబుల్లా ఇల్లు, దక్షిణం: షేక్ భాషీరాబీ ఇల్లు | | |
| (Loan A/C No.) 23660000473078, దాసరి యేహసు రావు, దాసరి శివరంజని | 27-Aug-24 Rs. 5,83,465/- 19-ఆగస్టు-24 నాటికి ఐదు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి బేరింగ్ నెం. బాపట్ల జిల్లా, అద్దంకి S.R.- అద్దంకి మండలం - అద్దంకి నగర పంచాయితీ ప్రాంతం - దక్షిణ అద్దంకి గ్రామం S.No.1152- అసెస్‌మెంట్ నం.1147003295- డో.నం.38-211 గుర్రాల కాలనీ యాక్స్ బిట్ బిట్ ఎక్సెండ్ బిట్ బిట్ ఎక్సెండ్ హౌస్ మరియు సైట్ బిట్ 160 చదరపు గజాల స్థలం, ఇందులో 320 చ.అడుగుల Acc ఇల్లు అన్ని ఫిక్స్‌చర్లు మరియు సౌలభ్య హక్కులు తూర్పు: నిల్, పశ్చిమం: నగర పంచాయితీ బజార్, ఉత్తరం: ఇల్లు బెజవాడ శ్రీలతకు అమ్మబడింది, దక్షిణం: బెజవాడ శ్రీలతకు ఇల్లు అమ్మబడింది. | | |
| (Loan A/C No.) 23660000575346, పందిరికుమారి, పందిరి రవి కుమార్ | 24-Sep-24 Rs. 6,58,592/- 13-సెప్టెంబర్-24 నాటికి ఆరు లక్షల యాభై ఎనిమిది వేల ఐదు వందల తొంబై రెండు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా ఒంగోలు ఆర్.డి. దర్శి ఎస్.డి. ముండ్లమూరు మండలం నూజెల్లపల్లి గ్రామ పంచాయతీ నూజెల్లపల్లి గ్రామం డి.నం. 140/5 డి.నం. 1-54- అసిస్‌మెంట్ నెం.495- సరిహద్దుల లోపల 3500 చదరపు అడుగుల విస్తీర్ణంలో లింకులు లేదా 169.4 చదరపు గజాలు లేదా 142.296 చదరపు మీటర్ల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్మెంట్ రిగ్స్ తూర్పు: పందిరి భాస్కర రావు స్థలం, పశ్చిమ పాఠశాల, ఉత్తరం: పందిరి చైనా రూబెన్ ఆస్తి, దక్షిణం: పంచాయిత్ రోడ్ | | |
| (Loan A/C No.) 22660000702361, నక్కల రాంబాబు, చావా అనూష | 30-Sep-24 Rs. 9,58,136/- 13-సెప్టెంబర్-24 నాటికి తొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల నూట ముప్పై ఆరు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రస్తుతం బాపట్ల జిల్లా బాపట్ల R D అద్దంకి . D అద్దంకి మండలం H/0 దక్షిణ అద్దంకి వేలమూరిపాడు గ్రామ పంచాయతీ H/O దక్షిణ అద్దంకి వేలమూరిపాడు గ్రామకంతం D. No. 1330 An Extent Of Ac. 6-95 సెంట్లు ప్రాపర్టీ. సరిహద్దుల పరిధిలో 145.2 చదరపు గజాలు లేదా 121 .38 చ. అన్ని సౌలభ్య హక్కులతో సైట్ యొక్క మీటర్లు. తూర్పు: యమర్తి వెంకటేశ్వర్లు స్థలం, పశ్చిమం: పంచాయతీ బజార్, ఉత్తరం: ల్స్టాల అనిల్, దక్షిణం: పచ్చవ అంజమ్మ ఇల్లు | | |
| (Loan A/C No.) 22660001416782, కంభంపాటి అలీ బాబు, వలపర్ల జానుమ్మ | 13-Nov-24 Rs. 8,65,045/- 14-అక్టోబర్-24 నాటికి ఎనిమిది లక్షల అరవై ఐదు వేల నలభై ఐదు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా - బాపట్ల ఆర్ డి - అద్దంకి ఎస్.డి. - కొరిసపాడు మండలం - మేదరమెట్ల గ్రామ పంచాయతీ - బొడ్డువానిపాలెం గ్రామకంతం ఎస్.నం.239/1 డోర్ నెం.766 - అసెస్‌మెంట్ నెం.1215 - 2750 చదరపు లింకుల విస్తీర్ణం లేదా 133.1 చదరపు గజాలు లేదా 111.284 చదరపు మీటర్ల స్థలం సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల 270 చదరపు లింకుల విస్తీర్ణం లేదా 133.1 చదరపు గజాలు లేదా 111.28 చదరపు మీటర్ల స్థలం అన్ని పాసేజ్ మరియు సడలింపు హక్కులతో ఉంది. తూర్పు: పంచాయతీ బజార్, పశ్చిమం: పుమారి వదనం ఆస్తి, ఉత్తరం: చందల అంజయ్య ఆస్తి, దక్షిణం: అప్పికట్ల వీరమ్మ ఆస్తి | | |
| (Loan A/C No.) 22660000301825, భవనాసి నాగ వర్ధని, భవనాసి కోటయ్య | 31-Dec-24 Rs. 5,07,587/- 12-డిసెంబర్-24 నాటికి ఐదు లక్షల ఏడు వేల ఐదు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా - నరసరావుపేట R.D. R విర్టుకొండ S.D. వినుకొండ మండలం - నాగులవరం గ్రామ పంచాయతీ - నాగులవరం గ్రామం డి.నెం.35 -డోర్ నెం.5-7 - Rcc బిల్డింగ్ Qnd సైట్ సరిహద్దుగా ఉంది. సరిహద్దుల పరిధిలో 145.2 చరపు గజాల స్థలం, ఇందులో 200 చదరపు. అన్ని ఫిక్స్‌చర్‌లు మరియు సౌలభ్యం హక్కులతో Rcc బిల్డింగ్ అడుగులు. తూర్పు: రోడ్డు, పడమర: గోకనకొండ రోడ్, ఉత్తరం: హౌస్ ఆఫ్ జంగం కోటయ్య, దక్షిణం: బజార్ | | |
| (Loan A/C No.) 22660001284708, నునె సుబ్బా రావు, నునె మార్తమ్మ | 31-Dec-24 Rs. 6,94,824/- 12-డిసెంబర్-24 నాటికి ఆరు లక్షల తొంబై నాలుగు వేల ఎనిమిది వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా మార్కాపురం R D దర్శి Sd ముండ్లమూర్ మండలం నూజెల్లపల్లి గ్రామ పంచాయితీ నూజెల్లపల్లి గ్రామం డో నెం 140/5 ఒక విస్తీర్ణం Ac. 3-63 సెంట్లు అసెస్‌మెంట్ నెం 496 డోర్ నెం 1-630 ఇళ్లు మరియు సైటు సరిహద్దులలో సరిహద్దులు ఎక.03 సెంట్లు లేక 121.38 చదరపు మీటర్లు స్థలం ఇందులో 200 చదరపు అడుగుల Rcc భవనం అన్ని ఫిక్చర్స్ మరియు సౌలభ్యం హక్కులతో తూర్పు: తాడిపూడి సారమ్మ ఆస్తి, పశ్చిమం: నూనె సాయిబాబు ఆస్తి, ఉత్తరం: పంచాయితీ రోడ్డు, దక్షిణం: కందుల అంజమ్మ ఆస్తి | | |
| (Loan A/C No.) 23660000072733, ఒంటేరు శ్రీమరి రావు, ఒంటేరు అంజయ్య, ఒంటేరు మంగమ్మ | 21-Jan-25 Rs. 7,17,833/- 16-జనవరి-25 నాటికి ఏడు లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా దర్శి ఎస్.డి. వద్ద లేని స్థిరాస్తి మొత్తం భాగం మరియు పార్శిల్ ం ముండ్లమూరు మండలం -ఉంటమహేశ్వరపురం గ్రామ పంచాయతీ ప్రాంతం -ఉంటమహేశ్వరపురం గ్రామకాంతం S.No.341/1 డోర్ నెం. 3-62 దగ్గర - ఆస్తి. సరిహద్దుల లోపల 4000 చదరపు లింకులు లేదా 193.6 చదరపు గజాల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. తూర్పు: ఆస్తి అప్పాపనబోయిన కోటయ్య, పశ్చిమం: ఒంటేరు అంజయ్య మిగిలిన స్థలం, ఉత్తరం: పంచాయతీ సిమెంట్ రోడ్డు, దక్షిణం: ఆస్తి అప్పాపనబోయిన వెంకటేశ్వర్లు | | |
| (Loan A/C No.) 23660000074079, మున్నంగి రాంబాబు, మున్నంగి మార్తమ్మ | 03-Feb-25 Rs. 5,60,884/- 16-జనవరి-25 నాటికి ఐదు లక్షల అరవై వేల ఎనిమిది వంవదల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా బాపట్ల రోడ్డు దర్శి వీధి అద్దంకి మండలం వెంపరాల గ్రామ పంచాయతీ వెంపరాల గ్రామకంతం డి నం 228/13 డోర్ నెం 4-95-1 అసెస్‌మెంట్ నెం 248 2500 చదరపు లింకులు లేదా 121 చదరపు గజాలు లేదా 101.168 చదరపు మీటర్ల స్థలం సరిహద్దుల లోపల 2500 చదరపు లింకులు లేదా 121 చదరపు గజాలు లేదా 101.168 చదరపు మీటర్ల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో తూర్పు: యడ్లపల్లి పౌల్ ఆస్తి, పశ్చిమం: తాళ్లూరి నందయ్య ఆస్తి, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: మున్నంగి జయరావు ఆస్తి | | |
| (Loan A/C No.) 23660000279133, విదియాల కృష్ణ, విదియాల మార్తమ్మ | 28-Feb-25 Rs. 5,41,203/- 24-ఫిబ్రవరి-25 నాటికి ఐదు లక్షల నలభై ఒక్క వేల రెండు వందల మూడు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి బేరింగ్ సంఖ్య బాపట్ల జిల్లా బాపట్ల రోడ్ అద్దంకి ఎస్డి అద్దంకి మండలం ధేనువుకొండ గ్రామ పంచాయితీ ధేనువుకొండ గ్రామకంతం డి.నెం 279/4 డి.నెం 1-93 అసెస్‌మెంట్ నెం 392 - 5000 చదరపు 242 చదరపు గజాలు లేదా 824 చ. 5000 చ. లింక్‌లు లేదా 242 చదరపు గజాలు లేదా 203 చదరపు మీటర్లు సరిహద్దులలో చ.మీ. తూర్పు: పంచాయిత్ రోడ్, పశ్చిమం: వడియాల అంజమ్మ స్థలం, ఉత్తరం: కావూరి పించమ్మ స్థలం, దక్షిణం: వడియాల నారయ్య స్థలం | | |
| (Loan A/C No.) 22660000885644, నునె నాగరాజు, నునె శిరీష | 04-Apr-25 Rs. 9,03,217/- 26-మార్చి-25 నాటికి తొమ్మిది లక్షల మూడు వేల రెండు వందల పదిహేడు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఆ స్థలం అంతా మరియు స్థిరాస్తి పార్శిల్ ప్రకాశం జిల్లా ఒంగోలు ఆర్.డి. - దాసి ఎస్.డి. - ముండ్లమూరు మండలం -నూజెల్లపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం -నూజెల్లపల్లి గ్రామం S.No.207/7 - ప్రస్తుతం నూజెల్లపల్లి గ్రామం వార్డ్ నం. 1 - డోర్ నం. 1-49-అసెస్‌మెంట్ నం.491 - RCC ఇల్లు మరియు స్థలం సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల 242 చదరపు గజాల స్థలం, దీనిలో 450 చదరపు అడుగుల RCC భవనం అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో ఉంది. తూర్పు: రోడ్డు-ఇటువైపు 35 అడుగులు, పడమర: పందిరి అంకయ్య ఇల్లు-ఇటువైపు 35 అడుగులు, ఉత్తరం: Cc రోడ్డు-ఇటువైపు 62.3 అడుగులు, దక్షిణం: ఇల్లు ఆఫ్‌పండిరి ప్రభాకర్ రావు-ఇటువైపు 62.3 అడుగులు | | |
| (Loan A/C No.) 23660000268004, వేముల శ్రీను, వేముల శివ | 29-Mar-25 Rs. 7,48,065/- 26-మార్చి-25 నాటికి ఏడు లక్షల నలభై ఎనిమిది వేల అరవై ఐదు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా దర్శి ఎస్ డి ముండ్లమూరు మండలం ఉమామహేశ్వరపురం గ్రామ పంచాయతీ ప్రాంతం ఉమామహేశ్వరపురం గ్రామకంతం సర్వే నం. 341/1 దగ్గర డోర్ నెం. 3-62 ఇల్లు మరియు స్థలం. సరిహద్దుల లోపల 2500 చదరపు లింకులు లేదా 121 చదరపు గజాల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. తూర్పు వేముల రమేష్ ఆస్తి, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: వేముల కొండలు భూమి, దక్షిణం: చల్ల శ్రీను ఆస్తి | | |
| (Loan A/C No.) 23660001214100, వేముల రామాంజి, వేముల లక్ష్మీతిరుపతమ్మ | 04-Apr-25 Rs. 8,37,307/- 26-మార్చి-25 నాటికి ఎనిమిది లక్షల ముప్పై ఏడు వేల మూడు వందల ఏడు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా ఒంగోలు ఆర్డి దర్శి శ్రీ ముండ్లమూరు మండలం నాయుడుపాలెం గ్రామ పంచాయతీ పరిధి తమ్మలూరు గ్రామం ఎస్ నెం 225 ఎసి విస్తీర్ణం 0-07 సెంట్లు ఇందులో ఎసి 0-04 సెంట్ల స్థలం సరిహద్దుల్లో ఉంది. ఎసి విస్తీర్ణం 0-06 సెంట్లు లేదా 193.6 చదరపు గజాల స్థలం అన్ని పాసేజ్ మరియు సౌలభ్యం హక్కులతో తూర్పు R & B రోడ్ , పశ్చిమం: రోడ్డు , ఉత్తరం: బత్తుల అనిత సైట్ , దక్షిణం: చొప్పరపు హనుమంత రావు | | |
| (Loan A/C No.) 22660000859964, తటపూడి వెంకయ్య, తటపూడి లలిత | 28-May-25 Rs. 6,25,124/- 27-మే-25 నాటికి ఆరు లక్షల ఇరవై ఐదు వేల నూట ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా - దర్శి జిల్లా - ముండ్లమూరు మండలం - వెంపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం - వెంపాడు గ్రామకంతం S.No.190 - డోర్ నంబర్ 1-163 దగ్గర - ఆస్తి కట్టబడింది. సరిహద్దుల లోపల 5000 చదరపు అడుగుల విస్తీర్ణంలో లింకులు లేదా 242 చదరపు గజాల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. తూర్పు: పంచాయతీ బజార్, పడమర: గండి గంగయ్య స్థలం, ఉత్తరం: తాతపూడి కోటేశ్వరరావు ఆస్తి, దక్షిణం: వడ్లముడి సుందరం స్థలం | | |
| (Loan A/C No.) 22630000038370, షేక్ కలేషా వలి, షేక్ హసీన | 27-May-25 Rs. 7,59,747/- 26-మే-25 నాటికి ఏడు లక్షల యాభై తొమ్మిది వేల ఏడు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: నరసరావుపేట Rd నరసరావుపేట S D ప్రస్తుత బోపట్ల జిల్లా బల్లికురువ మండలం కొప్పెరపాడు గ్రామ పంచాయితీ కొప్పెరపాడు గ్రామకంతం D No 228/B1 ఎసి 2-39 సెంట్లు అసెస్‌మెంట్ నెం 252 డోర్ నెం 3-31 ఆస్థుల సరిహద్దులు 121 లోపల 101.156 చదరపు మీటర్ స్థలం అన్ని పాసేజ్ మరియు సౌలభ్యం హక్కులతో తూర్పు: హౌస్ ఆఫ్ షేక్ ఖాసిం షా, పశ్చిమం: బజార్, ఉత్తరం: సిలార్ బీ ఇల్లు, దక్షిణం: షేక్ హసీనా స్థలం | | |
| (Loan A/C No.) 22660001401420, ఒగెబోయిన ఆంజనేయులు, ఒగెబోయిన అంకమ్మ | 28-May-25 Rs. 9,23,088/- 27-మే-25 నాటికి తొమ్మిది లక్షల ఇరవై మూడు వేల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా నరసరావుపేట రోడ్డు నరసరావుపేట జిల్లా సంతమగులూరు మండలం కామేపల్లి గ్రామ పంచాయతీ కామేపల్లి గ్రామం డో. నెం 146 ఇల్లు మరియు స్థలం సరిహద్దుల లోపల 157.3 చదరపు గజాలు లేదా 131.50 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 640 చదరపు అడుగుల RCC భవనం అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో తూర్పున ఈ ఆస్తి యొక్క స్వంత కాంపౌండ్ వాల్ మరియు సన్నెబోయిన వెంకప్పయ్య ఇల్లు, పశ్చిమం: పంచాయతీ బజార్, ఉత్తరం: ఈ ఆస్తి యొక్క స్వంత కాంపౌండ్ వాల్ మరియు సన్నెబోయిన కోటేశ్వరరావు ఇల్లు, దక్షిణం: సదాం కృష్ణ స్థలం | | |

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23630000025953, బుర్రి వీర లక్ష్మీ, బుర్రి సురేష్, బుర్రి శ్రీనివాసులు | 15-May-25 Rs. 13,57,439/- 15-మే-25 నాటికి పదమూడు లక్షల యాభై ఏడు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఆస్తి బేరింగ్ సంఖ్య బాపట్ల జిల్లా - బాపట్ల R.D -అద్దంకి S.D - అద్దంకి మండలం - చినకొత్తపల్లి గ్రామ పంచాయితీ - చినకొత్తపల్లి గ్రామకాంతం D.No. 204 -అసెస్‌మెంట్ నెం.107 - 286 చ.గజాల విస్తీర్ణం లేదా 239.124 చ.మీ. సరిహద్దులతో 286 చదరపు గజాల విస్తీర్ణంలో అన్ని పాసేజ్ మరియు సౌలభ్యం హక్కులతో. తూర్పు: గుజ్జుల జగన్మోహన రెడ్డి స్థలం, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: బుర్రి ఆది నారాయణ, దక్షిణం: కాలిన ఆదినారాయణ స్థలం | | |
| (Loan A/C No.) 23660000074039, పండిరియోగమ్మ, పండిరి మరియ బాబు | 15-May-25 Rs. 9,33,565/- 15-మే-25 నాటికి తొమ్మిది లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే | 19-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రాపర్టీ బేరింగ్ నెం. ప్రకాశం జిల్లా -మార్కాపురం R.D -దర్శి S.D - ముండ్లమూరు మండలం - నూజెల్లపల్లి గ్రామ పంచాయతీ- నూజెల్లపల్లి గ్రామం D.No.140/5 -An ac.3-63 సెంట్లు -అసెస్‌మెంట్ నెం.-490 -డోర్ నెం.1-82 ద్వారా సైట్ తూర్పు: పంచాయితీ రోడ్డు, పడమర: పందిరి అంకయ్య ఇల్లు., ఉత్తరం: నూనె చిన నాగేశ్వరరావు ఇల్లు, దక్షిణం: పందిరి చినబాబు ఇల్లు. | | |
| (Loan A/C No.) 22660000877910, గుండ్లతోటి అక్కమ్మ, గుండ్లతోటి యలమందయ్య | 21-Aug-24 Rs. 13,36,414/- 13-ఆగస్టు-24 నాటికి పదమూడు లక్షల ముప్పై ఆరు వేల నాలుగు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే | 20-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి బేరింగ్ నం. బాపట్ల జిల్లా. మార్కాపురం ఆర్.డి.- అద్దంకి ఎస్.డి.- కొరిసపాడు మండలం- కొరిసపాడు గ్రామ పంచాయతీ- కొరిసపాడు గ్రామం డి.నెం.64/1బి - డి.నెం.1-113- అసెస్‌మెంట్ నెం.113- 242 చ.కి.ల పరిధిలో ఉన్న ఆస్తి. గజాలు లేదా 202.312 చ.మీటర్ల సైట్ అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. తూర్పు: పంచాయతీ బజార్, పశ్చిమం: గుడిమెట్ల నారాయణ స్థలం, ఉత్తరం: గుండ్లతోటి అక్కమ్మ, దక్షిణం: ఇట్ల ఈశ్వరమ్మ స్థలం | | |
| (Loan A/C No.) 22660000396914, కరణం పార్వతి, కరణం నాగరాజు | 15-May-24 Rs. 7,54,358/- 02-మే-24 నాటికి ఏడు లక్షల యాభూ నాలుగు వేల మూడు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 20-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా మార్టూరు ఎస్ డి బల్లికురవ మండలం H/0 పెదజంగాలపల్లి కొమ్మినేనివారిపాలెం గ్రామ పంచాయతీ పెదజంగాలపల్లి గ్రామం సైట్ నం. 204 విస్తీర్ణంలో 1-00 సెంట్లు ఇంటి దగ్గర నం. 3-102 సరిహద్దుల్లో 66.11 చదరపు గజాలు లేదా 55.27 చదరపు మీటర్ల స్థలం. తూర్పు: 10 అడుగుల వెడల్పు ఈ వైపుకు మార్గం 17 అడుగులు, పశ్చిమం: ఈ వైపుకు పాల డైరీ ఖాళీగా ఉన్న స్థలం 17 అడుగులు, ఉత్తరం: ఈ వైపుకు కొమ్మలపాటి హరిబాబు ఇల్లు 35 అడుగులు, దక్షిణం: ఈ వైపుకు పాల డైరీ కాంపౌండ్ వాల్ మరియు ఈ వైపుకు నూతి శ్రీ నివాస రావు ఖాళీగా ఉన్న స్థలం 35 అడుగులు. | | |
| (Loan A/C No.) 22660000233292, మంద ప్రభుదాసు, మంద సుస్మిత | 25-Jun-24 Rs. 5,29,621/- 20-జూన్-24 నాటికి ఐదు లక్షల ఇరవై తొమ్మిది వేల ఆరు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే | 20-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి ఉన్న నం. ప్రకాశం జిల్లా మార్కాపురం ఆర్.డి. - అద్దంకి ఎస్.డి.- అద్దంకి మండలం- కలవకూరు గ్రామ పంచాయతీ - కలవకూరు గ్రామం డి.నం.321/2 అసెస్‌మెంట్ నెం.242- సరిహద్దుల్లోని ఇల్లు మరియు స్థలం 121 చదరపు గజాల స్థలం, దీనిలో 400 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్‌లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో ఉంది. తూర్పు: మంద సంసున్ ఇల్లు, పశ్చిమం: మంద ప్రభుదాసు ఆస్తి, ఉత్తరం: పంచయ రోడ్డు, దక్షిణం: కుక్కమల్ల పరిశుద్ధం ఇల్లు | | |
| (Loan A/C No.) 22660000817584, బొమ్మనబోయిన కోటేశ్వర రావు, బొమ్మనబోయిన నాగేశ్వరమ్మ, బొమ్మనబోయిన సింధూజ | 13-Nov-24 Rs. 9,67,677/- 14-అక్టోబర్-24 నాటికి తొమ్మిది లక్షల అరవై ఏడు వేల ఆరు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే | 20-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా - బాపట్ల ఆర్.డి. - మార్టూరు ఎస్.డి. - జె. పంగులూరు మండలం - కొండమూరు గ్రామ పంచాయతీ - కొండమూరు గ్రామం సర్వే నెం.254 - డోర్ నెం.1 -23 - అసెస్‌మెంట్ నెం.40 - ఆర్‌సిసి బిల్డింగ్ మరియు సైట్ సరిహద్దులు : 38.2 చదరపు విస్తీర్ణంలో సరిహద్దులు. గజాలు లేదా 323.699 చ. మీటర్ల సైట్, ఇక్కడ 900 చదరపు. అన్ని ఫిక్చర్‌లు మరియు సౌలభ్యం హక్కులతో Rcc భవనం యొక్క రుసుము. తూర్పు: గల్లి బజార్, పశ్చిమం: గల్లి బజార్, ఉత్తరం: మెయిన్ బజార్, దక్షిణం: హౌస్ ఆఫ్ భీమనాథం అంజిరెడ్డి | | |
| (Loan A/C No.) 23660001489781, వేల్పుల ఆంజనేయులు, వేల్పుల సత్యవాణి | 03-Feb-25 Rs. 8,49,125/- 16-జనవరి-25 నాటికి ఎనిమిది లక్షల నలభై ఆరు వేల నూట ఇరవై ఐదు రూపాయలు మాత్రమే | 20-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా బాపట్ల R D కొరిసపాడు మండలం అద్దంకి S. D రావినూతల గ్రామ పంచాయతీ ఏరియా రావినితల గ్రామం పాత బ్లాక్ నెం. పాత డోర్ నెం. 1-59 కొత్త బ్లాక్ నెం. 14 కొత్త డోర్ నెం. 14-156-1 అసెస్‌మెంట్ నెం. 1805 -సర్వే నం. 592/1 ఇల్లు మరియు స్థలం. సరిహద్దుల పరిధిలో 249.33 చ.కి. గజాలు లేదా 209.43 చ. 504 చ.మీ. అన్ని ఫిక్స్‌చర్‌లు మరియు సౌలభ్యం హక్కులతో Rcc ఇంటి అడుగులు. తూర్పు: ఆరుద్ర సుబ్బారావు స్థలం ఇటువైపు 34 అడుగులు, పశ్చిమం: పంచాయతీ బజార్, ఉత్తరం: కమిటీ హాలు ఇటువైపు 66 అడుగులు, దక్షిణం: బొట్టు శేషన్నయ్య స్థలం ఈ వైపు 66 అడుగులు | | |
| (Loan A/C No.) 23660001290244 & 24660001854503, బత్తుల శ్రీను, బుత్తుల రేణుక, బత్తుల అంకయ్య | 04-Apr-25 Rs. 7,32,616/- 26-మార్చి-25 నాటికి ఏడు లక్షల ముప్పై రెండు వేల ఆరు వందల పదహారు రూపాయలు మాత్రమే | 20-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా - ఒంగోలు రోడ్. - ఇంకొల్లు సం. - ఇంకొల్లు మండలం - ఇంకొల్లు గ్రామ పంచాయితీ - ఇంకొల్లు గ్రామం డి.నెం.220/2 - డోర్ నెం.10-132 - అసెస్‌మెంట్ నెం.2005 - ఇల్లు మరియు స్థలం సరిహద్దుగా ఉంది. సరిహద్దుల పరిధిలో 242 చ.మీ. గజాలు లేదా 202.34 చ. సైట్ యొక్క మీటర్లు, ఇందులో 700 చదరపు. అన్ని ఫిక్స్‌చర్‌లు మరియు సౌలభ్యం హక్కులతో Rcc ఇంటి అడుగులు. తూర్పు: బత్తుల వెంకటరావు ఇల్లు, పశ్చిమం: గుంజి సుబ్బారావు ఇల్లు, ఉత్తరం: బత్తుల తిరుపతి స్వామి ఇల్లు, దక్షిణం: పంచాయితీ రోడ్డు | | |
| (Loan A/C No.) 22660000686219, షేక్ బాజీ సైదా, కాలేషాగారి నజీమ | 29-Apr-25 Rs. 6,29,130/- 25-ఏప్రియల్-25 నాటికి ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల నూట ముప్పై రూపాయలు మాత్రమే | 20-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఆ మొత్తం భాగం మరియు స్థిరాస్తి పార్శిల్ ప్రస్తుతం లేని బాపటల్ జిల్లా - ఒంగోలు ఆర్.డి. - మార్టూరు ఎస్.డి. - బల్లికురవ మండలం - హెూం, పెదజగలపల్లి - వల్లపల్లి గ్రామం - పెదజగలపల్లి గ్రామం డి.నం.327 - అసెస్‌మెంట్ నెం.412 - డోర్ నెం.3-12 ఇల్లు మరియు స్థలం సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల 72.6 చదరపు గజాలు లేదా 60.70 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 500 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్‌లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో ఉంటుంది. తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: శైల్ జాన్ సాహెబ్ ఆస్తి, ఉత్తరం: కొత్తపల్లి బాజా ఆస్తి, దక్షిణం: షేక్ మాభు సుభాని ఇల్లు | | |
| (Loan A/C No.) 22630000036743, గల్లా యెస్టేర్ బాబు, గల్లా శైలజ | 08-May-25 Rs. 6,55,995/- 08-మే-25 నాటికి ఆరు లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల తొంబై ఐదు రూపాయలు మాత్రమే | 20-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా బాపట్ల R D మార్టూరు S D మార్టూరు మండలం నాగరాజుపల్లి గ్రామ పంచాయితీ నాగరాజుపల్లి గ్రామం డో.నెం. 246 అసెస్‌మెంట్ నెం. 497 డోర్ నెం. 4-50 ఆస్తి. సరిహద్దుల పరిధిలో 96.8 చ.క. 80.93 చదరపు గజాలు. అన్ని పాసేజ్ మరియు సౌలభ్యం హక్కులతో సైట్ యొక్క మీటర్లు. తూర్పు: గల్లా యెర్రా వెంకయ్య ఆస్తి, పశ్చిమం: మరియబాబు ఆస్తి, ఉత్తరం: పంచాయితీ రోడ్డు, దక్షిణం: గల్ లా యేసోబు ఆస్తి | | |
| (Loan A/C No.) 22660001028712, వేమూరి మల్లేశ్వరి, వేమూరి ప్రసాద్ | 08-May-25 Rs. 5,60,310/- 08-మే-25 నాటికి ఐదు లక్షల అరవై వేల మూడు వందల పది రూపాయలు మాత్రమే | 20-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఆ మొత్తం భాగం మరియు ప్రస్తుతానికి లేని స్థిరాస్తి పార్శిల్ బాపటల్ జిల్లా - ఒంగోలు ఆర్.డి.- మార్టూరు ఎస్.డి. - జె.పంగు లూరు మండలం - కోటపాడు గ్రామ పంచాయతీ - కోటపాడు గ్రామం డి.నం. 395 - అసెస్‌మెంట్ నెం. 486 - ఆస్తి సరిహద్దు. సరిహద్దుల లోపల 193.6 చదరపు గజాలు లేదా 161.186 చదరపు మీటర్ల సిట్రస్ విస్తీర్ణం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. తూర్పు: వేమూరి ప్రసాద్ మిగిలిన స్థలం, పశ్చిమం: పంచాయతీ బజార్, ఉత్తరం: పంచాయతీ బజార్, దక్షిణం: బతుల అరుణ ఆస్తి | | |
| (Loan A/C No.) 22660001029520 & 23660001386474, మందా జ్యోతి, మందా నవీన్ కుమారు, మందా ప్రభుదాసు | 08-May-25 Rs. 11,06,713/- 08-మే-25 నాటికి పదకొండు లక్షల ఆరు వేల ఏడు వందల పదమూడు రూపాయలు మాత్రమే | 20-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రస్తుతం బాపటల్ జిల్లా - మార్టూరు ఎస్.డి. - బల్లికురవ మండలం - H/O పెదజంగాలపల్లి - వల్లపల్లి గ్రామ పంచాయతీ హోపెదజంగాలపల్లి గ్రామకంతం డి.నెం.327 - అసెస్‌మెంట్ నెం. 163 - డోర్ నెం. 1-163 - ఇల్లు మరియు స్థలం సరిహద్దు. సరిహద్దుల లోపల 140 చ.క. గజాలు లేదా 117.05 చదరపు మీటర్ల స్థలం, ఇందులో 1000 చదరపు అడుగుల Rcc భవనం అన్ని ఫిక్స్‌చర్లు మరియు సౌలభ్యం హక్కులతో. తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: మంద సుబ్బారావు ఆస్తి, ఉత్తరం: మంద అక్కయ్య ఆస్తి, దక్షిణం: ముట్లూరి నాగమ్మ ఆస్తి | | |
| (Loan A/C No.) 22660000401477, వలపర్ల యిర్మియా, వలపర్ల జ్యోతి | 27-May-25 Rs. 4,86,054/- 26-మే-25 నాటికి నాలుగు లక్షల ఎనభై ఆరు వేల యాభై నాలుగు రూపాయలు మాత్రమే | 20-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఆస్తి బేరింగ్ నెం. ప్రకాశం జిల్లా- ఒంగోలు R.D - ఇంకొల్లు S.D - ఇంకొల్లు మండలం - H/O పావులూరు - నక్కలపాలెం గ్రామ పంచాయతీ - పావులూరు గ్రామకంతం డో.నెం. 147/1-డోర్ నెం.1-9A - ప్రస్తుతం ఉన్న డోర్ నం. 8-84 - అసెస్‌మెంట్ నం. 213 - ఆస్తి సరిహద్దు. సరిహద్దుల్లో 121 చదరపు గజాల విస్తీర్ణం లేదా 101.16 చ.మీ. తూర్పు: కట్టా చంద్రపాల్ ఆస్తి, పడమర: వలపర్ల నారాయణ ఆస్తి, ఉత్తరం: మిగిలిన ఆస్తి వలపర్ల కోటేశ్వరరావు ఏ కోటేషు, దక్షిణం: పంచాయితీ బజార్ | | |
| (Loan A/C No.) 22660000764582 & 23660001876163, మద్దుమల యేసురత్నం, మద్దుమల అన్నపూర్ణ | 15-May-25 Rs. 10,01,860/- 15-మే-25 నాటికి పది లక్షల ఒక్క వెయ్యి ఎనిమిది వందల అరవై రూపాయలు మాత్రమే | 20-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రస్తుతం బాపట్ల జిల్లా బాపట్ల ఆర్ డి మార్టూరు ఎస్ డి మార్టూరు మండలం ద్రోణాదుల గ్రామ పంచాయతీ ద్రోణాదుల గ్రామం ఎస్. నెం. 390 డోర్ నెం. 5-187 అసెస్‌మెంట్ నెం. 1151 ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలం. సరిహద్దుల లోపల 96.9 చదరపు గజాలు లేదా 81.008 చదరపు మీటర్ల స్థలంలో 675 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్‌లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో ఉంది. తూర్పు: మద్దుమల లమ్మానియు ఇల్లు, పశ్చిమం: గల్లి బజార్, ఉత్తరం: ప్రధాన బజార్, దక్షిణం: పోపురి నరసింహారావు మరియు ఇతరుల ఆస్తి | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 25/09/2025
స్థలం : ప్రకాశం, ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

సూర్య
విజయవాడ
శుక్రవారం
26 సెప్టెంబర్ 2025
సంపాదకీయం
editpage@suryaa.com



# పెరుగుతున్న భారత ప్రాభవం!

ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ ఇటీవల బ్లూమ్బెర్గ్‌కు ఇచ్చిన పాడ్కాస్ట్ ఇంటర్వ్యూలో భారతదేశం ఒక ఉన్నత శక్తిగా (ఎమర్జింగ్ సూపర్ పవర్) ఎదుగుతోందని, దీనికి జనాభా బలం మరియు ఆర్థిక వ్యవస్థ అనే రెండు కీలక అంశాలు దోహదపడుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో, పశ్చిమ దేశాలు తప్పనిసరిగా భారతదేశంతో సహకారాన్ని పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటైన భారత్, ప్రస్తుతం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఉంది మరియు త్వరలో మూడవ స్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో దూసుకుపోతోంది. ఈ ఆర్థిక వృద్ధికి, ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశంగా ఉండటం, తద్వారా లభిస్తున్న 'డెమోగ్రాఫిక్ డివిడెండ్' ప్రధాన కారణమవుతోంది. ఈ బలమైన యువశక్తి, పెరుగుతున్న వినియోగదారుల మార్కెట్ మరియు టెక్నాలజీ రంగంలో భారతదేశం సాధిస్తున్న విజయాలు, రాబోయే దశాబ్దాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక నిరంతర ఇంధనంగా పనిచేస్తాయి. భారతదేశం యొక్క పెరుగుతున్న ప్రాభవం కేవలం ఆర్థిక గణాంకాలకు మాత్రమే పరిమితం కాలేదు, అంతర్జాతీయ రాజకీయాల్లోనూ దాని స్థానం బలోపేతం అవుతోంది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం తన స్థానాన్ని నిలబెట్టుకోవడం, విలువలతో కూడిన పాలనకు ప్రాధాన్యత ఇవ్వడం పశ్చిమ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇటువంటి కీలక సమయంలో, చైనా వంటి నియంతృత్వ శక్తులకు ఒక బలమైన ప్రత్యామ్నాయంగా భారతదేశం నిలుస్తోంది. విదేశాంగ విధానంలో, భారతదేశం ఏకపక్షంగా కాకుండా, అన్ని దేశాలతో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించే 'బహుళ-అనుబంధ విధానాన్ని' అవలంబిస్తోంది. ఈ విధానం ఒకవైపు అమెరికా వంటి పాశ్చాత్య దేశాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంచుకోవడానికి, మరోవైపు రష్యా వంటి సంప్రదాయ మిత్రులతో సంబంధాలను కొనసాగించడానికి వీలు కల్పిస్తోంది. జి20 అధ్యక్షత సమయంలో ఆఫ్రికన్ యూనియన్ను జి 20లో చేర్చడంలో చొరవ తీసుకోవడం ద్వారా, భారతదేశం 'గ్లోబల్ సౌత్' (అభివృద్ధి చెందుతున్న దేశాలు) సమస్యలకు బలమైన గళంగా నిరూపించుకుంది.

సాంకేతిక రంగంలో భారతదేశం సాధించిన పురోగతి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవగా, అంతరిక్ష పరిశోధనలో చంద్రయాన్-3 వంటి విజయాలు దేశం యొక్క శాస్త్రీయ సామర్థ్యాన్ని చాటిచెప్పాయి. అయినప్పటికీ, భారతదేశం అగ్రరాజ్యంగా ఎదగడానికి మౌలిక సదుపాయాలు, విద్య మరియు ఆరోగ్య రంగాలలో అసమానతలు, అలాగే ఉద్యోగాల సృష్టి వంటి కీలక సవాళ్లను అధిగమించాల్సి ఉంది. అంతర్గత సంస్కరణలను వేగవంతం చేస్తూ, స్థిరత్వాన్ని కొనసాగించడం ద్వారా మాత్రమే, భారతదేశం తన పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోగలదు. ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ సూచించినట్లుగా, పశ్చిమ దేశాలు భారత దేశాన్ని కేవలం వాణిజ్య భాగస్వామిగా కాకుండా, భద్రత మరియు సాంకేతికత రంగాలలోనూ వ్యూహాత్మక మిత్రదేశంగా చూడటం, రాబోయే కాలంలో ప్రపంచ స్థిరత్వానికి మరియు ఆర్థిక వృద్ధికి అత్యంత కీలకం. ఈ కారణాలన్నీ, భారతదేశం రాబోయే దశాబ్దాలలో ప్రపంచంలో తన ప్రభావాన్ని మరింత పెంచుకుని, అగ్రరాజ్య దిశగా పయనిస్తుందని స్పష్టం చేస్తున్నాయి. 'గ్లోబల్ టెక్నాలజీ షేరింగ్' ద్వారా, భారతదేశం తన 'సాఫ్ట్ పవర్' మరియు అంతర్జాతీయ సహకారాన్ని పెంచుకుంటోంది. అంతేకాక, అంతరిక్ష పరిశోధనలు, రక్షణ సాంకేతికతలు మరియు స్టార్టప్ ఎకోసిస్టమ్లో భారతదేశం సాధిస్తున్న పురోగతి, ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన 'జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థగా' మారడానికి దోహదపడుతుంది. ఈ పెరుగుతున్న ప్రతిభను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవడానికి, భారతదేశం విద్య, ఆరోగ్యం మరియు మౌలిక సదుపాయాల రంగాలలో అంతర్గత సవాళ్లను అధిగమించాల్సి ఉంది. అంతర్జాతీయ నాయకుల ప్రశంసలు మరియు వ్యూహాత్మక భాగస్వామ్యాల విస్తరణ, భారతదేశం తన సామర్థ్యాన్ని గుర్తించి, ఈ శతాబ్దంలో ప్రపంచాన్ని నడిపించే శక్తులలో ఒకటిగా తన స్థానాన్ని పదిలం చేసుకుంటుందనే ఆశను బలంగా వ్యక్తం చేస్తున్నాయి.

గతంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ భారతదేశాన్ని "ప్రపంచంలో ఆశా కిరణం"గా అభివర్ణించారు, ముఖ్యంగా ప్రజాస్వామ్య సంస్థల బలం మరియు సాంకేతిక ఆవిష్కరణలలో భారత దేశ పాత్రను నొక్కి చెప్పారు. అదేవిధంగా, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ భారత దేశాన్ని ఒక విశ్వసనీయమైన వ్యూహాత్మక భాగస్వామిగా పేర్కొంటూ, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి మరియు భద్రత కోసం ఇరు దేశాల మధ్య రక్షణ మరియు అంతరిక్ష సహకారాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ అంతర్జాతీయ ప్రశంసలు, భారతదేశం యొక్క విధానాలు మరియు దాని అంతర్గత బలం ప్రపంచ నాయకత్వంలో కీలక పాత్ర పోషించబోతోందని స్పష్టం చేస్తున్నాయి. భారతదేశం యొక్క పెరుగుతున్న ప్రపంచ ప్రాధాన్యతకు కారణం కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాదు, దాని రాజకీయ మరియు సాంస్కృతిక బలం కూడా. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా స్వామ్య దేశంగా భారతదేశం తన స్థానాన్ని నిలబెట్టుకోవడం, నియంతృత్వ శక్తులు పెరిగి పోతున్న ప్రస్తుత ప్రపంచంలో, విలువలు మరియు చట్టబద్ధతపై విశ్వాసం ఉన్న దేశాలకు ఒక బలమైన మద్దతుగా నిలుస్తోంది. ఐక్య రాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారతదేశం చేస్తున్న పోరాటానికి అనేక దేశాల నుంచి పెరుగుతున్న మద్దతు, అంతర్జా తీయ సంస్థలలో సంస్కరణలు రావాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. భారతదేశం తన విదేశాంగ విధానంలో అనుసరిస్తున్న సమతుల్యత మరియు స్వయంప్రతిపత్తి ప్రపంచ దేశాలను ఆకర్షి స్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా, భారతదేశం ఏకపక్షంగా కాకుండా, తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూ, అన్ని దేశాలతో సంభాషణ మరి యు శాంతియుత పరిష్కారం కోసం కృషి చేయడం, ఒక బాధ్యతాయుతమైన ప్రపంచ శక్తిగా దాని పాత్రను బలోపేతం చేసింది. ఈ విధానం కారణంగానే, అభివృద్ధి చెందిన మరియు అభి వృద్ధి చెందుతున్న దేశాల మధ్య 'వంతెన' పాత్ర పోషించే ప్రత్యేక స్థానం భారతదేశానికి లభించింది. భారతదేశం యొక్క విదేశాంగ విధానం 'బహుళ-అనుబంధం' (మల్టి అలైన్మెంట్ ) పై ఆధారపడి ఉంది, ఇది శీతల యుద్ధం నాటి 'నాన్-అలైన్మెంట్' కంటే భిన్నమైనది మరియు మరింత చురుకైనది. ఈ విధానం, ప్రపంచంలోని ప్రధాన శక్తులు (అమెరికా, రష్యా, యూరోప యన్ యూనియన్) మరియు ప్రాంతీయ సమూహాలు (ఆసియాన్, బ్రిక్స్, ఎస్సీఓ) తో ఏకకా లంలో లోతైన మరియు వ్యూహాత్మక సంబంధాలను నెరపడానికి భారతదేశానికి అవకాశం ఇస్తుంది. ఒకవైపు, క్వాడ్ వంటి కూటముల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత మరియు నియమ-ఆధారిత క్రమాన్ని సమర్థిస్తోంది. మరోవైపు, రష్యా నుంచి రక్షణ మరియు ఇంధన అవసరాలను కొనసాగిస్తూ, తన జాతీయ ప్రయోజ నాలను కాపాడుకుంటోంది. ఈ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి , అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించడంలో భారతదేశానికి ఒక విశ్వసనీయ మధ్యవర్తి పాత్రను పోషించే అవకాశాన్ని ఇస్తుంది. ఈ బహుముఖ పాత్ర కారణంగానే, అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న ప్రపంచ దేశాల మధ్య భారతదేశం యొక్క స్థానం తిరుగులేనిదిగా మారింది. సాంకేతిక రంగంలో భారతదేశం సాధించిన పురోగతి అగ్రరాజ్యాల స్థాయికి చేరుకుంటోంది. ఇస్రో (యొక్క విజయాలు, ముఖ్యంగా చంద్రయాన్-3 మరియు ఆదిత్య-%ూ%1 వంటి చారిత్రక ప్రయోగాలు, తక్కువ ఖర్చుతో కూడిన, అత్యాధునిక సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచా నికి నిరూపించాయి. ఈ సామర్థ్యం, అంతరిక్ష వాణిజ్యం, రక్షణ మరియు వాతావరణ పరిశో ధనలలో ప్రపంచ సహకారానికి కొత్త తలుపులు తెరుస్తోంది. అంతర్గతంగా, డిజిటల్ ఆరోగ్య మిషన్ వంటి కార్యక్రమాలు సమాజంలోని ప్రతి వర్గానికి సాంకేతిక సేవలను అందుబాటులోకి తెస్తున్నాయి, ఇది పరిపాలనలో పారదర్శకత మరియు సమర్థతను పెంచుతోంది. ఏ ఐ (కృత్రిమ మేధస్సు), క్వాంటమ్ కంప్యూటింగ్ మరియు 5జి /6 జి టెక్నాలజీ వంటి భవిష్యత్తు సాంకేతిక రంగాలలో భారతదేశం చేస్తున్న భారీ పెట్టుబడులు, రాబోయే దశాబ్దాలలో ప్రపంచ సాంకేతిక నాయకత్వంలో భారతదేశం కీలక పాత్ర పోషిస్తుందని సూచిస్తున్నాయి. అగ్రరాజ్యాల నాయకులు, ముఖ్యంగా ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ వంటి వారి ప్రశంసలు మరియు వ్యూహాత్మక ప్రాధాన్యతను పెంచే వ్యాఖ్యల నేపథ్యంలో, భారతదేశం యొక్క ప్రపంచ ప్రాభవం తిరుగులేని విధంగా పెరుగుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా స్వామ్యం, వేగవంతమైన ఆర్థిక వ్యవస్థ, మరియు అపారమైన యువశక్తి (డెమోగ్రాఫిక్ డివి డెండ్) కలగలిసిన భారతదేశం, 21వ శతాబ్దంలో ప్రపంచ భవితవ్యాన్ని నిర్ణయించే శక్తులలో ఒకటిగా రూపాంతరం చెందుతోంది. సాంకేతికత, అంతరిక్ష పరిశోధనలు, మరియు సమతుల్య బహుళ-అనుబంధ విదేశాంగ విధానం ద్వారా అంతర్జాతీయ సంస్థలలో సంస్కరణలకు, గ్లోబల్ సౌత్ సమస్యలకు గళంగా నిలుస్తూ, భారత్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోంది. అంతర్గత సవాళ్లను అధిగమించి, తన సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోగలిగితే, భారతదేశం కేవలం ఆర్థిక కేంద్రంగానే కాక, వ్యూహాత్మక స్థిరత్వం మరియు విలువలతో కూడిన నాయకత్వం అందించే ప్రపంచ అగ్రరాజ్యంగా ఉద్భవించడం ఖాయం.

# లద్దాఖ్‌లో జెన్ జడ్ గర్జన !

■ దశాబ్దాలుగా ప్రధాన రాజకీయాల ఆధీనంలో కశ్మీర్ ■ ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ప్రాంతం ■ కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చడాన్ని స్వాగతించిన జనం ■ భూ భద్రతపై స్పష్టత లేకపోవడం, ఉద్యోగాలు తగ్గిపోవడంతో పుట్టుకొచ్చిన ఆగ్రహావేశాలు ■ మరోవైపు తమ ప్రాంత పర్యావరణానికి పెరుగుతున్న ప్రమాదాల నడుమ పెరిగిన ఆవేశం ■ పూర్తి రాజ్యాంగ రక్షణ కావాలనేదే లఢాఖ్ ప్రజల ఏకైక నినాదం.

తేజస్వి
హైదరాబాద్

2019 ఆగస్టు వరకు లఢాఖ్ జమ్మూ-కశ్మీర్ రాష్ట్రంలో భాగంగా ఉండేది. ఈ సమయంలో, లేహ్, కార్గిల్ వంటి దూర ప్రాంతాలకు స్థానిక పాలనలో తక్కువ ప్రాధాన్యం లభించేది. స్థానికులు తరచుగా కశ్మీర్ ప్రధాన రాజకీయాల ప్రభావం వల్ల తమ సమస్యలు పట్టించుకోబడటం లేదని, ముఖ్య నిర్ణయాలు బయటివారి చేతుల్లో ఉంటున్నాయని ఫిర్యాదు చేసేవారు. భౌగోళికంగా దూరంగా ఉండటం వల్ల అభివృద్ధి ప్రాజెక్టులు ఆలస్యం కావడంతో, ప్రత్యేక పాలన కావాలనే డిమాండ్ దశాబ్దాలుగా కొనసాగింది. 2019 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370, 35ఏ రద్దు చేయడం ద్వారా జమ్మూ-కశ్మీర్ రాష్ట్ర ప్రత్యేక హోదాను రద్దు చేసింది. ఈ చారిత్రక పరిణామంతో రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించారు. అందులో లఢాఖ్ ఒక ప్రత్యేక యూనియన్ టెరిటరీగా ఏర్పడింది. ఈ నిర్ణయం ద్వారా ఇకపై లఢాఖ్లో నేరుగా కేంద్ర ప్రభుత్వ పాలన ఉంటుందని ప్రకటించారు.

అప్పటివరకు కశ్మీర్ రాజకీయ ప్రభావంలో ఉండి విఫలమైన సమస్యలకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని భావించి ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కానీ, శాసనసభ లేని యూనియన్ టెరిటరీ హోదా ఇవ్వడం వల్ల స్థానిక ప్రజలకు నిర్ణయాధికారంలో ప్రాతినిధ్యం దక్కలేదు. భూమి రక్షణ, ఉద్యోగాల్లో స్థానికుల ప్రాధాన్యం మరియు తమ సాంప్రదాయ హక్కులు వంటి కీలక అంశాలపై స్పష్టమైన చట్టపరమైన, రాజకీయ పరిష్కారం త్వరగా రాకపోవడంతో ఆ ఆశలు క్రమంగా నిరాశగా మారాయి. మొదట 2020లో చిన్న నిరసనలు మొదలైనా, పెద్దగా ఫలితం లేకపోవడంతో, 2023, 2024లలో నిరసనలు ఉధృతమయ్యాయి. స్థానిక యువత, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు ఈ ఉద్యమంలో క్రియాశీలకంగా మారారు. తాజాగా, లేహ్ మరియు కార్గిల్ పట్టణాల్లో వేలాదిమంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారు. కొన్నిచోట్ల ఈ నిరసనలు ఉద్రిక్తంగా మారి, పోలీస్ లాఠీఛార్జ్, కన్నీటి గ్యాస్ వాడకంతో గాయాలు మరియు మరణాలు కూడా సంభవించాయి, ఇది లఢాఖ్ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం అవసరమని సూచిస్తుంది.

**లఢాఖ్ ప్రజల ప్రధాన ఆరు డిమాండ్లు:** లఢాఖ్ ప్రజలు తమ ఆందోళనల్లో ప్రధానంగా ఆరు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచుతున్నారు. ఈ డిమాండ్లు కేవలం రాజకీయ హక్కు లకే కాకుండా, స్థానిక ప్రజల సాంస్కృతిక, ఆర్థిక, పర్యావరణ భద్రతకు సం బంధించిన విస్తృత అంశాలను కవర్ చేస్తున్నాయి. మొదటగా, వారు పూర్తి రాష్ట్ర హోదా కోరుతున్నారు. 2019లో లఢాఖ్ ప్రత్యేక యూనియన్ టెరిటరీ గా మారినప్పటికీ, ప్రజలు తమకు ముఖ్యమంత్రి, అసెంబ్లీ మరియు స్థానిక పాలక వ్యవస్థ ఉండాలని పట్టుబడుతున్నారు. యూనియన్ టెరిటరీగా ఉండ టం వల్ల కేంద్రం నుంచి నిధులు వస్తున్నా, స్థానిక అభివృద్ధి మరియు పాలన లో పూర్తి హక్కులు అందడం లేదని, ఇది రాజకీయ అసంతృప్తికి ప్రధాన కారణంగా మారిందని వారు భావిస్తున్నారు.

రెండవది, భారత రాజ్యాంగం ఆరవ షెడ్యూల్ రక్షణ. ఈ షెడ్యూల్ ద్వారా కొన్ని ప్రాంతాల్లో గిరిజన మరియు సాంప్రదాయ సమాజాలకు భూవినియోగం, వనరుల నిర్వహణ, సంస్కృతి పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక హక్కులను, స్వయంప్రతిపత్తిని కల్పిస్తుంది. లఢాఖ్లో దాదాపు 97% మంది ప్రజలు గిరిజనులే కాబట్టి, ఈ రక్షణ తమకు తప్పనిసరి అని స్థానికులు వాది స్తున్నారు. ఈరక్షణ లేకపోతే, బయటివారు భూములు కొని, తమ 'జనసాంద్ర త'ను మరియు భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తారేమోనని వారు భయపడు తున్నారు.

మూడవది, స్థానిక ఉద్యోగాల రక్షణ. ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగాలలో లఢాఖ్ స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని, రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నారు. బయటి ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఉద్యోగాలు ఇవ్వడం వల్ల స్థానిక యువతకు అవకాశాలు తగ్గిపోతున్నాయని, ఇది వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిరసనకారులు చెబుతున్నారు. నాలుగవ ప్రధాన అంశం భూమి రక్షణ. భూహక్కులను స్థానికులకు పూర్తిగా కల్పించడం, భూమి అమ్మ కాలపై కఠినమైన నియంత్రణలు విధించడం కూడా డిమాండ్లో ఉంది. స్థానిక సంపద మరియు సాంప్రదాయ జీవన విధానాన్ని రక్షించడానికి ఇది అత్యంత అవసరం అని వారు నొక్కి చెబుతున్నారు.

ఐదవది, పర్యావరణ పరిరక్షణ. లఢాఖ్ పర్యావరణపరంగా అత్యంత సున్నితమైన ప్రాంతం, ఇక్కడ గ్లేసియర్లు కరుగుతున్నాయి, నీటి వనరులు తగ్గుతున్నాయి. పర్యావరణాన్ని కాపాడే కఠినమైన చట్టాలు, నిర్మాణాలపై నియంత్రణలు, సైనిక మరియు పర్యాటక ప్రాజెక్టులకు పర్యావరణ అప్రూవల్ తప్పనిసరి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆరవది, స్థానిక పాలన బలోపేతం. ప్రజలు ఎన్నుకునే ప్రతినిధులకు పూర్తి అధికారాలు ఇవ్వాలని, ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్ వంటి వ్యవస్థలు ఉండడం ద్వారా స్థానిక సమస్యలకు వెంటనే మరియు సమర్థవంతంగా పరిష్కారం దొరుకుతుందని వారు బలంగా నమ్ముతున్నారు.

**ఉధృతమవుతున్న ఆందోళనలు:**

లఢాఖ్లో రాష్ట్ర హోదా మరియు రాజ్యాంగ రక్షణ కోసం జరుగుతున్న ఆందోళనలు 2025లో మరింత తీవ్రమయ్యాయి. ఈ కేంద్ర పాలిత ప్రాంతంలోని ప్రధాన పట్టణాలైన లేహ్ మరియు కార్గిల్ నిరసనలకు ముఖ్య కేంద్రాలుగా మారాయి. తమ భవిష్యత్తు, భూమి మరియు ఉద్యోగాలకు భద్రత కల్పించాలని కోరుతూ వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి, తమ సమస్యలను ప్రదర్శిస్తూ నిరసనలు నిర్వహిస్తున్నారు. ఈ నిరసనల్లో విద్యార్థులు, యువకులు, మహిళలు, స్థానిక నాయకులు మరియు వివిధ సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఉద్యమం తీవ్రతను తెలియజేస్తోంది.

ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి సెప్టెంబర్ 24, 2025న హింసాత్మక రూపం దాల్చింది. నిరసనకారులు మరియు భద్రతా బలగాల మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మరణించడం, 70 మందికి పైగా గాయపడటం వంటి సంఘటనలతో లేహ్ పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ హింసకు తాజా కారణాలను మరియు దాని వెనుక ఉన్న రాజకీయ నేపథ్యాన్ని వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వం మరియు ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ నిరసనలకు ప్రధాన కారణం 2019లో జమ్మూ-కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా లఢాఖ్ను శాసనసభ లేని కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేయడమే. జమ్మూ-కశ్మీర్కు శాసనసభ ఉన్నప్పటికీ, లఢాఖ్కు మాత్రం ఈ హక్కు లేకపోవడంతో, స్థానిక పాలనపై లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం పెత్తనం పెరిగింది. ఈ కారణంగా తమ భూమి హక్కులు, ఉద్యోగ అవకాశాలు, సున్నితమైన పర్యావరణం సాంస్కృతిక గుర్తింపు ప్రమాదంలో పడుతున్నాయని ప్రజలు ఆందోళన చెందారు.

మొదట్లో యుటి హోదాను స్వాగతించినప్పటికీ, కొద్ది నెలల్లోనే తమకు రాజకీయ ప్రాతినిధ్యం కరువైందని, స్థానిక నిర్ణయాధికారం తగ్గిపోయిందని లఢాఖ్ ప్రజలు గ్రహించారు. ఈ అసంతృప్తి కాలక్రమేణా పెరిగి, బౌద్ధులు అధికంగా ఉన్న లేహ్ మరియు ముస్లింలు అధికంగా ఉన్న కార్గిల్ ప్రాంతాల నేతలు మొదటిసారిగా ఏకమై లేహ్ అపెక్స్ బాడీ మరియు కార్గిల్ డెమొక్రాటిక్ అలయన్స్ ఉమ్మడి వేదికను ఏర్పాటు చేశారు. ఈ వేదిక రాష్ట్ర హోదా మరియు రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ రక్షణ వంటి ప్రధాన డిమాండ్లను కోరుతూ ఉద్యమాన్ని నడిపిస్తోంది. గత కొన్నేళ్లుగా స్థానిక యువతలో ఉద్యోగాల

> *హిమాలయాల గుండె భాగంలో ఉన్న లఢాఖ్ ప్రాంతం, తన అద్భుతమైన సహజ సౌందర్యం, ప్రత్యేకమైన సంస్కృతి మరియు సరిహద్దుల్లో ఉన్న వ్యూహాత్మక ప్రాముఖ్యత కారణంగా ఎప్పుడూ ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. 2019లో జమ్మూ-కశ్మీర్ రాష్ట్రాన్ని విభజించి, లఢాఖ్ ను శాసనసభ (లెజిస్లేటివ్ అసెంబ్లీ) లేని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చిన తరువాత ఈ ప్రాంతంలో రాజకీయ, సామాజిక పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. మొదట్లో ఈ నిర్ణయాన్ని చాలా మంది లఢాఖ్ ప్రజలు స్వాగతించారు. దశాబ్దాలుగా కశ్మీర్ ప్రధాన రాజకీయాల ఆధీనంలో, నిర్లక్ష్యానికి గురైన తమ ప్రాంతం ఇకపై నేరుగా ఢిల్లీతో అనుసంధానం అవుతుందని, తద్వారా వేగవంతమైన అభివృద్ధి, స్థానిక సమస్యలకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని వారు బలంగా ఆశించారు. అయితే, ఆ ఆశలు ఎక్కువ కాలం నిలబడలేదు. స్థానికుల భూమి భద్రతపై స్పష్టత లేకపోవడం, ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవడం, లఢాఖ్లోని సున్నితమైన పర్యావరణానికి పెరుగుతున్న ప్రమాదం మరియు తమ పాలనలో తమకే తక్కువ అధికారం ఉండటం వంటి కారణాల వల్ల ప్రజల్లో అసంతృప్తి క్రమంగా పెరుగుతూ వచ్చింది.*
> *ఈ అంతర్గత అసంతృప్తి ఇప్పుడు బహిరంగ ఆందోళనల రూపం దాల్చింది. ఈ నిరసనలకు ప్రముఖ సామాజిక కార్యకర్త మరియు విద్యావేత్త సోనమ్ వాంగ్చుక్ సహా అనేక మంది స్థానిక నాయకులు మద్దతు ఇస్తున్నారు. తమ భవిష్యత్తుకు పూర్తి రాజ్యాంగ రక్షణ కావాలనేదే లఢాఖ్ ప్రజల ఏకైక నినాదం.*




లేమి పెరగడం, గతంలో బీజేపీ ఇచ్చిన హామీలు నెరవేరకపోవడం కూడా ఈ అసంతృప్తిని మరింత పెంచాయి.

హింస చెలరేగడానికి ముందు రెండు వారాలుగా సోనమ్ వాంగ్చుక్ నాయకత్వంలో నిరాహార దీక్షలు శాంతియుతంగా కొనసాగాయి. ఈ దీక్షల్లో పాల్గొన్న వృద్ధులు (72 సంవత్సరాల వ్యక్తి, 60 సంవత్సరాల మహిళ) సహా కొందరి ఆరోగ్యం క్షీణించడంతో వారిని ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది. ఈ సంఘటన యువతలో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. అంతేకాక, లఢాఖ్ నేతలతో చర్చలకు ఉన్నత స్థాయికమిటీ అక్టోబర్ 6ని నిర్ణయించగా, దీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఆ తేదీని ఆలస్యం చేయడంపై లేహ్ అపెక్స్ బాడి యువజన విభాగం అసంతృప్తి చెంది, బంద్కు పిలుపునిచ్చింది. బంద్ సందర్భంగా ఆగ్రహించిన యువజన సమూహాలు (జెన్ జెడ్), లేహ్లోని బీజేపీ కార్యాలయంపై, హిల్ కౌన్సిల్ కార్యాలయంపై దాడి చేసి, వాహనాలకు నిప్పంటించారు. వాంగ్చుక్ ఈ సంఘటనలను "జెన్ జడ్ విప్లవం"గా అభివర్ణించారు.

ఈ హింసపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పందిస్తూ, వాంగ్చుక్ చేసిన "ప్రేరేపిత ప్రసంగాలే" హింసకు కారణమని, ఆయన మాటలే ప్రజలను రెచ్చగొట్టాయని ఆరోపించింది. హింస జరుగుతున్న సమయంలో వాంగ్చుక్ తన దీక్షను విరమించుకుని, పరిస్థితిని శాంతపరిచే ప్రయత్నం చేయకుండా వెళ్లిపోయారని కూడా కేంద్రం విమర్శించింది. అయితే, వాంగ్చుక్ మాత్రం, గత ఐదేళ్లలో ప్రభుత్వం హామీలను ఉల్లంఘించడం, ఉద్యోగాలు కల్పించడంలో విఫలమవడం వల్లే యువతలో ఆవేశం పెరిగిందని, ఇది వారి స్వచ్ఛమైన ఆందోళన అని పేర్కొన్నారు. హింస తర్వాత పరిస్థితి కొద్దివరకు అదుపులోకి వచ్చి, కర్ఫ్యూ కొనసాగుతోంది. కేంద్రం అక్టోబర్ 6న చర్చలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. లఢాఖ్ ఒక సున్నితమైన సరిహద్దు ప్రాంతం కాబట్టి, ఈ సమస్యకు కేవలం పాలనాపరమైన సర్దుబాటు కాకుండా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగపరమైన రక్షణలను కల్పించడం ద్వారా మాత్రమే దీర్ఘకాలిక శాంతిని నెలకొల్పడం సాధ్యమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. నిరసనకారులు ప్రధానంగా శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ, కొన్ని చోట్ల ఉద్రిక్త పరిస్థితులు అనివార్యంగా చోటుచేసుకున్నాయి. పోలీసులు భారీ సంఖ్యలో మోహరించి, నిరసనకారులను అడ్డుకోవడానికి లాఠీచార్జ్ మరియు టియర్ గ్యాస్ను ఉపయోగించారు. ఈ చర్యల కారణంగా పలువురు నిరసనకారులు గాయపడినట్లు స్థానిక వర్గాలు ధృవీకరించాయి. కొన్ని వార్తా నివేదికల ప్రకారం, పోలీస్ చర్యలు మరియు చెలరేగిన ఘర్షణల వల్ల కొద్ది సంఖ్యలో మరణాలు కూడా సంభవించాయి, ఇది ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని, ఆగ్రహాన్ని నింపింది. ఈ హింసకు తాజా నిరసనలు, ముఖ్యంగా మార్చి-సెప్టెంబర్ 2025 మధ్య కాలంలో, ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య నెలకొన్న ఉద్రిక్తతను స్పష్టంగా సూచిస్తున్నాయి.

ప్రతిరోజూ, ప్రధాన చౌక్ల మరియు ప్రభుత్వ కార్యాలయాల ముందు రోడ్లపై కూర్చుని ప్రజలు నిరసనలు నిర్వహించడం, దీక్షలు చేపట్టడం సర్వసాధారణంగా మారింది. స్థానిక యువత మరియు విద్యార్థులు ఈ ఉద్యమానికి ముందంజలో ఉండటం విశేషం. నిరసనకారులు "మాకు రాష్ట్ర హోదా కావాలి," "ఆరవ షెడ్యూల్ రక్షణ కావాలి" వంటి నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వానికి బలంగా వినిపిస్తున్నారు.

వాంగ్చుక్ మాట్లాడుతూ, ఈ ఉద్యమం కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే కాదని, తమ సున్నితమైన పర్యావరణ వ్యవస్థ, సాంస్కృతిక గుర్తింపు మరియు భవిష్యత్తు కోసం ప్రజలు పోరాడుతున్నారని పేర్కొన్నారు. నిరసనకారుల వాయిస్ని మీడియా ద్వారా మరియు కేంద్ర ప్రభుత్వానికి నేరుగా చేరవేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. నిరసనకారులను శాంతియుతంగా ఉంచే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం తమ ఆందోళనలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన పదేపదే హెచ్చరిస్తున్నారు.

**ప్రజల వైఖరి: "మాటలు కాదు, అమలు కావాలి"**

లఢాఖ్ ప్రజలు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై తమ అపనమ్మకాన్ని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. గతంలో కేంద్రం ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని, తమ ప్రధాన డిమాండ్లను పరిష్కరించడంలో జాప్యం జరుగుతోందని వారు స్పష్టం చేస్తున్నారు. లేహ్ అపెక్స్ బాడీ మరియు కార్గిల్ డెమొక్రాటిక్ అలయన్స్ వంటి సంస్థలు, ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నప్పటికీ, వాటిలో పురోగతి లేకపోవడంతో నిరసనల ఉధృతి పెరుగుతోంది. స్థానికుల అభిప్రాయం ప్రకారం, తక్షణ రాజ్యాంగ రక్షణలు కల్పించడం ద్వారా మాత్రమే ఈ నిరసనలను శాంతింపజేయడం సాధ్యమవుతుంది. ముఖ్యంగా:రాష్ట్ర హోదా లేదా శాసనసభతో కూడిన యు టి హోదా ద్వారా స్థానిక పాలనలో పూర్తి అధికారం. ఆరవ షెడ్యూల్ రక్షణ ద్వారా భూమి, వనరులపై స్థానిక హక్కుల పరిరక్షణ. ఉద్యోగ రిజర్వేషన్ల ద్వారా స్థానిక యువతకు ఆర్థిక భద్రత. ఈ డిమాండ్లను పరిష్కరించడంలో కేంద్రం మరింత జాప్యం చేస్తే, లఢాఖ్లోని అసంతృప్తి మరింత పెరిగి, శాంతిభద్రతల పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితి, లఢాఖ్ సమస్యకు కేవలం తాత్కాలిక ఉపశమనం కాకుండా, ఒక దీర్ఘకాలిక, శాశ్వత పరిష్కారం అవసరమని స్పష్టంగా సూచిస్తుంది.

**ప్రభుత్వ వైఖరి :**

లఢాఖ్ ప్రజల నుంచి రాష్ట్ర హోదా మరియు రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ రక్షణ కోసం పెరుగుతున్న నిరసనల నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం మరియు లఢాఖ్ యూనియన్ టెరిటరీ పరిపాలనలు మిశ్రమ వైఖరిని అనుసరిస్తున్నాయి. ప్రజల ఆందోళనలను తాము అర్థం చేసుకుంటున్నామని, సమస్యలను పరిష్కరించే దిశలో చర్చలు జరుగుతున్నాయని కేంద్రం ప్రకటిస్తున్నా, స్థానికులు కోరుతున్న తక్షణ మరియు కీలక నిర్ణయాలను తీసుకోవడంలో జరుగుతున్న ఆలస్యం అసంతృప్తిని మరింత పెంచుతోంది. 2019లో లఢాఖ్ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చినప్పుడు, "ఇకపై లఢాఖ్ నేరుగా కేంద్రం పాలనలో ఉంటుంది, అభివృద్ధి వేగంగా జరుగుతుంది" అని కేంద్రం హామీ ఇచ్చింది. అయితే, ఈ హోదా లఢాఖ్కు కేవలం నిర్వాహక శక్తిని మాత్రమే ఇచ్చింది కానీ, ప్రజలు కోరుకుంటున్న రాష్ట్ర హోదా లేదా స్థానిక రాజకీయ అధికారాన్ని కల్పించలేదు. తక్షణ ఫలితాలు ఇవ్వడం కష్టం అని కేంద్రం వివరిస్తుండగా, ఈ విళంబమే నిరసనలకు ప్రధాన కారణంగా మారుతోంది.

ప్రస్తుత నిరసనల నేపథ్యంలో, కేంద్రం అనుసరిస్తున్న వ్యూహంలో భాగంగా, ప్రజల సమస్యలను లోతుగా పరిశీలించడానికి ఉన్నత స్థాయి కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీలు స్థానిక నేతల నుంచి ప్రతిపాదనలను స్వీకరించి, భవిష్యత్తు కార్యాచరణ కోసం కేంద్రానికి నివేదికలు అందిస్తున్నాయి. ముఖ్యంగా భూమి రక్షణ, ప్రభుత్వ ఉద్యోగాలలో స్థానికులకు రిజర్వేషన్లు వంటి ప్రధాన డిమాండ్లను కేంద్రం "గంభీరంగా పరిశీలిస్తున్నట్లు" ప్రకటిస్తోంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధికారులు, స్థానిక నాయకులు మరియు సామాజిక కార్యకర్తలతో నిరంతరం సమావేశాలు జరుపుతున్నారు. అయితే, ఈ సమావేశాలు ప్రధానంగా డిమాండ్లను ఆలస్యం చేసే ప్రయత్నాలుగా మారుతున్నాయని ఆందోళనకారులు విమర్శిస్తున్నారు. స్థానిక పాలనలో ఉన్న లెఫ్టినెంట్ గవర్నర్ కింద పనిచేసే డిప్యూటీ కమిషనర్లు మరియు ఇతర స్థానిక అధికారులు సైతం క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఒకవైపు, ప్రజల సమస్యలను కేంద్రానికి చేరవేస్తున్నప్పటికీ, పూర్తి అధికారాలు మరియు శాసనసభ లేని కారణంగా, ప్రజలు కోరుతున్న తక్షణ నిర్ణయాలను ఇవ్వలేకపోతున్నారు.

కేంద్ర ప్రభుత్వం "సమస్యను గంభీరంగా పరిశీలిస్తున్నాం" అని ప్రకటిస్తున్నప్పటికీ, ఆచరణలో త్వరితగతిన ఫలితాలు చూపకపోవడం వల్ల స్థానికుల్లో అసంతృప్తి కట్టలు తెంచుకుంటోంది. రాష్ట్ర హోదా లేదా ఆరవ షెడ్యూల్ రక్షణపై కేంద్రం నుంచి స్పష్టమైన హామీ మరియు కాలపరిమితి లేకపోవడం నిరసనలకు ప్రధాన కారణం. భూమి, వనరులపై నియంత్రణ కొరత, ఉద్యోగాల్లో స్థానికులకు తక్షణ అవకాశం లేకపోవడం, మరియు సున్నితమైన పర్యావరణ పరిరక్షణలో ఆలస్యాలు వంటి అంశాలు ఈ అసంతృప్తిని పెంచుతున్నాయి. లఢాఖ్ ప్రజలు కేంద్రానికి ఒక క్లియర్ సందేశాన్ని పంపుతున్నారు: "మాటలు కాదు, అమలు కావాలి". స్థానికులు తక్షణ, స్పష్టమైన మరియు రాజ్యాంగ పరిరక్షణతో కూడిన పరిష్కారాన్ని కోరుకుంటున్నారు. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడంలో మరింత జాప్యం చేస్తే, నిరసనల్లో ఉద్రిక్తత మరింత పెరిగి, ఆ ప్రాంతంలో రాజకీయ, సామాజిక ప్రభావాలు గంభీరంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

లఢాఖ్లో కొనసాగుతున్న ఆందోళనలు కేవలం రాజకీయ హక్కుల కోసం మాత్రమే కాక, స్థానిక ప్రజల భూమి, సంస్కృతి మరియు పర్యావరణ భద్రత పట్ల ఉన్న లోతైన భయాన్ని ప్రతిబింబిస్తున్నాయి. 2019లో శాసనసభ లేని కేంద్ర పాలిత ప్రాంతంగా మారిన తర్వాత తలెత్తిన రాజకీయ శూన్యత మరియు ఉద్యోగ భద్రత లేమి, స్థానికుల్లో అసంతృప్తిని పెంచాయి. ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తున్న సోనమ్ వాంగ్చుక్ వంటి సామాజిక కార్యకర్తలు మరియు ఏకమైన ఎల్ ఏ బి -కె ఏ డి కూటమి, రాష్ట్ర హోదా లేదా ఆరవ షెడ్యూల్ రక్షణ వంటి రాజ్యాంగపరమైన పరిష్కారాన్ని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం చర్చలకు మరియు పరిశీలనకు సిద్ధంగా ఉన్నామని ప్రకటిస్తున్నప్పటికీ, కీలక డిమాండ్లపై తక్షణ మరియు స్పష్టమైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లనే హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. సరిహద్దు ప్రాంతమైన లఢాఖ్లో దీర్ఘకాలిక శాంతి మరియు స్థిరత్వం కోసం, కేంద్రం కేవలం మాటలతో సరిపెట్టకుండా, స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగబద్ధమైన రక్షణ కవచాన్ని వెంటనే కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వైవిధ్యభరితం మన పండుగలు

భారతదేశం అనేక భాషలు, జాతులు, సంప్రదాయాలు, మతాల సమ్మేళనం. ఈ వైవిధ్యాన్ని అత్యంత అందంగా ప్రతిబింబించే రూపం పండుగలు. ప్రతి పండుగ వెనుక ఒక చారిత్రక నేపథ్యం, ఒక ఆధ్యాత్మిక సందేశం, ఒక సామాజిక బంధం, ఒక ఆర్థిక ప్రేరణ దాగి ఉంటుంది. అందుకే పండుగలు ప్రజల జీవన విధానానికి కేవలం ఆనంద వేడుకలే కాకుండా జీవిత తాత్వికతను గుర్తు చేసే సందర్భాలుగా నిలుస్తాయి. సంక్రాంతి పండుగ రైతుల చెమట చుక్కలతో పండిన ధాన్యానికి కృతజ్ఞత తెలిపే ఉత్సవం. దీపావళి వెలుగుల పండుగగా చీకటిని జయించిన ఆనందానికి ప్రతీక. రంజాన్ ఉపవాసం ద్వారా ఆత్మశుద్ధిని బోధిస్తే, బక్రీద్ పంచుకోవడం, త్యాగం, కరుణ వంటి విలువలను గుర్తు చేస్తుంది. క్రైస్తవుల క్రిస్మస్ ప్రేమ, క్షమ, సహనానికి ప్రతీకగా నిలుస్తుంది. బౌద్ధజయంతి, మహావీర్ జయంతి అహింస, సమానత్వం, దయ అనే సార్వత్రిక విలువలను ప్రతిబింబిస్తాయి. ప్రతి ప్రాంతానికి ప్రత్యేకమైన పండుగలు ఉన్నాయి. తెలంగాణలో బతుకమ్మ, బోనాలు స్త్రీశక్తి, భక్తి భావనలను ప్రతిబింబిస్తాయి. ఆంధ్రప్రదేశ్లో పోలేరమ్మ, గంగమ్మ జాతరలు సామాజిక ఐక్యతకు చిహ్నాలు. ఉత్తర భారతదేశంలో హోలీ రంగుల పండుగగా ఆనందాన్ని పంచుతుంది. పశ్చిమ బెంగాల్లో దుర్గాపూజ శక్తి సాధనను సూచిస్తుంది. కేరళలో ఓణం పంటల పండుగగా మహాబలి పరిపాలన సువర్ణయుగాన్ని గుర్తు చేస్తుంది. ఇవన్నీ మన దేశపు సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే దర్పణాలు. పండుగల వల్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కలిసే అవకాశం లభిస్తుంది. ఒకరి ఇంటికి మరొకరు వెళ్లి మిఠాయిలు, పూలు, బహుమతులు పంచుకోవడం ద్వారా స్నేహబంధం పెరుగుతుంది. మత భేదాలను మరిచి ఒకరితో ఒకరు ఆనందాన్ని పంచుకునే సందర్భాలు కలుగుతాయి. పండుగలు సామాజిక ఐక్యతను బలపరుస్తాయి. అయితే ఈ పండుగలు కొన్నిసార్లు ఆర్భాటం, ఆడంబరాలకు వేదికలుగా మారుతున్నాయి. అవసరానికి మించి ఖర్చు చేయడం, అప్పులు చేయడం, ప్రతిష్ఠాపరంగా పోటీ పడడం వంటి దుష్ప్రభావాలు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. పేద కుటుంబాలకు ఇది భారంగా మారుతోంది. పండుగల అసలు ఉద్దేశ్యం ఆనందాన్ని పంచుకోవడమే కానీ ఇప్పుడు అది ప్రతిష్ఠల ప్రదర్శనగా మారిపోతోంది. పండుగల వల్ల ఆర్థిక వ్యవస్థలో చలనం వస్తుంది. బజార్లు కిటకిటలాడుతాయి. బట్టలు, బంగారం, వెండి, ఆహార పదార్థాలు, బహుమతులు, బాణాసంచా వ్యాపారాలు ఉత్సవాల వలన లాభపడతాయి. పర్యాటకం, రవాణా, హోటళ్లు కూడా ఉత్సవాల సమయంలో అభివృద్ధి చెందుతాయి. ఒకవిధంగా పండుగలు ఆర్థిక చక్రాన్ని కదిలించే ప్రధాన శక్తి. కానీ అదే సమయంలో అవివేకపు ఖర్చులు అప్పులు పెరగడానికి దారితీస్తున్నాయి. కొన్ని పండుగలు పర్యావరణ సమస్యలను సృష్టిస్తున్నాయి. దీపావళి సందర్భంగా బాణాసంచా వల్ల గాలి, శబ్ద కాలుష్యం పెరుగుతుంది. గణేష్ విగ్రహాల విసర్జనతో నీటి కాలుష్యం పెరుగుతోంది. హోలీ రంగులలో రసాయనాల వినియోగం హానికరంగా మారుతోంది. ఇవన్నీ మనం జాగ్రత్తగా ఎదుర్కోవలసిన సమస్యలు. పర్యావరణానికి మేలు చేసే ఉత్సవాల వైపు మలుపు తిప్పడం కాలం తీరిన అవసరం. మట్టి విగ్రహాలు, సహజ వర్ణాలు, శబ్ద రహిత వేడుకలు ప్రోత్సహించాలి. పండుగలు మనిషి జీవన విలువలను గుర్తు చేసే సందర్భాలు. పేదవారితో పంచుకోవడం, అనాథాశ్రమాలలో ఆనందాన్ని పంచడం, వృద్ధాశ్రమాలలో సహవాసం చేయడం వంటి చర్యల ద్వారా పండుగల అసలు అర్థం వెలుగులోకి వస్తుంది. ఇవి సొంత సంతోషం మాత్రమే కాదు, సమాజం మొత్తం ఆనందాన్ని అనుభవించేలా మార్పు తీసుకువస్తాయి. మతపరంగా వేరువేరు పండుగలు ఉన్నా, వాటి మూల సారాంశం ఒకటే. ప్రేమ, కరుణ, సహనం, పంచుకోవడం వంటి మానవ విలువల పరిరక్షణ. ఈ విలువలే సమాజానికి నిజమైన బలం. పండుగలు మానవత్వాన్ని గుర్తు చేసి ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయి. భారతీయ పండుగలు జాతీయ ఏకత్వానికి కూడా ప్రతీకలు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పండుగలు మతం, భాష, కులం అనే భేదాలను మించి ప్రతి భారతీయుడిలో ఒకే భావనను కలిగిస్తాయి. ఇవి మన అందరినీ ఒకే జెండా కింద కలిపి ఉంచే ఆధ్యాత్మిక శక్తి. పండుగల వల్ల సమాజానికి కొంత నష్టం ఉన్నప్పటికీ వాటి సానుకూలత ఎక్కువ. సరిగా సద్వినియోగం చేస్తే పండుగలు కుటుంబ బంధాలను బలపరుస్తాయి, ఆర్థిక వ్యవస్థను ముందుకు నెడతాయి, పర్యావరణాన్ని కాపాడతాయి, మానవ విలువలను నిలుపుతాయి. పండుగలు జీవితంలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతాయి. మనమందరం పండుగలను సద్వినియోగం చేసుకుంటూ, ఆర్భాటం కంటే విలువలకు ప్రాధాన్యం ఇస్తే సమాజం మరింత బలపడుతుంది. పండుగలు కేవలం ఉత్సవాలు మాత్రమే కాకుండా మానవత్వాన్ని, ఐక్యతను, ప్రేమను ప్రతిబింబించే దిశానిర్దేశాలు అన్న విషయాన్ని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

తరిగోపుల నారాయణస్వామి - 9490738499

# బిజినెస్

## యూనిటీ బ్యాంక్-ఐబిఎమ్ భాగస్వామ్యం వినూత్న బ్యాంకింగ్‌కు దారి

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తాజా టెక్నాలజీతో బ్యాంకింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి ఐబిఎమ్‌తో భాగస్వామ్యం ఏర్పరిచింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా, బ్యాంక్ తన అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్ (ఏపీఐ) వ్యవస్థను కేంద్రీకృతంగా నిర్వహించడానికి 'ఐబిఎమ్ క్లౌడ్ ప్యాక్ ఫర్ ఇంటిగ్రేషన్'ను వినియోగిస్తోంది.

ఇది బ్యాంక్ యొక్క హైబ్రిడ్ క్లౌడ్ మౌలికసదుపాయాలను, వాటిలో ఉన్న ఏడబ్ల్యూఎస్ మరియు ఆన్-ప్రెమైస్ అప్లికేషన్లను సమర్థవంతంగా కలుపుతుంది. ఈ ఏపీఐ హబ్ ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థ, డిజిటల్ చానళ్లు, కార్యకలాపాల మధ్య సమర్థమైన సమన్వయం జరుగుతుంది.

ఇది కొత్త సేవలు, ఫీచర్లను మార్కెట్‌కు తీసుకురావడంలో 50 శాతం వేగవంతంగా మారే అవకాశం కల్పించడంతోపాటు, ఏపీఐ సమస్యల పరిష్కారాన్ని 30 శాతం మెరుగుపరుస్తుంది.

ఈ హబ్ ద్వారా భద్రతతో కూడిన, ప్రామాణిక మరియు తక్షణ డేటా యాక్సెస్ అందించబడుతుంది. ఇది మూడవ పక్ష డెవలపర్లు, ఫిన్‌టెక్ భాగస్వాములు, కార్పొరేట్ క్లయింట్లకు ప్రాథమిక బ్యాంకింగ్ సేవలను వినియోగించి ప్రత్యేకమైన సేవలు రూపొందించే అవకాశాన్ని కల్పిస్తుంది.

ఈ మార్పులతో యూనిటీ బ్యాంక్ తన డిజిటల్ వనరులను పూర్తి స్థాయిలో వినియోగిస్తూ వినూత్న, వేగవంతమైన, విలువతో కూడిన బ్యాంకింగ్ అనుభవాన్ని వినియోగదారులకు అందిస్తోంది.

రెడ్ హాట్ ఓపెన్‌షిఫ్ట్ మీద ఈ విధానం అమలు కావడం ద్వారా, బ్యాంక్ ఏపీఐల పరంగా ఆటోమేషన్, భద్రత, విశ్వసనీయత, భాగస్వాముల ఒన్బోర్డింగ్ వేగం వంటి అనేక అంశాల్లో పురోగతి సాధించింది. ఈ భాగస్వామ్యం యూనిటీ బ్యాంక్‌కు నూతన ఆవిష్కరణలకు త్వరణం ఇచ్చే విధంగా పని చేస్తోంది. బ్యాంక్ దృష్టిలో ఉన్న లక్ష్యం తక్కువ సమయంతో అధిక ప్రభావాన్ని కలిగించే డిజిటల్ సేవలను అందించడమే. ఐబిఎమ్ కొన్సల్టింగ్, కస్టమర్ సక్సెస్ బృందాల సహకారంతో, బ్యాంక్ ఆపరేషన్లలో సమర్థతను పెంచింది, డేటా గోప్యతను బలోపేతం చేసింది, అనలిటిక్స్ సామర్థ్యాలను మెరుగుపరిచింది.

### జారో ఇన్‌స్టిట్యూట్ ఐపిఓకు ముందుగా ₹135 కోట్లు సమీకరణ

జారో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ లిమిటెడ్ తన ప్రారంభ ప్రజా సమర్పణకు ముందుగా యాంకర్ పెట్టుబడిదారుల నుండి ₹135 కోట్లను సమీకరించింది. సెప్టెంబర్ 22, 2025న కంపెనీ యాంకర్ పెట్టుబడిదారులకు ఒక్క షేరుకు ₹890 ధర వద్ద 15,16,853 ఈక్విటీ షేర్లను కేటాయించింది. ప్రముఖ పెట్టుబడిదారులైన వైట్ ఓక్ క్యాపిటల్, 360 వన్, సొసైటీ జనరేల్, ఎల్‌సీ ఫారస్, సింగ్యులారిటీ ఎక్విటీ, అబ్బకస్, సుభ్కం వెంచర్స్, ఐటిఐ మ్యూచువల్ ఫండ్, యూనివర్సల్ సంపో, వినే గ్రోత్ ఫండ్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్లు, నోమురా సింగపూర్ తదితర సంస్థలు పాల్గొన్నాయి. నువామా వెల్త్ మేనేజ్‌మెంట్, మోతిలాల్ ఓస్వాల్, సిస్టమాటిక్స్ లీడ్ మేనేజర్లుగా ఉన్నారు, బిగ్‌షేర్ సర్వీసెస్ రిజిస్ట్రార్‌గా ఉంది.

### ఒప్పో రెనో14 5జి దీపావళి ఎడిషన్ విడుదల




ఒప్పో తన రెనో14 సిరీస్ విజయాన్ని దృష్టిలో ఉంచుకొని, భారతీయ వినియోగదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన రెనో14 5జి దీపావళి ఎడిషన్‌ను విడుదల చేసింది. దీని ముఖ్యాకర్షణలు మాండల, నెమలి, పండుగ డిజైన్‌లతో కలిపిన సాంస్కృతిక శిల్పకళను కలగలిపిన ప్రత్యేక రూపకల్పనతో పాటు, భారత్‌కు ప్రథమంగా తీసుకొచ్చిన తాపం ప్రభావిత రంగు మార్పు సాంకేతికత. దీపావళి యొక్క వెలుగుతో చీకటి మీద గెలుపుని ప్రతిబింబించేలా ఈ ఫోన్ రూపకల్పన ఉంది. ఇది 8జీబీ ం 256జీబీ వేరియంట్‌లో ₹39,999కు అందుబాటులో ఉండగా, పండుగ ఆఫర్‌గా ₹36,999కే పొందవచ్చు. ప్రధాన రిటైల్ స్టోర్లు, ఒప్పో ఈ-స్టోర్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లో లభ్యం.

### బార్ట్రానిక్స్-హ్యూవెల్ భాగస్వామ్యం: ఆరోగ్య పరిష్కారాల్లో విప్లవాత్మక ముందడుగు

బార్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్‌కు చెందిన మాలిక్యూలర్ డయాగ్నొస్టిక్స్ సంస్థ హ్యూవెల్ లైఫ్ సైన్సెస్‌లో ₹50 కోట్లు పెట్టుబడి పెట్టాలని ప్రకటించింది. దీనిలో భాగంగా 15% ఈక్విటీ వాటా పొందనుంది మరియు మరిన్ని వాటాలు పొందే అవకాశం ఉంది. మహిళా ఆధ్వర్యంలోని హ్యూవెల్ సంస్థ టిబి, వైరల్ వ్యాధులు, జన్యు లోపాలు వంటి 100కి పైగా డయాగ్నొస్టిక్ ఉత్పత్తులను అభివృద్ధి చేసింది. వారి ప్రధాన ఉత్పత్తి క్వాంట్‌ప్లస్ టిబి డిటెక్షన్ కిట్, ఇది ఐసిఎంఆర్ చేత ఆమోదించబడిన, తక్కువ ఖర్చుతో కూడిన ఓపెన్ సిస్టమ్ ఆర్టీ-పిసిఆర్ పరిష్కారం. ఇది 'టిబి ముక్త భారత్' లక్ష్యానికి అనుగుణంగా అభివృద్ధి చేయబడింది. ఈ భాగస్వామ్యంలో బార్ట్రానిక్స్ మార్కెట్ వ్యాప్తి, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు అభివృద్ధి, ప్రభుత్వ మరియు అంతర్జాతీయ ఆర్డర్లు పొందడం వంటి విభాగాల్లో బాధ్యత వహిస్తుంది. ఇది భారతదేశాన్ని ఆరోగ్య పరిశ్రమలో ప్రపంచ మెకాగా స్థాపించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది.

### కోటక్ లైఫ్ 'ఎడ్జ్' ప్రారంభం - దీర్ఘకాలిక ఆదాయ భద్రత కోసం




ఆర్థిక భద్రతను పటిష్ఠం చేసేందుకు కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగా 'ఎడ్జ్' అనే గ్యారంటీడ్ ఆదాయ ప్రణాళికను ప్రారంభించింది. ఇది వినియోగదారులకు పాలసీ జారీ తర్వాత 7 రోజుల్లో క్యాష్‌బ్యాక్, 13వ నెల నుంచి 40 ఏళ్ల వరకు హామీ ఆదాయం, సమగ్ర జీవిత రక్షణ, లంప్ సమ్ మెచ్యూరిటీ లాభం, అలాగే అనుకూల ఆదాయ ఎంపికలతో కూడిన సమగ్ర బీమా పరిష్కారంగా రూపొందించబడింది. ఇది తక్షణ లిక్విడిటీతో పాటు భవిష్యత్తు స్థిరమైన ఆదాయాన్ని అందించే విధంగా వినియోగదారుల మారుతున్న అవసరాలను తీర్చేందుకు తయారు చేశారు. 'ఎడ్జ్' ద్వారా వినియోగదారులు ప్రస్తుత అవసరాలకు తక్షణ ఆదాయాన్ని పొందడమే కాకుండా, రాబోయే సంవత్సరాల్లో నిరంతర ఆదాయ భద్రతను కూడా పొందగలుగుతారు. కంపెనీ 98.6% క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియోతో తన నమ్మకాన్ని నిరూపించుకుంది.

### ఎయు బ్యాంక్-జాగిల్ భాగస్వామ్యం: క్రెడిట్, ప్రీపెయిడ్ కార్డులలో కొత్త అధ్యాయం

భారతదేశపు అతిపెద్ద చిన్న ఫైనాన్స్ బ్యాంక్ అయిన ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఖర్చు నిర్వహణ రంగంలో అగ్రగామిగా ఉన్న జాగిల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా టెక్నాలజీ ఆధారిత రిటైల్ క్రెడిట్ కార్డులు మరియు ప్రీపెయిడ్ కార్డులను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఇది పత్ర అనుమతుల ప్రధాన (టిపిఏపి) అనుసంధానం, కృత్రిమ మేధస్సుతో కూడిన సిఫార్సుల వ్యవస్థ, మరియు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా స్మార్ట్ ఖర్చు సూచనలు, రివార్డులు, సులభమైన యాప్ నిర్వహణ వంటి ఫీచర్లు అందించబడతాయి. కార్పొరేట్ ఖాతాదారుల కోసం కూడా ప్రత్యేకంగా ప్రీపెయిడ్ కార్డులు మరియు జాగిల్ వంటి ప్లాట్‌ఫామ్‌లతో ఖర్చుల పర్యవేక్షణ, పన్ను ఆదా మరియు రిపోర్టింగ్ సులభతరం చేసే పరిష్కారాలు రూపొందించబడుతున్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా రెండు సంస్థలు కూడా భారత మార్కెట్‌లో టెక్నాలజీ ఆధారిత ఆర్థిక పరిష్కారాలను మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

### శక్తివంతమైన భారత ఎలక్ట్రానిక్స్ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది



బెంగళూరులో జరిగిన ఎలక్ట్రానిక్ ఇండియా మరియు ప్రొడక్ట్రానికా ఇండియా 2025 ప్రదర్శనలు భారతదేశాన్ని ప్రపంచ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి కేంద్రంగా ఎదగనున్న దారిలో ముందుకు తీసుకెళ్లాయి. 50,000 పైగా వాణిజ్య వృత్తుల సమక్షంలో 6000కు అంతర్జాతీయ బ్రాండ్లు పాల్గొని, రెండు దేశాల పైగా వ్యాపార సమావేశాలు జరిపి అనేక భాగస్వామ్యాలు ఏర్పడ్డాయి. పాలసీ, తయారీ, ఆవిష్కరణల మధ్య సమన్వయం సాధించి, సాంకేతిక నాయకత్వానికి పటిష్ఠమైన దారులు ఏర్పడిన ఈ కార్యక్రమం, భారత ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో నైపుణ్యాలు, వ్యాపార అవగాహన పెరుగుదలను సూచిస్తోంది. 2026 నుంచి ఈ ప్రదర్శనలు సంవత్సరం లో రెండుసార్లు నిర్వహించనున్నారు, భారత ఎలక్ట్రానిక్స్ రంగం వేగవంతమైన అభివృద్ధికి దోహదం చేస్తాయి.

### అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో అలెక్సా పరికరాలు భారీ తగ్గింపులు




అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025 ఈవెంట్‌లో అలెక్సా ఆధారిత ఎకో స్మార్ట్ స్పీకర్లు, ఫైర్ టీవీ పరికరాలు, కిండిల్ పేపర్ వైట్ లాంటి పరికరాలపై 50% వరకు భారీ రాయితీలు అందుబాటులో ఉన్నాయి. ఎకో స్మార్ట్ హోమ్ డివైసులు సంగీతం ప్లే చేయడం, స్మార్ట్ లైట్ల నియంత్రణ, అలారం, రిమైండర్లు వంటి పనులను సులభతరం చేస్తూ, ఫైర్ టీవీ పరికరాలు మీ టీవీ వినోదాన్ని మరింత స్మార్ట్‌గా, వేగవంతంగా మారుస్తాయి. కిండిల్ పేపర్ వైట్ తేలికపాటి, గ్లేర్-ఫ్రీ డిస్‌ప్లేతో పుస్తకాల ఎక్కువసేపు సౌకర్యంగా చదవడాన్ని అందిస్తుంది. ఈ ఫెస్టివల్‌లో మీరు ఎకో పాప్, ఎకో డాట్, ఎకో షో, ఫైర్ టీవీ స్టిక్ వంటి పరికరాలను భారీ తగ్గింపులతో కొనుగోలు చేసి, స్మార్ట్ హోమ్, ఇంటర్టైన్‌మెంట్ అనుభవాలను మెరుగుపరచుకునే అద్భుత అవకాశాన్ని పొందవచ్చు.

### టయోటా కిర్లోస్కర్ మోటార్ ఫెస్టివ్ సీజన్ పై అభిప్రాయం

మా బలమైన ఉత్పత్తుల శ్రేణి, విస్తరించే నెట్‌వర్క్ కారణంగా, ఈ సీజన్ బలమైన అమ్మకాలను సాధించే అవకాశాలు ఉన్నాయి. జీఎస్‌టీ రిఫార్మ్స్‌లు, ప్రాంతీయ డిమాండ్ పెరుగుదలతో మరింత వృద్ధి ఎదురుచూస్తున్నాం. 'మాస్ హోమిసెస్' తక్కువతో లాభాలు వినియోగదారులకు అందిస్తున్న, మొబిలిటీని సులభతరం చేశాం. పెరుగుతున్న డిమాండ్ తీర్చేందుకు సిద్ధంగా ఉన్నాం. వినియోగదారులను సమీప డీలర్‌షిప్ వద్ద కార్లు బుక్ చేసుకోవాలని ఆహ్వానిస్తున్నాము.-వరిందర్ వాధ్వా, వైస్ ప్రెసిడెంట్, సేల్స్ - సర్వీస్

## దోరోజూ నష్టాల్లోనే సూచీలు..

### ₹3 లక్షల కోట్లు ఆవిరి



ముంబయి: విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు, హెచ్-1బీ వీసా రుసుము పెంపుపై ఆందోళనల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదోరోజూ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ 25వేల దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.3 లక్షల కోట్లు క్షీణించి రూ.457.4 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 81,574.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,715.63) నష్టాల్లో ప్రారంభమైంది.

ఆరంభంలో కాసేపు లాభాల్లోకి వచ్చినా రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 81,092.89 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 555.95 పాయింట్ల నష్టంతో 81,159.68 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 166.05 పాయింట్ల నష్టంతో 24,890.85 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.68గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మినహా మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

ఆసియా మార్కెట్లలో జపాన్ మినహా మిగిలిన మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్లు, బంగారం ఔన్సు 3758 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లండన్ లో గౌరవం పొందింది



లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వైద్య పరీక్షల సంస్థ, లండన్‌లోని హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో జరిగిన విక్రేత్ భారత్ ఇన్నోవేట్ సమ్మిట్ 2025లో 'ఇన్నోవేషన్ ఇన్ డయాగ్నొస్టిక్ డివైసెస్' అవార్డు పొందింది. ఇది భారతదేశంలోని మొదటి వైద్య నిర్ధారణ సంస్థగా విశేష గుర్తింపు. ఎల్‌ఎంఐఎల్ ఉత్పత్తులు, పరిశోధనలో సాధించిన విప్లవాత్మక ప్రగతిని సిఇఒ సుభోద్ గుప్తా అందుకున్న ఈ అవార్డు సూచిస్తోంది.

ఈ వేడుకలో భారతదేశం, యునైటెడ్ కింగ్డమ్ మరియు యూరోప్‌ల మధ్య వ్యాపార సంబంధాలు మరింత బలపడటాయని, రెండు దేశాల మధ్య ఉచిత వాణిజ్య ఒప్పందాలు భారీ పెట్టుబడులకు దారి తీస్తాయని ప్రముఖ నేతలు పేర్కొన్నారు. ఎల్‌ఎంఐఎల్ ఆసియాలో అతిపెద్ద వైద్య పరికర పరిశ్రమ స్థాపించి, సికిల్ సెల్, రీనాలిక్స్, వన్ డిఎన్ఏ వంటి ఆరోగ్య సేవల ద్వారా ప్రజలకు ముందస్తు నిర్ధారణ మరియు చికిత్స అందించే విధానంలో ముందంజ వహిస్తోంది.

యూకే రాజకీయ నాయకులు, శాసనసభ్యులు ఎల్ఎంఐఎల్ యొక్క ఆవిష్కరణలకు, పరిశ్రమలో భారతదేశ స్థానాన్ని మెరుగుపరచడంలో దాని పాత్రకు అభినందనలు తెలిపారు. సంస్థ నాస్డాక్ వంటి అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ సాధించేందుకు సంకల్పం చూపడంతో, భారతదేశం వైద్య సాంకేతిక రంగంలో స్వయం ఆధారిత దేశంగా ఎదగనున్నదని విశ్వసిస్తున్నారు.

## కోరోమాండల్, వీలియా తో జలాశయ పరిష్కార విస్తరణ



కోరోమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, భారతదేశంలోని ప్రముఖ వ్యవసాయ పరిష్కార సంస్థ, వీలియా వాటర్ టెక్నాలజీస్ తో ఒప్పందం చేసుకుని 6 మిలియన్ లీటర్ల నుండి 9 మిలియన్ లీటర్ల దాకా సముద్రపు నీటి ఉప్పు తొలగింపు సామర్థ్యాన్ని పెంచుతోంది. 2023 లో మొదటి 6 ఎంఎల్‌డి ప్లాంట్ ప్రారంభించి, కోరోమాండల్ తన నీటి ఆధారిత తగ్గింపు ఆపరేషన్లను మన్నికైనస్తూ, ఇప్పుడు మరింత విస్తరించి నీటి స్వయం ఆధారితతను బలపరుస్తోంది.

ఈ భాగస్వామ్యం బిల్ట్-ఓన్-ఆపరేట్ (బి ఓ ఓ) మోడల్ ద్వారా జరుగుతుంది, ఇందులో కోరోమాండల్ మౌలిక సదుపాయాలు అందించి, వీలియా నీటి పరిశ్రమలో ఉన్నత సాంకేతికత, యంత్రాలు మరియు ఆపరేషన్ నిర్వహణ బాధ్యత వహిస్తుంది. ఈ విస్తరణ పూర్తయితే, విశాఖ సంస్థలలో మొత్తం నీటి అవసరాల్లో 60 నుండి 70 శాతం వరకు స్వయంగా తీరుస్తుంది.

కోరోమాండల్ ఎండీ %ం% సీఈఓ శ్రీ ఎస్. శంకరసుబ్రమణియన్ ప్రకటన ప్రకారం, ఈ భాగస్వామ్యం పారిశ్రామిక రంగంలో నిరంతర సుస్థిర లక్ష్యాల సాధనలో కీలకమని, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర వనరుల వినియోగంలో కోరోమాండల్ నీటి మరియు భవిష్యత్ తరం కోసం ఉన్న కట్టుబాటును తెలియజేస్తుందని అన్నారు.

## భారత ఆర్థిక వృద్ధి, స్థిరత్వంతో ఎదుర్కొంటున్న సవాళ్లు



భారతదేశం తక్కువ ద్రవ్యోల్బణం, బలమైన పాలసీ మార్పులు, మరియు ప్రభుత్వ పెట్టుబడులతో స్థిరమైన ఆర్థిక వృద్ధిని కొనసాగిస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత జిడిపి 7.8 శాతంతో అంచనాలను అధిగమించి ఉంది. జీఎస్టీ సవరణలు మరియు సేవా రంగం మంచి పెరుగుదలతో సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతున్నాయి. ఎస్-పి భారత ప్రభుత్వ రేటింగ్ బిబిబి స్థిరంగా నవీకరించడం కూడా వృద్ధిని మద్దతు ఇస్తోంది.

అయితే, అమెరికా సరుకులపై 50 శాతం టారిఫ్‌లు, విదేశీ పెట్టుబడిదారుల నుంచి భారీ నిధుల ప్రవాహం తగ్గడం, పంజాబ్ జిల్లాలో తీవ్ర వరదల వల్ల సాగు నష్టాలు, మరియు వాణిజ్య లోటు పెరగడం వంటి సవాళ్లు భారత ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తున్నాయి. పట్టణాలలో వినియోగం ఇంకా బలహీనంగా ఉండి, ఇది మొత్తం వృద్ధిపై ఒత్తిడి పెడుతోంది.

పిఎల్ వెల్త్ ప్రకారం, తాత్కాలికంగా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ, దీర్ఘకాలికంగా భారత మార్కెట్ల మరియు పెట్టుబడులపై విశ్వాసం కొనసాగుతుంది. పెద్ద కంపెనీలలో పెట్టుబడి పెట్టి, మధ్యమ మరియు చిన్న కంపెనీలలో కూడా అవకాశాలు ఎదురుచూడాలని సూచిస్తోంది. రూపాయి ప్రస్తుతం 87-88 డాలర్ల మధ్య నిలవనుంది, కానీ టారిఫ్ పెరిగితే అది 90 కి చేరవచ్చు.

## హైదరాబాద్‌లో సౌత్ ఆఫ్రికా మైస్, లీజర్ విభాగం



సౌత్ ఆఫ్రికా టూరిజం హైదరాబాద్‌లో కార్పొరేట్ థింక్ ట్యాంక్ కార్యక్రమాన్ని ప్రారంభించింది, భారత కార్పొరేట్ రంగంతో సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తోంది. హైదరాబాద్ ఐటి, ఫార్మా, హెల్త్‌కేర్ రంగాలతో మైస్ (మీటింగ్స్, ఇన్సెంటివ్, కాన్ఫరెన్స్, ఎగ్జిబిషన్స్) ప్రయాణానికి కీలక మార్కెట్‌గా మారింది. సౌత్ ఆఫ్రికా భారతీయ వ్యాపార ప్రయాణాలకు తేలికపాటు వీసా విధానాలు మరియు నేరుగా విమానాలు ఏర్పాటు చేసి ప్రయాణాన్ని సులభతరం చేస్తోంది. భారతదేశంలో 15 నుండి 54 ఏళ్ల వయస్సు గల యువ జనాభా అధికంగా ఉండటంతో మైస్ ప్రయాణాలు వేగంగా పెరుగుతున్నాయి. సౌత్ ఆఫ్రికా వైవిధ్యమైన అడ్వెంచర్ కార్యకలాపాలు, వైల్డ్ లైఫ్ సఫారీలు, సహజ సౌందర్యంతో భారత కార్పొరేట్ సెక్టార్లతో మంచి గుర్తింపు సంపాదించింది. ఈ భాగస్వామ్యం భారతీయ మైస్ విభాగానికి మద్దతు ఇస్తూ, సౌత్ ఆఫ్రికా పర్యటనను మరింత ప్రాచుర్యం పొందించనుంది. సౌత్ ఆఫ్రికా టూరిజం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుతూ, ఆర్థిక వృద్ధి, ఉద్యోగ సృష్టి మరియు పారిశ్రామిక మార్పులకు కృషి చేస్తోంది. భారత్‌తో ఈ బంధం పర్యాటక రంగంలో భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, రెండు దేశాల మధ్య వ్యాపార సంబంధాలను అభివృద్ధి చేస్తుంది.

## ముంబైలో సోలాపూర్ ఐక్య కర్మాగార మేళా 2025



సోలాపూర్ గార్మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్, మహారాష్ట్ర టెక్స్టైల్ విభాగం సహకారంతో, 26 నుండి 28 నవంబర్ 2025 వరకు ముంబైలో 9వ అంతర్జాతీయ యూనిఫారం మాన్యుఫ్యాక్చరర్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది. ఈ మేళాలో 150కు పైగా జాతీయ బ్రాండ్లు, 30,000కి పైగా యూనిఫారం డిజైన్లు, 15,000 రకాల ఫ్యాబ్రిక్‌లు ప్రదర్శించబడతాయి. ఇది ప్రపంచ యూనిఫారం పరిశ్రమలో అతి పెద్ద సోర్సింగ్ కేంద్రంగా నిలుస్తుంది.

ఈ ఏడాది ప్రత్యేకతగా, పరిశ్రమలో మొదటిసారి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వర్చువల్ ఫ్యాషన్ షో జరుగనుంది, దీని ద్వారా నూతన యూనిఫారం డిజైన్లు డిజిటల్ రూపంలో అనుభవించవచ్చు. విద్యా సంస్థలు, ఆసుపత్రులు, కార్పొరేట్ సంస్థలు, స్పోర్ట్స్ మరియు పర్యవేక్షక సంబంధించిన వస్తువులు, ఉపకరణాలు, మరియు యంత్రాంగాలు ప్రదర్శనలో ఉంటాయి. సోలాపూర్ వస్త్ర పరిశ్రమ, 'మెక్ ఇన్ ఇండియా' ధోరణికి తోడ్పడుతూ, 20,000కి పైగా ఉద్యోగాలు సృష్టించి, 300 కొత్త వ్యాపారులను ఎదుగుదలకు తోడ్పడింది. ఈ ఫెయిర్ భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో యూనిఫారం రంగానికి ప్రధాన వేదికగా ప్రాముఖ్యత పొందింది.

## ముత్తూటు మినీకి భారత రైజింగ్ బ్రాండ్ 2025



ముత్తూటు మినీ ఫైనాన్షియర్స్ లిమిటెడ్ "ప్రెస్టీజియస్ రైజింగ్ బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025" అవార్డును బార్క్ ఆసియా సంస్థ నుంచి గోల్డెన్ కన్వెన్ 2025లో సొంతం చేసుకుంది. కంపెనీ ప్రతినిధిగోస్ల సిఓఒ శ్రీజిల్ ముకుంద్ అవార్డును స్వీకరించారు, అలాగే గ్రూప్ మార్కెటింగ్ హెడ్ కిరణ్ జేమ్స్ "మార్కెటింగ్ ప్రెసిడెంట్ ఆఫ్ ది ఇయర్" అవార్డుతో సత్కరించబడ్డారు. ముత్తూటు మినీ "స్మాల్ గోల్డ్ లోన్ ఫర్ స్మాల్ నీడ్స్" ప్రచారంతో చిన్న బిల్లుల కోసం బంగారం రుణాలు అందించడంలో విశ్వసనీయతను, సమాజంలో గౌరవప్రదమైన ఆర్థిక పరిష్కారాలను ప్రోత్సహించింది.

ఎండీ మాథ్యూ ముత్తూటు మరియు సిఇఒ పీజా మాథ్యూ వ్యాఖ్యల ప్రకారం, ఈ అవార్డు సంస్థ యొక్క ఆర్థిక సేవలలో సమానత్వం, పారదర్శకత, మరియు బాధ్యతాయుతమైన రుణ విధానాలపై ఉన్న విశ్వాసాన్ని బలపరిచింది. ముత్తూటు మినీ దీర్ఘకాలిక అభివృద్ధి కోసం కస్టమర్-కేంద్రిత సేవలను అందిస్తూ, గ్రామీణ, అర్ధ-నగర ప్రాంతాల్లో వినియోగదారులకు సమయానికి రుణాలు అందించడం ద్వారా వారి అభివృద్ధికి తోడ్పడుతుంది.

ప్రస్తుతం, 970కి పైగా శాఖలతో, 10 రాష్ట్రాలు మరియు 2 కేంద్ర పాలిత ప్రాంతాలలో 30 లక్షల మందికి పైగా కస్టమర్లకు సేవలందిస్తూ ముత్తూటు మినీ ఆధునిక మొబైల్ యాప్, ఆన్‌లైన్ పేమెంట్లు, తక్షణ రుణాలు వంటి సాంకేతికత ద్వారా వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపర్చుకుంటోంది. కంపెనీ సామాజిక బాధ్యతా కార్యక్రమాల ద్వారా పేద పిల్లలకు పాఠశాల సామగ్రి, రైతులకు సాగు సాయం, మహిళలకు ఆత్మనిర్భరత కోసం సాధనాలు అందిస్తోంది.

## అల్ట్రావయలెట్ ఎక్స్-47 3000 బుకింగ్స్ సాధన



అల్ట్రావయలెట్ సంస్థ ఇటీవల విడుదల చేసిన ఎక్స్-47 క్రాసోవర్ మోటార్‌సైకిల్ 24 గంటల్లోనే 3000 బుకింగ్స్ దాటింది. భారత వినియోగదారుల నుండి వచ్చిన ఈ భారీ స్పందన కంపెనీ భవిష్యత్తు ఎలక్ట్రిక్ మొబిలిటీపై విశ్వాసాన్ని మరియు ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది. మొదటిసారిగా 1000 కస్టమర్లకు అందించబడిన ప్రవేశ ఆఫర్‌ను ఇప్పుడు 5000 కస్టమర్లకు విస్తరించేందుకు అల్ట్రావయలెట్ నిర్ణయం తీసుకుంది.సిఇఒ నారాయణ్ సుబ్రమణ్యం ప్రకారం, ఈ రికార్డు బుకింగ్ సంఖ్య ఆధునిక, పనితీరు పరమైన ఎలక్ట్రిక్ బైకులపై భారతదేశంలో పెరుగుతున్న ఆసక్తిని సూచిస్తుంది. ఎక్స్-47 కొత్త డిజైన్, సాంకేతికత, పనితీరు మరియు భద్రత ప్రమాణాలను కలిగించి, దేశంలో ఈ కొత్త ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ విభాగాన్ని సృష్టించబోతోంది. ఈ ఎక్స్-47 క్రాసోవర్ బైక్ డెలివరీలు అక్టోబర్ 2025 నుంచి ప్రారంభమవుతాయని ప్రకటించారు. మోటార్‌సైకిల్ ప్రేమికులకు ఈ అత్యాధునిక ఎలక్ట్రిక్ బైకును సొంతం చేసుకునే గొప్ప అవకాశాలా భావిస్తున్నారు.

### భారతీయ ఇన్నోవేషన్ 'ఇన్విజి గ్రిల్' ప్రపంచ ప్రమాణాలు



గర్వేర్ టెక్నికల్ ఫైబర్స్ ఇండియాలో మొదటిసారి 'ఇన్విజి గ్రిల్' అనే ఇంజనీరింగ్ చేసిన అప్రతిభాగ్యమైన సేఫ్టీ గ్రిల్‌ను ప్రవేశపెట్టింది. ఇది అధునాతన, అందమైన, సురక్షితమైన మరియు అంతర్జాతీయ ప్రమాణాలు చేరుకున్న ఉత్పత్తిగా ఉంది. భారతీయ మార్కెట్‌లో విస్తరించిన, అనేక నాణ్యత లోపాలున్న గ్రిల్లల సమస్యను పరిష్కరించడంతో పాటు, ఈ గ్రిల్ వేగంగా పెరుగుతున్న హై-రైజ్ నివాసాల్లో సురక్షిత వాతావరణాన్ని అందిస్తుంది. ఇది దృఢత్వం, తేలికపాటి, కస్టమైజ్ అయ్యే రూపంలో తయారు చేసి, అత్యుత్తమ భారతీయ ఇంజనీరింగ్ ప్రతిభను ప్రపంచస్థాయిలో ప్రదర్శిస్తోంది. గర్వేర్ ఈ ఆవిష్కరణ ద్వారా దేశీయ వ్యాపార అభివృద్ధి, రవాణా అవకాశాలు పెంచుతూ, భారతదేశ సాంకేతిక టెక్నిక్‌ల రంగంలో నూతన దిశానిర్దేశం ఇచ్చింది.

### ఫెస్టివల్ ముందు ఇండియాలో ఫిలిప్స్ లైట్ థియేటర్ ప్రారంభం



సిగ్నిఫై సంస్థ భారతదేశంలో ఫిలిప్స్ లైట్ థియేటర్ అనే స్మార్ట్ లైటింగ్ సిస్టమ్‌ను విడుదల చేసింది, ఇది హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను కొత్త మలుపులోకి తీసుకెళ్తుంది. హ్యూ డివంట సింక్ టెక్నాలజీతో కూడిన ఈ పరికరం, టీవీ, సినిమాలు, సంగీతం, గేమింగ్ వంటి అనుభవాలను పరిసరంలో ఉన్న దీపాలతో సరిగ్గా సమకాలీకరించి వినోదాన్ని మరింత ఆసక్తికరంగా, వాస్తవికంగా మార్చుతుంది. సులభంగా ఫ్లగ్ అండ్ ప్లే విధానం, వివిధ రంగుల గ్రేడియంట్ లైట్ బార్లు, ఫ్లోర్ లైట్స్ మరియు వై-ఫై/బ్లూటూత్ ఆధారిత నియంత్రణలతో, ఇది వినియోగదారుల ఇంటిని పూర్తిగా వ్యక్తిగతీకరించిన స్మార్ట్ లైటింగ్ అనుభవాన్ని అందిస్తుంది. గూగుల్ అసిస్టెంట్, అలెక్సా, సిరి వాయిస్ కంట్రోల్‌తో ఈ పరికరం వినోదాన్ని ఒక కొత్త మెట్టుకు తీసుకెళ్తూ ఇండియన్ హౌసింగ్‌లకు సరికొత్త అవకాశాలను తెస్తుంది.

### ఇరవయ్యొకటో శతాబ్దంలో ఆయుర్వేదం ఆధునిక జీవనశైలికి ప్రాచీన పరిష్కారం



ఆధునిక జీవనశైలిలో వ్యాధులు, మానసిక ఒత్తిడి, నిద్రలేమి, ఆహార దోషాలు, హార్మోన్ల అసమతుల్యత వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఆయుర్వేదం సమగ్ర పరిష్కారాన్ని అందిస్తోంది. బ్రహ్మ ముహూర్తంలో లేవడం, సాత్విక ఆహారం, యోగా, ధ్యానం వంటి శరీర-మనస్సు సమతుల్యతను పెంపొందించే అలవాట్లను ప్రోత్సహిస్తూ, బారంపప్పు వంటి పోషకాహారాలతో ఆరోగ్యాన్ని నిలుపుతుంది. ప్రతి వ్యక్తికి అనుగుణంగా దోషాలను తెలుసుకొని, ఆహారం, వ్యాయామాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని ఆయుర్వేదం సూచిస్తుంది. చక్కని నిద్ర కోసం ఆయుర్వేదపు తైలసామ్ర, సూటిగా నిద్రపోయే సమయం పాటించడం, స్క్రీన్ టైమ్ తగ్గించడం వంటి సాధారణ పద్ధతులు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఆయుర్వేదం యొక్క అసలైన శక్తి శాశ్వత ఆరోగ్యాన్ని లక్ష్యంగా చేసుకోవడంలోనూ, చిన్న చిన్న మార్పులతో జీవితంలో సమతుల్యతను తీసుకురావడంలోనూ ఉంది.

### బెంగళూరులో నెక్స్ట్ ఇంజనీయర్స్ ప్రారంభించిన జెఎస్‌డబ్ల్యూ ఏరోస్పేస్ ఫౌండేషన్



జెఎస్ ఏరోస్పేస్ ఫౌండేషన్ మరియు యునైటెడ్ వే బెంగళూరు కలసి భారతదేశంలో తొలిసారిగా బెంగళూరులో నెక్స్ట్ ఇంజనీయర్స్ కార్యక్రమాన్ని ప్రారంభించాయి. నాలుగేళ్లపాటు కొనసాగనున్న ఈ కార్యక్రమం 13 నుండి 18 ఏళ్ల వయస్సు కలిగిన 4,000 మంది విద్యార్థులకు స్టెమ్, రోబోటిక్స్, ఇంజనీరింగ్ విద్య కోసం విశ్వవిద్యాలయ స్థాయి సిద్ధతను అందిస్తుంది. సామాజికంగా వెనుకబడిన విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఉంచుకొని, వీరిని భవిష్యత్తులో ఇంజనీరింగ్ నేతలుగా తయారుచేయడం దీని ఉద్దేశ్యం. 2026 జనవరిలో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం భారత ఇంజనీరింగ్ ప్రతిభను పెంపొందించే దిశగా కీలక అడుగు.

### వెస్టీజ్ నుంచి వెజ్-కొలాజెన్ ప్రారంభం: శాస్త్రీయ శ్రేయస్సు




దేశీయ డైరెక్ట్ సెల్లింగ్ కంపెనీ వెస్టీజ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్, శరీర ఆరోగ్యాన్ని సమగ్రంగా మెరుగుపరచే వెజిటేరియన్ ఆధారిత కొత్త కొలాజెన్ ఉపకరణాన్ని "వెజ్-కొలాజెన్" పేరుతో ప్రవేశపెట్టింది. ఈ ఉత్పత్తి చాయిల్ట లక్షణ, ఎముకల దృఢత, మరియు చర్మ కాంతిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వందశాతం శాకాహార మూలాలతో తయారైన ఇది, రోజ్ హిప్ ఎక్స్‌ట్రాక్ట్ మరియు విటమిన్ సి వంటి కీలక పదార్థాలతో మిళితం. ఇది కొలాజెన్ శరీరంలో సహజంగా ఉత్పత్తి చేయడాన్ని ప్రోత్సహిస్తూ, ఆరోగ్యంగా, యవ్వనంగా ఉండాలనుకునే వారికి మద్దతునిస్తుంది. ₹1190కి వెస్టీజ్ యాప్, వెబ్‌సైట్ ద్వారా లేదా వారి నెట్‌వర్క్ ద్వారా లభ్యం.

### ప్రపంచ కారు విక్రయాలను మార్చనున్న కృత్రిమ మేధస్సు శక్తి



బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ మరియు ఓపెన్‌ఏఐ సంయుక్తంగా విడుదల చేసిన తాజా అధ్యయనం ప్రకారం, 2030 నాటికి జనరేటివ్ కృత్రిమ మేధస్సు ప్రభావవ్యాప్తంగా 40%-%50 మిలియన్ల కారు కొనుగోలు ప్రయాణాలను ప్రభావితం చేయనుంది. ఈ పరిణామం ద్వారా వేగంగా స్పందించే కారు తయారీ సంస్థలు 20 శాతం వరకు ఆదాయ వృద్ధిని సాధించగలవు, అయితే వెనకబడి ఉన్న సంస్థలు 15 శాతం వరకు ఆదాయం కోల్పోయే ప్రమాదంలో ఉంటాయి. బ్రాండ్‌పై నమ్మకానికి బదులుగా వినియోగదారులు ధర, విద్యుత్ వాహనాల పరిధి, కాలపరిమితి ఉత్పత్తులు వంటి వాస్తవిక అంశాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. జెనేఏఐ ఆధారిత సేల్స్ అసిస్టెంట్లు బ్రాండ్‌కి అనుకూలంగా కాకుండా నిష్పాక్షికంగా పనిచేసే సలహాదారులుగా మారతారు. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా బ్రాండెడ్ కృత్రిమ మేధస్సు ఏజెంట్లను అభివృద్ధి చేయడం ద్వారా సంస్థలు విజయం సాధించగలవు.

### బిఎస్ఎ గోల్డ్ స్టార్ 650 పాత ధరకు అందుబాటు




పండుగ సందర్భంగా క్లాసిక్ లెజెండ్స్ సంస్థ బిఎస్ఎ మోటార్‌సైకిల్స్ వారి ప్రీమియం మోడల్ గోల్డ్ స్టార్ 650 మోటార్‌సైకిల్‌ను మొదటి 500 మంది కొనుగోలుదారులకు జీఎస్టీ 2.0 అమలుకు ముందు ధరలకే అందిస్తోంది. రూ.5,900 విలువైన ప్రత్యేక 'గోల్డ్ కిట్' ఉచితంగా అందించబడుతోంది. ఇందులో టూరింగ్ విండ్‌స్క్రీన్, పిలియన్ బ్యాక్‌రెస్ట్, మెటల్ ఎగ్జాస్ట్ షీల్డ్, రియర్ రైల్ ఉన్నాయి. బైక్‌లో 652సీసీ సింగిల్ సిలిండర్ లిక్విడ్-కూల్డ్ ఇంజన్, డ్యూయల్ చానెల్ ఏబిఎస్, 5-గేర్ బాక్స్, స్లిపర్ క్లచ్ వంటి ఆధునిక సాంకేతికతలు ఉన్నాయి. ఢిల్లీ ఎక్స్‌షోరూమ్ ధరలు ₹3.09 లక్షల నుంచి ప్రారంభమవుతాయి. 5.99% వడ్డీ రేటుతో ఫైనాన్స్ ఆఫర్లు, జీరో డౌన్ పేమెంట్, 6 ఏళ్ల వరకు లోన్ సౌకర్యాలు లభిస్తాయి. 4 సంవత్సరాల లేదా 50,000 కిమీ వారంటీతో సహా సర్వీస్ సౌకర్యాలు 400 పైగా డీలర్‌షిప్ టచ్‌పాయింట్లలో అందుబాటులో ఉన్నాయి.

### తల్లిదండ్రుల మార్గదర్శకంతో యువత ఆన్‌లైన్ మోసాల నుండి రక్షణ



ఉగాది నుంచి పండుగల వరకు యువత పెద్దలలో ఆర్థిక స్వాతంత్ర్యం ఆస్వాదిస్తూ మొబైల్, ల్యాప్‌టాప్ వంటి వస్తువులు కొనుగోలు చేస్తారు. ఈ సమయంలో ఆన్‌లైన్ మోసగాళ్లు వారికి లక్ష్యంగా మారతారు. అలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు బలమైన పాస్‌వర్డ్, మల్టీఫ్యాక్టర్ ఆథెంటికేషన్, మోసపూరిత లింకుల గుర్తింపు వంటి సైబర్ భద్రతా అలవాట్లు నేర్పాలి. "మీ ఆర్డర్" చెక్ చేయడం, అనుమానాస్పద సందేశాలను అవహన్ను చేయడం వంటి పద్ధతులు కీలకం. అమెజాన్ ఇండియా, భారత ప్రభుత్వ సైబర్ క్రైమ్ విభాగంతో కలిసి "స్కామ్ సే బచో" అనే ప్రచారాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా మోసాలను ఎలా గుర్తించాలో, నివారించాలో తెలియజేస్తున్న డిజిటల్ వీడియోలు విడుదల చేశారు. వీడియోలు తెరవకూడదు, నేరుగా యాప్‌కి వెళ్లాలి. కుటుంబంగా మల్టీ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్, బలమైన పాస్‌వర్డ్ వాడటం, రిపోర్ట్ చేయడం వంటి అలవాట్లను అభ్యసించాలి.



“శీతాకాలపు లోతుల్లో, నాలో ఒక అజేయమైన వేసవి ఉందని నేను చివరికి తెలుసుకున్నాను.”
-ఆల్బర్ట్ కామస్



“ఈ ప్రపంచంలో దాని భారాన్ని మరెవరికీ తగ్గించే వారు ఎవరూ పనికిరానివారు కాదు.”
-చార్లెస్ డికెన్స్



“మన సామర్థ్యాల కంటే మనం నిజంగా ఏమిటో చూపించేది మన ఎంపికలే.”
-జె.కె. రౌలింగ్

# స్వదేశీ ఉత్పత్తికే ప్రోత్సాహం

- అన్ని రంగాల్లోనూ ప్రజల ఆదాయం పెంచడమే లక్ష్యం
- జీఎస్టీ సంస్కరణలు నిరంతర ప్రక్రియ
- యూపీ పర్యటనలో ప్రధాని మోడీ వ్యాఖ్య
- ఉత్తర్రప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన 2025ను ప్రారంభించిన ప్రధాని
- ఆత్మనిర్భర భారత్ వైపునకు దేశం సాగాలని సూచన



నొయిడాః : అన్ని రంగాల్లోనూ స్వదేశీ ఉత్పత్తిని ప్రోత్సహించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. భారత్ తన భవిష్యత్ ప్రయాణంలో స్వదేశీ ఆర్థిక వ్యవస్థగా మారడంపై ఎక్కువగా దృష్టి పెట్టాలని అభిప్రాయపడ్డారు. దేశంలో వ్యాపారాలు అభివృద్ధి చెందడానికి తమ ప్రభుత్వం అనవసరమైన నిబంధనలను తొలగించిందని వెల్లడించారు. ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా' తయారీకి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చిప్ నుంచి షిప్ వరకు ప్రతిదీ భారత్లోనే తయారు చేయాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. ఉత్తర్రప్రదేశ్ అంతర్జాతీయ ట్రేడ్ షో-2025ను ప్రధాని మోదీ గ్రేటర్ నోయిడాలో ప్రారంభించారు. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్థ, భారత్-రష్యా బంధం వంటి పలు అంశాలపై మోదీ మాట్లాడారు

“వ్యాపారులకు ఇబ్బందికరంగా మారిన 40,000 కంటే ఎక్కువ నిబంధనలను రద్దు చేసింది కేంద్ర ప్రభుత్వం. వెయ్యికి పైగా చట్టాలను నేరరహితం చేసింది. ప్రపంచవ్యాప్తంగా అంతరాయాలు, అనిశ్చితులు ఉన్నప్పటికీ భారతదేశ వృద్ధి ఆకర్షణీయంగా ఉంది. అంతరాయాలు భారత్కు ఆటంకం కలిగించలేవు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా భారత్ రాబోయే దశాబ్దాలకు ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తోంది. భారతదేశ సంకల్పం, మంత్రం ఆత్మనిర్భర్ భారత్. ఇతరులపై ఆధారపడటం కంటే నిస్సహాయత మరొకటేమి లేదు. ఒక దేశం ఇతర దేశాలపై ఎంత ఎక్కువగా ఆధారపడితే దాని వృద్ధి కుంటుపడుతుంది. ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతను నెరవేర్చాలి. ప్రపంచంలో భారత్ తన స్థానాన్ని బలోపేతం



చేసుకుంటోంది. తన సొంత అభివృద్ధి కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని ఇకపై అంగీకరించదు. “ అని భారత ప్రధాని ం నరేంద్ర మోదీ, అన్నారు.

**'ప్రతివ్యాపారి స్వదేశీ మంత్రాన్ని ఫాలో అవ్వాలి ' :** దేశీయంగా ఉత్పత్తి అవుతున్న ఉత్పత్తుల విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని ప్రధాని మోదీ తెలిపారు. ప్రతి పౌరుడు స్వదేశీ మంత్రాన్ని అవలంభిస్తున్నారని, వ్యాపారులు ఈ మంత్రాన్ని గర్వంగా స్వీకరించాలని కోరారు. స్వదేశీ డిజైన్లకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన పరిస్థితులను సృష్టించాలని అభిప్రాయపడ్డారు. పరిశోధనా రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. ఆవిష్కరణలు జరగకపోతే ప్రపంచం ముందుకు సాగదని, అలాగే వ్యాపారాలు ఆగిపోతాయని చెప్పారు. నేడు దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి అని, ఆయన మనకు అంత్యోదయ మార్గాన్ని చూపించారని కొనియాడారు. అంటే ఆఖరి వరుసలో ఉన్న వారికి అభివృద్ధి ఫలాలు చేరాలని ఉపాధ్యాయ సామాజిక సందేశాన్ని ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. ఫిన్ టెక్ రంగంలో తీసుకున్న కొన్ని మైలురాయి కార్యక్రమాల ద్వారా భారత్ పురోగతిని చూస్తోందని అభిప్రాయపడ్డారు.

**'ఎక్కువ ఫోన్లు యూపీలోనే తయారీ' :** “భారత్ ఫిన్ టెక్ రంగం సమ్మిళిత అభివృద్ధిని బలోపేతం చేసింది. యూపీఐ, ఆధార్ వంటి ఆవిష్కరణలు ప్రతిచోటా కనిపిస్తున్నాయి. మాల్ లో షాపింగ్ చేసినా లేదా టీ విక్రేత అయినా వారిద్దరూ యూపీఐని ఉపయోగిస్తున్నారు. భారత్లో మ్యాన్యుఫ్యాక్చరింగ్ అయ్యే మొత్తం ఫోన్లలో 55శాతం ఉత్తర్రప్రదేశ్లోనే తయారవుతున్నాయి. సెమీకండక్టర్ రంగంలో దేశ స్వావలంబనను యూపీ బలోపేతం చేస్తుంది. మన దళాలు ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలనుకుంటున్నాయి. మేము భారత్లో ఒక శక్తివంతమైన రక్షణ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం. అతి త్వరలో రష్యా సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో ఏకే-203 రైఫిల్స్ తయారీని ప్రారంభిస్తాం. యూపీలో ఒక రక్షణ కారిడార్ ను నిర్మిస్తాం.”అన్నారు భారత ప్రధాని

**జీఎస్టీ సంస్కరణలపై కీలక వ్యాఖ్యలు :** అలాగే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడటంతో ప్రజలపై పన్ను భారం మరింత తగ్గుతుందని ప్రధాని మోదీ తెలిపారు. జీఎస్టీ సంస్కరణల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జీఎస్టీలో ఇటీవలి నిర్మాణాత్మక సంస్కరణలు దేశ వృద్ధికి కొత్త రెక్కలు తొడిగాయని అభిప్రాయపడ్డారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశకు ఒక ముఖ్యమైన అడుగుగా 2017లో జీఎస్టీని అమలు చేశామని పేర్కొన్నారు. దీన్ని అమలు చేయడం ద్వారా ప్రభుత్వం పరోక్ష పన్ను విధానంలో సంస్కరణలను ప్రవేశపెట్టిందని గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత మళ్లీ ఈ ఏడాది సెప్టెంబర్లో జీఎస్టీ విధానంలో మరిన్ని సంస్కరణలు తీసుకొచ్చామన్నారు.

జీఎస్టీలో మార్పులు దేశాభివృద్ధిలో నిర్మాణాత్మక సంస్కరణలు అని ప్రధాని మోడీ అన్నారు. ఉత్తరప్రదేశ్లోని గౌతమ్ బుద్ధ నగర్లో ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగించారు. యూపీఏ హయాంలో ట్యాక్స్ మోత మోగిందని.. 2014 ముందు పన్నులతో ప్రజలకు నరకం చూపించారని ఆరోపించారు. ఎన్డీఏ హయాంలో ప్రజలపై పన్ను భారం తగ్గించామని చెప్పారు. యూపీఏ ఓ గేమ్ ఛేంజర్.. జీఎస్టీపై



కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. 2014కు ముందు యూపీఐ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి విపక్షాలు ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ ప్రజల ఆదాయం, పొదుపులను పెంచామని చెప్పుకొచ్చారు. ఇక్కడితో ఆగబోమని.. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూనే ఉంటామన్నారు. పన్నులు తగ్గిస్తూనే ఉంటామని.. జీఎస్టీ సంస్కరణల ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని హామీ ఇచ్చారు.

“మేము ఇక్కడితో ఆగబోవడం లేదు. ఆర్థిక వ్యవస్థ మరింత బలపడటంతో పన్ను భారం తగ్గుతూనే ఉంటుంది. దేశ ప్రజల ఆశీర్వాదాలతో జీఎస్టీలో సంస్కరణలు కొనసాగుతాయి. దేశం ఒక శక్తివంతమైన రక్షణ రంగాన్ని అభివృద్ధి చేస్తోంది. భారత్ స్వావలంబన సాధించాలి. పరిశోధన, ఆవిష్కరణలలో పెట్టుబడులను పెంచాలి. “ అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.




## త్వరలో మోడీ-ట్రంప్ భేటీ

అమెరికా వర్గాలు సంకేతాలు - ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు
రైతుల కోసం ఎంత భారమైనా భరిస్తామంటూ మోడీ ప్రకటన



న్యూఢిల్లీ : ప్రధాని మోడీ-అమెరికా అధ్యక్షుడు ట్రంప్ త్వరలో భేట ీకాబోతున్నట్లు సంకేతాలు వెలువ డుతు న్నాయి. సుంకాలు కారణంగా రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తాజా పరిణామాలను బట్టి చూస్తుంటే.. రెండు దేశాల మధ్య సంబంధాలు మరోసారి బలపడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు అమెరికా అధికారిక సంకేతాలు వెలువడ్డాయి. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఉన్న.. మోడీ-ట్రంప్ బలమైన సంబంధాన్ని కొనసాగిస్తున్నారని విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వీలైనంత త్వరలో ఇద్దరి మధ్య సమావేశం జరగబోతుందని చెప్పుకొచ్చారు. ఈ ఏడాది చివరిలోగానీ.. వచ్చే ఏడాది ప్రారంభంలోగానీ ఈ సమావేవం ఉంటుందని పేర్కొన్నారు. త్వరలో క్వాడ్ లీడర్స్ సమ్మిట్ జరగనుంది. ఈ సమ్మిట్ ఏడాది చివర్లోగానీ.. వచ్చే ఏడాది ప్రారంభంలో జరగొచ్చు. ప్రస్తుతం తేదీలపై చర్చలు జరుగుతున్నాయి. ఈ సమ్మిట్లో మోడీ-ట్రంప్ కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అన్ని సంక్రమంగా జరిగితే ఈ ఏడాదిలోనే భేటీ ఉండొచ్చు. ట్రంప్ సడన్గా భారత్పై సుంకాల భారం మోపారు. తొలుత భారత్పై 25 శాతం సుంకం వేశారు. అనంతరం మళ్లీ బాంబ్ పేల్చారు. రష్యాతో సంబంధాలు పెట్టుకున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో భారత్పై 50 శాతం సుంకం విధించినట్లైంది. అయితే రైతుల కోసం ఎంత భారమైనా భరిస్తామంటూ మోడీ ప్రకటించారు. ఈ పరిణామంతో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

## నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టం

జుబీన్ గార్గ్ మృతిపై అస్సాం సీఎం హెచ్చరిక



అస్సామీ గాయకుడు జుబీన్ గార్గ్ మరణంపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ సిట్ దర్యాప్తునకు ఆదేశించారు. ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కి సూచించినట్లు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ తెలిపారు. జుబీన్ గార్గ్ మృతికి కారణమైన వారి ని వదిలేది లేదని హెచ్చరించారు. దర్యాప్తు బృందానికి పూర్తి స్వేచ్ఛనిచ్చినట్లు పేర్కొ న్నారు. ఒకవేళ సిట్ విఫలమైతే మాత్రం సీబీఐకి అప్పగిస్తామని వెల్లడించారు. జుబీన్ గార్గ్ మరణం అందరి హృదయాలను కలిచి వేస్తుందని చెప్పారు. ఇదిలా ఉంటే డెత్ సర్టిఫికెట్పై అనుమానాలు ఉన్నాయంటూ గతంలోనే సీఐడీ అప్పగిం చనున్నట్లు చెప్పుకొచ్చారు.సింగపూర్లో జరిగే నార్త్ ఈస్ట్ ఫెస్టివల్కు జుబీన్ గార్గ్ వెళ్లారు. అయితే సెప్టెంబర్ 19న సముద్రంలో బోటింగ్ చేస్తున్నారు. అనంతరం లైఫ్ జాకెట్ ధరించి ఈత కొట్టేందుకు దూకారు. కానీ కొద్దిసేపటికే ఇబ్బందికి గురయ్యారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందికి గురయ్యారు. దీంతో అస్వస్థతకు గురయ్యారు. కానీ కొద్దిసేపటికే ఆయన మరణించినట్లు వార్త ప్రకటించారు. దీంతో అస్సామీయులు, అభిమానులు కన్నీటి సంద్రంలో మునిగిపోయారు. ఆయన మరణ వార్త తెలియగానే దు:ఖంలో ముగినిపోయారు. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, ప్రతిపక్ష నేత రాహుల్గాంధీ, బెం గాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంతాపం వ్యక్తం చేశారు. ఇక ఆయన భౌతికకాయం గౌహతికి చేరుకుంది. అక్కడ నుంచి ఆయన స్వగ్రామం వరకు.. దాదాపు 25 కి.మీ వరకు వేలాది మంది రోడ్లపైకి వచ్చి పూల వర్షం కురిపించారు. అలాగే అంత్యక్రియలకు కూడా భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. అంతగా జుబీన్ గార్గ్పై అస్సామీయులు ప్రేమను పెంచుకున్నారు. అయితే ఆయన మరణంపై అనుమానాలు రావడంతో అస్సాం ముఖ్యమంత్రి సిట్ దర్యాప్తునకు ఆదేశించారు.

## ఆయుధ పోటీలో ప్రపంచం

ఎవరు బతకాలో అవే నిర్ణయిస్తున్నాయ్
ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభలో మాట్లాడిన ఉక్రెయిన్ అధ్యక్షుడు
- రష్యాకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరిన జెలెన్స్కీ



మాస్కో : ప్రస్తుతం ప్రపంచం మానవ చరిత్రలోనే అత్యంత విధ్వంసకరమైన ఆయుధ పోటీలో ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కి అన్నారు. ఎవరు బతకాలో ఆయుధాలే నిర్ణయిస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు రష్యాకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరారు. వ్లాదిమిర్ పుతిన్ యూరప్లో తన యుద్ధాన్ని విస్తరించాలని కోరుకుంటున్నారని నొక్కి చెప్పారు. న్యూయార్క్లోని ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభలో జెలెన్స్కి మాట్లాడుతూ, ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ఐరాస సహా ఇతర బలహీనమైన అంతర్జాతీయ సంస్థలు ఉక్రెయిన్, గాజా, సూడాన్, ఇతర ప్రాంతాల్లో యుద్ధాలను ఆపలేకపోయాయి. ఎవరు బతికి ఉండాలో ఆయుధాలే నిర్ణయిస్తాయి. ఈ ప్రపంచంలో స్నేహితులు, ఆయుధాలు తప్ప ఎలాంటి భద్రతా హామీలు లేవు. ఉక్రెయిన్పై యుద్ధాన్ని రష్యా ఇంకా పొడిగిస్తూనే ఉంది. దానిని అంతర్జాతీయ సమాజం ఖండించాలి. పుతిన్ను ఇప్పుడు ఆపకపోతే ఈ యుద్ధం మరింత విస్తరిస్తుంది. రష్యా డ్రోన్లు యూరప్ అంతటా ఎగురుతున్నాయి' అని జెలెన్స్కీ తెలిపారు.

**'ఏఐతో కొత్త ముప్పు' :** రష్యా దాడి తర్వాత ఆయుధాలు, ముఖ్యంగా డ్రోన్లు మన రక్షణ సామర్థ్యాల కంటే వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని జెలెన్ స్కీ అన్నారు. 'ఇప్పుడు వేలాది మంది డ్రోన్లను వాడి చంపడంలో నైపుణ్యం పొందారు. తాజాగా యూరప్ విమానాశ్రయాలు డ్రోన్ల కారణంగా మూసివేయాల్సి వచ్చింది. అలాగే ఉత్తర కొరియా ఒక టాక్టికల్ డ్రోన్ పరీక్షించింది. దీని అర్థం పరిమిత వనరులున్న దేశాలు కూడా ప్రాణాంతక ఆయుధాలు తయారు చేయగలవు. ఈసారి ఆయుధ పోటీలో కృత్రిమ మేధస్సు కూడా భాగమైంది. ఇప్పటికే కంపెనీలు డ్రోన్లను కూల్చగలిగే డ్రోన్లు తయారు చేస్తున్నాయి. త్వరలో డ్రోన్లు డ్రోన్లను ఎదుర్కొంటాయి. మౌలిక వసతులపై దాడి చేస్తాయి. ప్రజలందరినీ స్వయంగా కూడా దాడి చేస్తాయి. కేవలం ఏఐ నియంత్రించే కొద్దిమంది తప్ప మానవ జోక్యం లేకుండా ఇది జరుగుతుంది. అణు ఆయుధాల వ్యాప్తిని అడ్డుకోవడం ఎంత అత్యవసరమో, ఏఐ వినియోగానికి అంతర్జాతీయ నియమాలు పెట్టడం కూడా అంతే ముఖ్యం' అని జెలెన్ స్కీ పేర్కొన్నారు.

**'తక్కువ ఖర్చుతోనే రష్యాను ఆపొచ్చు'** ప్రతి పోర్టు, విమానాశ్రయం, నౌకను డ్రోన్ల నుండి రక్షించడం కంటే, ఇప్పుడు రష్యాను ఆపడం తక్కువ ఖర్చుతో సాధ్యమవుతుంది జెలెన్ స్కీ అన్నారు. ఉక్రెయిన్ పౌరులను రక్షించడానికి మేం భూగర్భ పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మించాల్సి వచ్చింది. డ్రోన్లలో ఒక చిన్న అణు వార్హెడ్ పెట్టడం ఎవరు మొదట చేస్తారో అనుకోవడంకంటే రష్యాను ఇప్పుడే ఆపడం చవక. అంతకుమందు జెలెన్ స్కీ మాట్లాడుతూ, ఉక్రెయిన్కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ మద్దతును ప్రకటించారని తెలిపారు. అలాగే ఉక్రెయిన్ కోల్పోయిన భూభాగాన్ని తిరిగి పొందగలదని నమ్మకం వ్యక్తం చేశారు. ఇది ట్రంప్ గతంలో కీవ్ సడలింపులు ఇవ్వాలని సూచించిన వైఖరికి వ్యతిరేకంగా ఒక ముఖ్యమైన మార్పు అని అన్నారు.

# కాంగ్రెస్ 'మోస్ట్ బ్యాక్వర్డ్ జస్టిస్ మేనిఫెస్టో'

- బీహార్ ఎన్నికలలో వెనుకబడిన వర్గాల కోసం ప్రత్యేకం
- బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ రాహుల్ గాంధీ కీలక ప్రకటన
- 'బీజేపీ అబద్ధాలు చెబుతోంది. దారి మళ్లించే కుట్రలు చేస్తోందని ఆరోపణలు

పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మోస్ట్ బ్యాక్వర్డ్ జస్టిస్ మేనిఫెస్టో విడుదల చేశారు. వెనుకబడిన వర్గాలను బలోపేతం చేయడం, వారి భాగస్వామ్యాన్ని పెంచడమే దీని ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు.'బీజేపీ అబద్ధాలు చెబుతోంది. దారి మళ్లించే కుట్రలు చేస్తోంది. కాంగ్రెస్ మాత్రం వెనుకబడిన, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు పూర్తి హక్కులు కల్పించడంలో కట్టుబడి ఉంది. బిహార్లో వెనుకబడిన వర్గాలను బలోపేతం చేసి, వారి భాగస్వామ్యాన్ని పెంచడానికి మేం ఈ మేనిఫెస్టో తీసుకొస్తున్నాం. ఈ వర్గాల ప్రగతికి విద్యే అత్యుత్తమ మార్గం. అందుకే విద్యా రంగంలో వారికి మరింత అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నాం' అని రాహుల్ గాంధీ రాసుకొచ్చారు.

**ప్రైవేటు విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు : రాహుల్ గాంధీ**

ఇకపై ప్రైవేటు కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేస్తామని రాహుల్ గాంధీ తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో రిజర్వ్ చేసిన సీట్లలో సగం ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ/ఈబీసీ పిల్లలకు కేటాయిస్తాం. నియామకాలలో జరిగే అన్యాయ పద్ధతులను రద్దు చేస్తాం ఇది కేవలం విద్య గురించే కాదు. వెనుకబడిన వర్గాల సమానత్వం, గౌరవం కోసం పోరాటం. ఇదే నిజమైన సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి హామీ' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, అతి వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం 10 తీర్మానాలు చదివి వినిపించారు. తమ కూటమి అధికారంలోకి వస్తే తప్పకుండా ఈ హామీలను నెరవేరుస్తామని చెప్పారు. నీతీశ్ కుమార్ ప్రభుత్వం కొన్ని సంవత్సరాల క్రితం నిర్వహించిన కులగణన ప్రకారం, బిహార్ జనాభాలో 36శాతం మంది ఈబీసీలు ఉన్నారని అన్నారు. స్థానిక సంస్థలు, పంచాయతీల్లో ఈబీసీల రిజర్వేషన్లు 20శాతం నుంచి 30 శాతానికి పెంపు. %ాజ, ాు, ాదీజ, జుదీజ%లకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో (?25 కోట్లు వరకు) 50 శాతం వాటా. ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రవేశాలకు హక్కు. భూమిలేని కుటుంబాలకు పట్టణాల్లో 3 డెసిమల్, గ్రామీణ ప్రాంతాల్లో 5 డెసిమల్ భూమి కేటాయింపు' అని రాహుల్ గాంధీ తెలిపారు.

బిహార్లో తమ కూటమి అధికారంలోకి వస్తే వారి సమాజంపై జరిగే దాడులకు వ్యతిరేకంగా కొత్త చట్టం తెస్తామని చెప్పారు. స్థానిక సంస్థల్లో అధిక రిజర్వేషన్లు, విద్య, గృహనిర్మాణం, ప్రభుత్వ కాంట్రాక్టులలో ప్రత్యేక ప్రయోజనాలు వంటి చర్యలను హామీ ఇచ్చిందని అన్నారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు.

ఇటీవల ఓట్ల చోరీ అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ భారత ఎన్నికల సంఘంపై దాడిని మరింత పెంచారు. ఈసీని ఎన్నికల కాపలాదారునిగా అభివర్ణించారు. తెల్లవారుజామున నిద్రలేచి ఓట్లచోరీకి పాల్పడుతున్నారని, దొంగలను రక్షిస్తుందని ఆరోపించారు. ఓట్లను చోరీకి పాల్పడుతున్న వారు తెల్లవారుజామున 4గంటలకు నిద్రలేచి, 36సెకండ్లలో ఇద్దరు ఓటర్లను తొలగించిన



తర్వాత మళ్లీ నిద్రకు ఉపక్రమిస్తున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. వారిని ఓ క్రమపద్ధతిలో సీఈసీ జ్ఞానేశ్కుమార్ కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికలసంఘం ఓట్లచోరీకి పాల్పడినవారిని కాపాడటం ఆపాలని, ఓట్లచోరీపై దర్యాప్తు చేస్తున్న కర్ణాటక సీఐడీ కోరిన సమాచారాన్ని వారంలోపు అందించాలని శు క్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్గాంధీ డిమాండ్ చేశారు.

# యూఎన్లో కుట్ర జరిగింది

- కారకుల అరెస్ట్ కు ట్రంప్ ఆదేశాలు



వాషింగ్టన్ః ట్రంప్.. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు. ఈ హోదాలో చాలా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు. పక్కా నిఘా. ఎటువంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు ఉంటాయి. అలాంటి భద్రత కలిగిన ట్రంప్కు ఐక్యరాజ్యసమితిలో మాత్రం చేదు అనుభవాలు ఎదురయ్యాయి. సెప్టెంబర్ 23 నుంచి ఐక్యరాజ్యసమితి శిఖరాగ్ర సమావేవాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలుకు హాజరయ్యేందుకు ప్రథమ మహిళ మెలానియాతో కలిసి ట్రంప్ న్యూయార్క్లోని యూఎన్ కార్యాలయానికి వచ్చారు. పైకి వెళ్లేందుకు మెలానియా, ట్రంప్ ఎస్కలేటర్ ఎక్కారు. ఇద్దరూ ఎక్కగానే సడన్గాఎస్కలేటర్ ఆగిపోయింది. దీంతో ఇద్దరూ కూడా అవాక్కయ్యారు. ఒకింత షాక్కు గురయ్యారు. దీంతో చేసేదేమీలేక మెలానియా మెట్లు ఎక్కి వెళ్లిపోయారు. మెలానియా వెంట ట్రంప్ కూడా మెట్లు ఎక్కేసి వెళ్లిపోయారు. దీన్ని ఘోర అవమానంగా ట్రంప్ భావించారు. ఎస్కలేటర్ ఎందుకు ఆగిందంటూ చేతి సైగలు చేశారు.ఇదేదో పొరపాటున జరిగిందని సర్దుకుంటే.. అనంతరం ట్రంప్ ప్రసంగిస్తున్న సమయంలో టెలిప్రాంప్టర్ కూడా పని చేయలేదు. ఇదిలా ఉండగా మాట్లాడుతున్న సమయంలో పూర్తిగా శబ్దం కూడా ఆగిపోయింది. ఇలా ఒకదాని వెంట ఒకటి ఉద్దేశపూర్వకంగా జరగడంతో దీని వెనుక కుట్ర దాగి ఉందని వైట్హౌస్ భావించింది. వెంటనే విచారణకు ఆదేశించింది.

అయితే తాజాగా ఈ మూడు పరిణామాలపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యూఎన్లో జరిగిన చర్యలు చాలా దుర్మార్గపు సంఘటనలుగా పేర్కొన్నారు. ఈ మూడు సంఘటనలు తనకు వ్యతిరేకంగా జరిగిన కుట్రలుగా ట్రంప్ తెలిపారు. ఈ మూడు పరిణామాలు కారణంగా నిరాశలో ఉన్నట్లు చెప్పారు. యూఎన్లో పరిణామాలను సీక్రెట్ సర్వీస్ పరిశీలిస్తుందని వెల్లడించారు. కుట్రకు పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయాలని ట్రంప్ ట్రూత్ సోషల్లో ట్రంప్ పేర్కొన్నారు. తాను మాట్లాడుతుండగా ఐక్యరాజ్యసమితిలో శబ్దం ఆగిపోయిందని, ఇయర్పీస్లో తాను మాట్లాడే మాటలు వినబడలేదని.. ఇదే విషయాన్ని తన భార్య మెలానియా చెప్పిందని.. తాను చెప్పేది ఆమె వినలేనని చెప్పిందని ట్రంప్ గుర్తుచేశారు. ఇది ఏ మాత్రం యాదృచ్ఛికం కాదని.. ఈ మూడు సంఘటనలు ఉద్దేశపూర్వకంగానే జరిగాయని.. ఈ విషయంపై దర్యాప్తు కోరుతున్నట్లు తెలిపారు. ఎస్కలేటర్ నిలిపివేతకు సంబంధించిన భద్రతా టేపులను భద్రపరచాలని ఐక్యరాజ్యసమితికి ఆదేశించారు. సీక్రెట్ సర్వీస్ పరిశీలిస్తుందని చెప్పారు.

అయితే ఈ మధ్య ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో లిఫ్టు, ఎస్కలేటర్లు సరిగ్గా పని చేయడం లేదని తెలుస్తోంది. దీనికి నిధుల కొరతే కారణంగా తెలుస్తోంది. యూఎన్కు అత్యధికంగా అమెరికానే నిధులు కేటాయిస్తుంది. కానీ ఈ మధ్య ట్రంప్ ప్రభుత్వం సరిగ్గా నిధులు కేటాయించడం లేదని సమాచారం. దీంతోనే ఈ పరిస్థితులు తలెత్తినట్లుగా తెలుస్తోంది. అయితే యూఎన్ ఇబ్బందులు ట్రంప్కు తెలియజేసేందుకు సిబ్బంది ఈ మాదిరిగా చేసి ఉండొచ్చేమో!

## తేజస్ మార్క్-2కు అమెరికా ఇంజిన్లు లేనట్లేనా..?



న్యూఢిల్లీ : భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన ఫైటర్ జెట్ తేజస్ మార్క్-2కు అమెరికా తయారీ జీఈ ఎఫ్-414 ఇంజిన్లను అమర్చకపోవచ్చన్న ప్రచారం జోరందుకొంది. అగ్రరాజ్యం నుంచి సరఫరాలు మందగించిన నేపథ్యంలో ఫ్రాన్స్కు చెందిన శాఫ్రాన్ ఎస్ఏతో కలిసి భారత్లో ఇంజిన్ను అభివృద్ధి చేయడంపై చర్చలు జోరందుకొన్నట్లు బ్లూమ్బెర్గ్ కథనంలో పేర్కొంది. అయితే భారత్ ఆ కంపెనీ నుంచి ఇంజిన్లను నేరుగా కొనుగోలు చేస్తుందా..? లేదా సంయుక్తంగా అభివృద్ధి చేస్తుందా అనే దానిపై స్పష్టత రాలేదని భారత్కు చెందిన అధికారులు వెల్లడించినట్లు సదరు పత్రిక పేర్కొంది. భారత్కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్కు ఆధునిక వెర్షన్ మార్క్-2. వాస్తవానికి ఫైటర్ జెట్కు ఇంజిన్ కోసం బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం జరిగింది. దీని ప్రకారం జీఈ-414 రకం ఇంజిన్లను భారత్లోనే సంయుక్తంగా తయారు చేసేలా సంతకాలు జరిగాయి. కానీ, ఇటీవల ఇరు దేశాల మధ్య అభిప్రాయభేదాలు తీవ్రం అయ్యాయి. దీంతో ఇంజిన్ల తయారీపై చర్చలు మందగించాయి. వాయుసేనలో రిటైర్మెంట్కు దగ్గరపడిన జాగ్వర్, మిరాజ్-2000 ఫైటర్జెట్లను 200 తేజస్లతో భర్తీ చేయాలన్నది ప్రణాళిక. పాక్తో సైనిక ఘర్షణ తర్వాత వేగంగా తన రక్షణ సామర్థ్యాలను పెంచుకోవడంపై భారత్ కసరత్తు చేస్తోంది. బ్లూమ్బెర్గ్ కథనంపై భారత రక్షణ శాఖ స్పందించలేదు.

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందంటూ భారత్పై ట్రంప్ ర్కారు 25శాతం అదనపు టారిఫ్లను విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత చాబహార్ పోర్టుకు ఇచ్చిన మినహాయింపులను తొలగించింది. హెచ్-1బీ వీసాల ఫీజును పెంచింది. తాజాగా విమాన ఇంజిన్ల డీల్పై నీలి నీడలు కమ్ముకొన్నాయి.



"ఒక సంస్కృతిని నాశనం చేయడానికి మీరు పుస్తకాలను కాల్చాల్సిన అవసరం లేదు. ప్రజలు వాటిని చదవడం మానేయండి."
-రే బ్రాడ్‌బరీ



"మనం ఎలా నటిస్తామో అలాగే ఉంటాము, కాబట్టి మనం ఎలా నటిస్తామో జాగ్రత్తగా ఉండాలి."
-కర్ట్ వోన్నెగట్



"ఆత్మలో ఉండి - పదాలు లేకుండా రాగాలను పాడే - ఈకలు ఉన్న వస్తువు ఆశ."
-ఎమిలీ డికిన్సన్

# మా పార్టీకి ప్రతిపక్ష హెూదా ఇవ్వండి..!

● హైకోర్టును ఆశ్రయించిన జగన్

● స్పీకర్ నిర్ణయంపై న్యాయ పోరాటానికి సిద్ధమైన వైసీపీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకే పరిమితమైన వైయస్ జగన్మోహన్ రెడ్డి తనకు ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వాలంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. స్పీకర్ నిర్ణయం పై గట్టిగా న్యాయపోరాటం చేయాలని జగన్ నిర్ణయించుకున్నట్టు తెలిసింది. దీనిపై ఇప్పటికే అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున జగన్ విమర్శలకు కూడా చేశారు. నిబంధనల ప్రకారం ప్రతిపక్ష హెూదా దక్కించుకోవడానికి అవసరమైన ఎమ్మెల్యేల సంఖ్య వైకాపాకు లేదని శాసనసభ స్పీకర్, కూటమి నేతలు చెబుతున్నారు. ప్రతిపక్ష హెూదా ఇస్తేనే తాను అసెంబ్లీ సమావేశాలకు వస్తానని జగన్ తరచూ అంటున్నారు. దీని ఆధారంగా చేసుకుని ఆరు నూరైనా ప్రభుత్వం దిగి రావాల్సిందేనని జగన్ పట్టుబడుతున్నారు. శాసనసభలో అధికార, ప్రతిపక్ష అనే రెండు పార్టీలు మాత్రమే ఉంటాయి. అలాంటి ప్రతిపక్ష హెూదాను వైకాపాకే ఉంటుందని జగన్ బలంగా చెబుతున్నారు. కనుక వైసీపీకి విపక్ష హెూదా ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం. తనను ప్రతిపక్ష నేతగా గుర్తించేందుకు నిరాకరిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ ఏడాది ఫిబ్రవరి 5న ఇచ్చిన రూలింగ్ చట్ట విరుద్ధమైందని జగన్ అంటున్నారు. తాను కోరే ప్రతిపక్ష హెూదా తమ పార్టీకి ప్రకటించాలని జగన్ తన పిటిషన్ లో కోరినట్లు చెబుతున్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఇచ్చిన రూలింగ్ ఆంధ్రప్రదేశ్ పేమెంట్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్స్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేష్ చట్టంలోని సెక్షన్ –12 బి.కి విరుద్ధంగా పరిగణించాలని జగన్ హైకోర్టును ఇటీవల.వేడుకున్నారు. ప్రతిపక్ష హెూదా ఇచ్చేలా ఏపీ శాసనసభ వ్యవహారాల కార్యదర్శి, అసెంబ్లీ స్పీకర్ కార్యదర్శిని ఆదేశించాలని ఆయన విన్నవించారు. ఇందులో శాసనసభ కార్యదర్శి, న్యాయశాఖ ముఖ్యకార్యదర్శి, స్పీకర్ కార్యదర్శి, వ్యక్తిగత హెూదాలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ను ప్రతివాదులుగా చేర్చారు. ఈ మేరకు వారిద్దరికీ నోటీసులు కూడా ఇచ్చారు. గతంలోనే మాజీ సీఎం జగన్ తనను ప్రతిపక్ష నేతగా గుర్తించేలా ఆదేశించాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. జులైలో జగన్ కోర్టును ఆశ్రయించగా, ఆ తర్వాత జగన్ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూలింగ్ ఇచ్చారు. ఇప్పుడు స్పీకర్ రూలింగ్ రద్దు చేసి తనను ప్రతిపక్ష నేతగా గుర్తించాలంటూ రెండు రోజుల క్రితం.కోర్టులో మరో పిటిషన్ దాఖలు చేయడం ద్వారా ప్రభుత్వంపై న్యాయపోరాటం ద్వారా ఒత్తిడి పెంచేలా జగన్ వ్యవహరిస్తున్నారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. కాగా, జగన్ వేసిన పిటిషన్ లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు వైఖరిని తప్పుపడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ప్రతిపక్ష నేత హెూదా ఇమ్మని తమ పార్టీ అడగడాన్ని అసమంజసమైన కోరికగా స్పీకర్ పేర్కొన్నారని, అందులో భాషను పరిశీలిస్తే తనకు ప్రతిపక్షనేతగా గుర్తించకూడదని ముందే నిర్ణయించుకున్నట్లు అర్థం అవుతోందని



ఆరోపించారు. న్యాయ నిష్పాక్షికత, పార్లమెంటరీ బాధ్యత, సమర్థ ప్రతిపక్షమనే మూల సూత్రాన్ని స్పీకర్ విస్మరించారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పేమెంట్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్స్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేష్ చట్టంలోని సెక్షన్ – 12 బి.లో ప్రతిపక్ష నేతను నిర్వచించారని, దీని ప్రకారం ఆ హెూదా పొందేందుకు తాను అర్హుడినని జగన్ తనకు తానుగా అన్యాయం చేసిన చెప్పుకుంటున్నాడు. కాగా, ఈ వాజ్యంపై వాదనలు జరిగిన, తర్వాత కోర్టు నిర్ణయం వెలువడనుంది. దీంతో కోర్టు నిర్ణయంపై ఉత్కంఠ కొనసాగుతోంది. అయితే వైకాపా నేత మాత్రం తనకు ప్రతిపక్ష హెూదా ఇవ్వాల్సిందే నంటూ పట్టుబడుతున్నారు. ఏది ఏమవుతుందో న్యాయస్థానం తెలియనుంది.

## శ్రీవారి చిన్నశేష వాహన సేవాలో ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు



తిరుమల, మేజర్ న్యూస్ సెప్టెంబరు 25 :తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం చిన్నశేష వాహన సేవలో మలయప్ప స్వామి విహరించుచుండగా 18 కళాబృందాలు 430 మంది కళాకారులు తమ కళా విన్యాసాలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించి ఆహుతులను అబ్బురపరిచారు. ఆంధ్రప్రదేశ్తో పాటు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర అస్సాం, కేరళ, త్రిపుర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ మరియు పాండిచ్చేరి మొత్తం 10 రాష్ట్రాల నుండి వచ్చిన వివిధ కళా బృందాలు వీక్షకులను భక్త్యావేశాన్ని కలిగించాయి. విశాఖపట్టణానికి చెందిన సునీత బృందం ప్రదర్శించిన గోవింద గానం నృత్యం కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి వైభవాన్ని చాటినది. తెలంగాణకు చెందిన గౌరవి రెడ్డి బృందం ప్రదర్శించిన కుంభ మయూర నృత్యం నెమళ్లు సంచరించినట్లుగా అనిపించినది. మహారాష్ట్రకు చెందిన తరుణ శేఖర్ బృందం ప్రదర్శించిన మహారాష్ట్ర జానపద నృత్యం మెరుపు వేగంతో ఔరా! అనిపించాయి. కర్ణాటకకు చెందిన డాక్టర్ దర్శిని మంజునాథ్ బృందం ప్రదర్శించిన శ్రీకృష్ణ లీలా తరంగిణి నృత్యరూపకం భాగవతంలోని అనేక ఘట్టాలను గుర్తుకు తెచ్చినది. మండపేటకు చెందిన వీరవేణి బృందం ప్రదర్శించిన కోలాటం, కడప జిల్లాకు చెందిన సి. బాబు బృందం చేసిన డ్రమ్ము లయ విన్యాసాలు, విశాఖపట్నానికి చెందిన ఎం. లక్ష్మి బృందం ప్రదర్శించిన శ్రీకృష్ణ రసలీల రూపకం బృందావనం మధుర ప్రదేశాలలో శ్రీకృష్ణుడు గోపికలతో క్రీడించిన రాసకేలిని గుర్తుకు తెచ్చినది. కేరళకు చెందిన అభిషేక్ బృందం ప్రదర్శించిన కథకళి నృత్యం, పాండిచ్చేరికి చెందిన కె.తిరుముగన్ ప్రదర్శించిన కరగట్టం నృత్యం, శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల నుండి డాక్టర్ ఉషారాణి ప్రదర్శించిన దేవేరుల చిన్నవాహన సేవ, మహారాష్ట్రకు చెందిన రాహుల్ హల్దే బృందం ప్రదర్శించిన హెూలీ నృత్యం, సి.హెచ్. అజయ్ బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం, గూడూరుకు చెందిన శైలజా కుమారి బృందం ప్రదర్శించిన భక్త ప్రహ్లాద రూపకం భాగవతంలోని ప్రసాద చరిత్రను కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. అస్సాంకు చెందిన జోయ్ దేవ్ దేకా బృందం ప్రదర్శించిన బోర్తాల్ నృత్యం అస్సామీ ప్రజల సంస్కృతి వైభవాన్ని చాటినది. పశ్చిమబెంగాల్ కు చెందిన ప్రసూన్ బెనర్జీ బృందం ప్రదర్శించిన జుహ్మార్ నృత్యం ఆ రాష్ట్ర సంస్కృతిని కనుల ముందు సాక్షాత్కరింపచేసినది. త్రిపురకు చెందిన రాజు మోగ్ బృందం ప్రదర్శించిన సన్లైన్ గొడుగు నృత్యం నర్తకులు జంటలుగా గొడుగులతో కలిపి ఒకరినొకరు కలిసి చేస్తున్న నాట్యం ఈ కళ త్రిపుర సంస్కృతిని ప్రతిబింబించినది.తూర్పు గోదావరి జిల్లా, తణుకుకు చెందిన పి.హారిక బృందం, తిరుమలకు చెందిన కె.శ్రీనివాసులు కోలాట నృత్యాలతో భక్తులను తన్మయ పరచారు.



## చిన్నశేష వాహనంపై గురువాయూరు శ్రీకృష్ణుడి అలంకారంలో

శ్రీ మలయప్ప దర్శనం



తిరుమల, మేజర్ న్యూస్ సెప్టెంబరు 25 : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన గురువారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఐదు తలల చిన్నశేష వాహనంపై గురువాయూరు శ్రీకృష్ణుడి అలంకారంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఏనుగులు, అశ్వాలు ముందు కదులుతుండగా భక్తుల కోలాటాలు, మంగళ వాయిద్యాలు, ఇతర కళాప్రదర్శనల నడుమ వాహనసేవ అత్యంత రమణీయంగా జరిగింది.

**చిన్నశేష వాహనం – కుటుంబ శ్రేయస్సు :** చిన్నశేషుడిని వాసుకి(నాగలోకానికి రాజు)గా భావిస్తారు. శ్రీ వైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని సందర్శిస్తే భక్తులకు కుటుంబ శ్రేయస్సుతోపాటు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హంస వాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించనున్నారు. వాహనసేవలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు, సివిఎస్వో మురళికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో మున్సిపల్ శాఖ 5 బిల్లులు

ప్రవేశపెట్టిన మంత్రి నారాయణ



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 25 : రాష్ట్ర అసెంబ్లీలో మున్సిపల్ శాఖకు సంబంధించిన ఐదు ప్రధాన బిల్లులను రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గురువారం ప్రవేశపెట్టారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాల సవరణ 1, సవరణ 2, సవరణ 3, సవరణ 4 కు సంబంధించి బిల్లులను వేరువేరుగా ఆయన ప్రవేశపెట్టారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం సవరణ బిల్లు 2025ను సభలో ఆయన ప్రవేశపెట్టారు. మొత్తం 5 బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపారు.

బిల్లుల వివరాలు.

1.నాలా చట్టం రద్దుతో మున్సిపాల్టీలు అదనపు అభివృద్ధి చార్జీలు వసూలకు సంబంధించి చట్ట సవరణకు ఆమోదం.

2.బహుళ అంతస్తుల భవనాల ఎత్తును 18 మీటర్లకు బదులు 24 మీటర్లకు మారుస్తూ చట్ట సవరణకు ఆమోదం.

3.నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించేలా చట్ట సవరణకు ఆమోదం.

4.ఏపీలో పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఓటర్ గా నమోదు చేసుకునేందుకు గతంలో ఉన్న జనవరి 1వ తేదీ గడువుకు బదులు ఇకపై ఏప్రిల్ 1,జూలై1,అక్టోబర్ 1 గా మారుస్తూ చట్ట సవరణ బిల్లు.ఈ బిల్లుకు ఆమోదం.

5.వైఎస్సార్ తాడిగడప మున్సిపాల్టీ పేరును తాడిగడప మున్సిపాల్టీగా మారుస్తూ చట్ట సవరణకు ఆమోదం తెలిపిందని ఆయన వెల్లడించారు.

# సిసియస్ ఆఫీసు తరలింపు విరమించుకోవాలి

● డెలిగేట్లను నాలుగుకు కుదించే ఆలోచన సరికాదు ● సిసియస్‌కు చెల్లించాల్సిన రూ:62 కోట్లు వడ్డీతో సహా చెల్లించాలి

● అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం ● ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు దామోదరరావు హెచ్చరిక

విజయవాడ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర విభజన సందర్భంగా విజయవాడలో గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే ఆర్టీసిహౌస్ ను నిర్మించారు.ఈ ఆర్టీసి హౌస్ లోనే ఆర్టిసి ఉద్యోగుల ఆర్థిక అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న ఏపియస్ ఆర్టీసి క్రెడిట్ కో–ఆపరేటివ్ సొసైటీ (సిసియస్) ఆఫీసును సొసైటీకి ఒక్కరూపాయి రెంటుగాని ఏమి లేకుండానే అన్నిసౌకర్యాలు కల్పిస్తు అప్పుడు 2016 లో పాలకమండలిగా ఉన్న ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ విజ్ఞప్తి మేరకు అప్పటి ఆర్టీసి యం.డి సిసియస్ ఆఫీసును ఆర్టీసిహౌస్ లో పెట్టుకొనేందుకు అనుమతించారు. అయితే ప్రస్తుతం ఉన్న ఆర్టీసి యం.డి గారు కూడా సిసియస్ ఆఫీసును ఆర్టీసి హౌస్ నుండి ఖాళీచేయమని ఎటువండి డిమాండ్ చేయకుండానే ప్రస్తుతం నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆద్వర్యంలో గత నాలుగేళ్ల క్రితం ఏర్పడ్డ సిసియస్ పాలకమండలి సబ్యులు వారి సౌకర్యాలు కల్పించుకోవడం కోసం, ఆర్టీసి హౌస్ కు 8 కిలోమిటర్ల దూరంలో ఒక ప్రైవేటు అపార్టుమెంటులో సుమారు నాలుగుకోట్లు రూపాయలు ఖర్చుచేసి కొనడమే కాకుండా బలవంతంగా ఆఫీసును తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు.ఇదే జరిగితే సర్వీసులో ఉన్న 45 వేలమంది, రిటైర్ అయిన సుమారు 40 వేల మంది మొత్తం 85 వేల ఆర్టీసి సిబ్బంది చాలా ఇబ్బందులు పడతారు. కావున ఆర్టీసి హౌస్ లోనే సిసియస్ కార్యాలయం ఉండేలా పాలకమండలి నిర్ణయం చేయకపోతే అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఎటువంటి ఆందోళనకు అయినా సిద్దంగా ఉండాలని ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు హెచ్చరించారు. గురువారం విజయవాడలో జరుగుతున్న సిసియస్ జెనరల్ బాడీ సమావేశానికి వచ్చిన ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ సిసియస్ డెలిగేట్లతో విజయవాడ బస్సుస్టాండులో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గోన్న పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ సిసియస్ వైస్ చైర్మన్ జి.నాగేంద్రప్రసాద్ కి పై డిమాండ్లతో కూడిన లేఖలను ఇ.యు సిసియస్ ప్రతినిధుల బృందంద్వారా సత్కరించి లేఖ అందించారు అంతే కాకుండా ఇ.యు సభ్యులు ఎక్కువగా ఉన్నారన్న నెపంతో రాష్ట్రంలో ఉన్న నాలుగు నాన్ ఆపరేషన్ రీజియన్లో ఉన్న 13 మంది డెలిగేట్ల సంఖ్యను నాలుగు డెలిగేట్లకు కుదించాలని పంపించిన ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని దామోదరరావు డిమాండ్ చేసారు.

అంతేకాకుండా 2022 సెప్టెంబర్ నెలలో జీతంలో రికవరీ అయిన సిసియస్ డబ్బులు ప్రభుత్వం నుండి రూ: 62 కోట్లు రావల్సి ఉంది ఆ డబ్బులకు ఇంతవరకు సూమారు రూ:18 కోట్లువరకు వడి సోసైటీ నష్టపోయినందున మొత్తం రూ: 80 కోట్లు ప్రభుత్వం నుండి రాబట్టేలా సిసియస్ చైర్మన్ కృషిచేయాలని విజ్ఞప్తీ చేసారు.అయితే గత ప్రభుత్వ హాయం నుండి ఇన్నాళ్లు ప్రభుత్వం వద్ద ఈడబ్బులు ఉండి పోవడానికీ సిసియస్ పాలకమండలి సబ్యుల అసమర్థతేనని ఇ.యు నాయకులు దామోదరరావు ఆరోపించారు. ఈ సమావేశంలో ఇ.యు రాష్ట్రనాయకులు సి.నబీరసూల్,యస్.కె.మోహిద్దిన్,చక్రవర్తి,యస్.పి.బాబు, జి.యస్.నారాయణ,జోనల్ కార్యదర్శి వై.శ్రీనివాసరావు తో పాటు సిసియస్ మాజీ యం.సి మెంబర్లు,ఇ.యు రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన సిసియస్ డెలిగేట్లు పాల్గొన్నారు.




## అమ్మవారికి శ్రీశైలం, అన్నవరం దేవస్థానాల తరపున పట్టు వస్త్రాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి దసరా నవరాత్రులలో నాలుగవ రోజు కాత్యాయనీ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారికి శ్రీశైలం, అన్నవరం దేవస్థానాల నుంచి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ వేదపండితులతో కలసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం తరపున ఆలయ ఈవో వి. సుబ్బారావు, ఏఈవో భాస్కర్, అర్చక స్వాములతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.శ్రీశైలం, అన్నవరం దేవస్థానాల కార్యనిర్వహణాధికారులకు దుర్గగుడి ఈవో శీనా నాయక్ అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు..

# జీఎస్టీపై ధూం ..ధాం

● నెల రోజులపాటు ప్రచార కార్యక్రమం ● ప్రజలకు అవగాహన కలిగించేందుకు కార్యక్రమాల రూపకల్పన

● జిల్లా, మండల, గ్రామస్థాయికి ప్రచారం ● ప్రభుత్వ సీఎస్ విజయానంద్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెల రోజుల పాటు అనగా దసరా నుండి దీపావళి వరకూ ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు.జిఎస్టి 2.0 ప్రయోజనాలపై కార్యదర్శులకు అవగాహన కల్పించేందుకు గురువారం రాష్ట్ర సచివాలయంలో సెన్సిటైజేషన్ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్టే ఈనెల 22 నుండి అమలులోకి వచ్చిన జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు దసరా నుండి దీపావళి వరకు నెలరోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.కావున వివిధ శాఖల కార్యదర్శులు,శాఖాధిపతులు వారి వారి శాఖలకు సంబంధించి క్షేత్రస్థాయి వరకూ ఈకార్యక్రమాన్ని తీసుకువెళ్ళి విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇందుకు సంబంధించి శుక్రవారం జిల్లా కలక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని సిఎస్ పేర్కొన్నారు.జిఎస్టి 2.0 వల్ల రాష్ట్రానికి 8 వేల కోట్ల రూ.లు నష్టం వాటిల్లుతున్నప్పటికీ ప్రజలకు ఆమేరకు లబ్ది చేకూరుతున్న నేపధ్యంలో ప్రభుత్వం దీనిని స్వాగతించడం జరిగిందని జిఎస్టీ విజయానంద్ వెల్లడించారు.జిఎస్టి 2.0 ద్వారా ఏవిధంగా లబ్ది కలుగుతుందనే దానిపై ప్రజలకు విస్తృతంగా తెలియజేసి వారిలో పూర్తి అవగాహన కల్పించేందుకు నెలరోజుల పాటు అనగా దీపావళి ముందు రోజైన అక్టోబరు 19వ తేదీ వరకూ ఈప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సిఎస్ తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలు,పట్టణాలు,మండల,అసెంబ్లీ నియోజకవర్గ,జిల్లా కేంద్రాల్లో వివిధ అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఇందుకు సంబంధించి గురువారం జిఓను జారీ చేయడం జరుగుతుందని సిఎస్ విజయానంద్ చెప్పారు.రాష్ట్ర చీఫ్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ బాబు ఎ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ జిఎస్టి 2.0పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నెలరోజుల ప్రచార కార్యక్రమం వివరాలను తెలియజేశారు.ఈనెల 25 నుండి 29 వరకూ ఇంటింటికీ జిఎస్టి ఫలాలు పేరిట ప్రచార కార్యక్రమంలో భాగంగా సామాన్య ప్రజలకు గృహ,నిత్యావసర వస్తువులు,ఆహారం,మందులు, విద్యా,స్టేషనరీ, బట్టలు,క్రీడా వస్తువులు,మహిళలు,పిల్లలు,రవాణా అంశాలకు సంబంధించి జిఎస్టి తగ్గింపు వల్ల కలిగే లబ్దిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 6 వరకూ వ్యవసాయం మరియు ఇతర వృత్తుల వారికి అనగా వ్యవసాయ,ఉద్యానవన,ఉపాధిహామీ కూలీలు,మత్స్యకారులు,ఆక్వా రైతులు,ట్రేడింగ్ ఎంఎస్ఎంఇలు,నేత,హస్త కళాకారులు,పేపరు మరియు ఫ్యాకేజింగ్,సెలూన్లు, స్పా,యోగా కేంద్రాలు,జిమ్,టైక్స్ టైల్స్ రంగాల్లో పనిచేసే వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.అక్టోబరు 7నుండి 13 వరకూ మానవ వనరుల అభివృద్ధి మరియు డిజిటల్ సాంకేతికకు సంబంధించి విద్య,జీవితబీమా మరియు ఆరోగ్య బీమా,ఎలక్ట్రానిక్స్, ఎంట్రప్రెన్యూర్ షిప్పు,ఇ–కామార్స్ అండ్ గిగ్ ఎకానమీ కి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.అక్టోబరు 14 నుండి 18 వరకూ వికాస్ విస్వాస్ –నమ్మకమైన అభివృద్ధికి సంబంధించి బిల్డింగ్,డెవలపర్స్ మరియు కనస్ట్రక్షన్ మెటీరియల్, టూరిజం మరియు హాస్పిటాలిటీ,టాన్సుపోర్టు మరియు లాజిస్టిక్స్,బొమ్మలు,స్పోర్టు గూడ్స్, రెన్యువల్ ఎనర్జీ,ఆటోమొబైల్ మరియు మాన్యూఫ్యాక్చరింగ్ రంగాల్లో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరగుతుందన్నారు.దీపావళి పర్వదినానికి ముందు రోజైన అక్టోబరు 19వ తేదీన నెలరోజుల కార్యక్రమం ముగింపు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని బాబు ఎ వివరించారు.

## మెగా డీఎస్సీ -ఉపాధ్యాయులకు పవన్ శుభాకాంక్షలు

● యువతకు ఇచ్చిన మాటకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ● ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేసిన హామీని నెరవేర్చారు. ● మంత్రి లోకేష్ ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించారు. ● ఉపాధ్యాయులంతా బాధ్యతగా విధులు నిర్వహించాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఉపాధ్యాయ ఉద్యోగార్థులు ఎన్నో ఏళ్ళు డీఎస్సీ కోసం నిరీక్షించారు. ఏక కాలంలో 15,941 మంది ఉపాధ్యాయులను నియమించిన ఈ శుభ సమయం రాష్ట్ర విద్యారంగంలో చిరస్థాయిగా మిగిలిపోతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ అన్నారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన మాటకు కట్టుబడి మెగా డీఎస్సీ ద్వారా వారికి దారి చూపిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. ఆరోగ్యం సహకరించని దృష్ట్యా డీఎస్సీ నియామక పత్రాల ప్రదానం కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డీఎస్సీ నియామకాలపై తొలి సంతకం చేశారు. ముఖ్యమంత్రి మార్గదర్శకంలో రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి, సోదరులు నారా లోకేష్ ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియను విజయవంతంగా నేను స్వయంగా హాజరు కాలేకపోయాను.ముందుకు తీసుకువెళ్లారు. ఈ ప్రక్రియలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఆరోగ్యం సహకరించని దృష్ట్యా డీఎస్సీ నియామక పత్రాల ప్రదానం కార్యక్రమానికి నేను స్వయంగా హాజరు కాలేకపోయాను. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవితకు బాటలు వేసే బృహత్తర బాధ్యత ఈ రోజు నియామక పత్రాలు అందుకుంటున్న ఉపాధ్యాయులపై ఉంది. ఆ దిశగా విధులు నిర్వర్తించాలని ఆకాంక్షిస్తున్నాను. మరొక్కసారి మెగా డీఎస్సీ – 2025లో ప్రతిభ చూపి ఉద్యోగ విధుల్లో చేరుతున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకి నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# 34 లక్షల మంది మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు

● 2వరకు శిబిరాలు కొనసాగింపు ● వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

● నున్నలో ఉచిత వైద్య శిబిరం సందర్శన

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 25 రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17 నుంచి ప్రారంభమైన "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా సుమారు 34 లక్షల మంది మహిళలకు వైద్య పరీక్షలు చేసినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. 16,000 పైగా వైద్య శిబిరాల ద్వారా మహిళలు ఉచిత పరీక్షలు చేయించుకుంటున్నారన్నారు. మహిళలు 8 రకాల ఉచిత పరీక్షలు చేయించుకుంటున్నారన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా నున్నలో ఏర్పాటు చేసిన "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" వైద్య శిబిరాన్ని మంత్రి గురువారంనాడు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్), ఇతర స్క్రీనింగ్ పరీక్షలను చేస్తున్నట్లు తెలిపారు. ముందస్తు పరీక్షల ద్వారా అనుమానిత లక్షణాలున్నట్లు గుర్తించిన వారికి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. వచ్చే నెల 2వ తేదీ వరకు వైద్య శిబిరాలు కొనసాగుతాయన్నారు. ఈ శిబిరాల ద్వారా మహిళలు, చిన్నారులు, బాలబాలికలకు కలిపి కోటిన్నర మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. స్వస్థ్ నారి అంటే ఆరోగ్యవంతమైన మహిళ అని, సశక్త్ పరివార్ అంటే ఒక శక్తివంతమైన కుటుంబంలో అత్యంత ముఖ్య భూమిక పోషించే మహిళ ఆరోగ్యవంతంగా ఉంటే ఆ కుటుంబం కూడా ఆరోగ్యవంతంగా, శక్తివంతంగా తయారవుతుందని మంత్రి వివరించారు.

**లిక్యాన్సర్ పరీక్షలులి :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ నోటి క్యాన్సర్ పరీక్షలు, 18 ఏళ్లు నిండిన ప్రతి యువతికీ రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, 30 ఏళ్లు నిండిన ప్రతి మహిళకీ సర్వికల్ క్యాన్సర్ పరీక్షల్ని ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. మెడికల్ ఆఫీసర్లు, సూపర్ స్పెషలిస్ట్ లు, స్పెషలిస్టులు, ఎఎన్ఎంలు దాదాపు 18 వేల మంది



రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. 24 గంటలూ పనిచేసే శాఖ ఏదైనా ఉందా అంటే అది ఒక్క వైద్యారోగ్య శాఖే అని, చిత్తశుద్ధితో, నిబద్ధతతో పనిచేస్తున్న వైద్య సిబ్బందిని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అభినందించారు. లిఎన్టీఆర్ అంతటివారు పండిట్ దీన్ దయాళ్లి : మాజీ సిఎం ఎన్టీ రామారావు గురించి గొప్పగా ఎలా మాట్లాడుకుంటామో.





# ధైర్యం - సంకల్పం
# స్కందమాత దుర్గ

**నవదుర్గల్లో దుర్గాదేవి అవతారాలలో ఐదో అమ్మవారైన స్కంద మాత.**
**నవరాత్రులలో ఐదవరోజు ఈ అమ్మవారిని పూజిస్తారు**
**కార్తికేయుని మరో పేరు స్కంద నుంచి ఈ అమ్మవారి స్కందమాత పేరు వచ్చింది.**

**:స్కందమాత దుర్గ ధ్యానశ్లోకం:**
**"సింహాసనగతా నిత్యం పద్మాశ్రిత కరద్వయా**
**శుభమస్తు సదా దేవి స్కందమాతా యశస్వినీ"**

**:పాలక గ్రహం: బుధ గ్రహం స్కందమాత దేవిచే పరిపాలించబడుతుందని నమ్ముతారు.**
**:స్కందమాత ఇష్టమైన పువ్వు: ఎరుపు రంగు పువ్వులు**
**:స్కందమాత మంత్రం: దేవ్యై స్కందమాత్రే నమః**

**:స్కందమాత రూపం వర్ణన:**
విశుద్ధ చక్రం సంభాషణ, వ్యక్తీకరణ మరియు సత్యాన్ని నియంత్రిస్తుంది. స్కందమాత శక్తి ఒకరి మాట్లాడే మరియు నిజాయితీగా జీవించే సామర్థ్యాన్ని పెంచుతుంది, ఆలోచన మరియు వాక్కులో స్పష్టతను ప్రోత్సహిస్తుంది మరియు ఉన్నత జ్ఞానం యొక్క వ్యక్తీకరణను ప్రోత్సహిస్తుంది. నాలుగు చేతులతో ఉండే ఈ స్కందమాత దుర్గాదేవి సింహవాహనంపై ఉంటుంది. చేతిలో కమలం, జలకలశం, ఘంటా ఉంటాయి. ఒక చేయి అభయముద్రలో ఉండగా, స్కందుడు(కుమారస్వామి) ఆమె ఒళ్ళో కూర్చుని ఉంటాడు. తెల్లగా ఉంటుంది స్కందమాతా దేవి.

ఈ అమ్మవారు మోక్ష, శక్తి, ఐశ్వర్య ప్రదాయినిగా భక్తులు నమ్ముతారు. స్కందమాతాను ఉపాసించేవాడు నిరక్షరాస్యుడైనా జ్ఞానం ప్రాసాదిస్తుందని పురాణోక్తి. తనను పూజించే భక్తుల కోరికలన్నిటినీ తీర్చే అమ్మవారు ఈమె. నిస్వార్ధ భక్తి చూపేవారికి జీవితంలో ఇహ, పర సుఖాలను ప్రసాదిస్తుంది అని ధ్యానుల విశ్వాసం. ఈ అమ్మవారిని పూజించేటప్పుడు పూర్తిగా శరీరం, మనస్సు ఆమె మీదే లగ్నం చేయాలి అని దేవీ పురాణం చెబుతుంది. ఈ అమ్మవారిని పూజించినప్పుడు, ఆమె ఒడిలో ఉన్న ఆమె కుమారుడు స్కందుడు కూడా భక్తునిచేత పూజింపబడతాడు. దాంతో ఆ ఇద్దరి ఆశీస్సులూ భక్తునికి వస్తాయంటారు భక్తులు. ఈ అమ్మవారి ఉపాసకులు దైవ శోభతో ప్రకాశిస్తుంటారు. స్కందమాతా దుర్గా దేవిని పూజిస్తే జీవితం చివర్లో తప్పకుండా మోక్షం లభిస్తుందని పురాణోక్తి. ఈ దేవి అగ్నికి అధిదేవత కూడా.

**:పురాణ గాథ:**
స్కందపురాణంలో కుమారస్వామి ఆవిర్భావం గురించి వివరంగా ఉంటుంది. శివ, పార్వతుల వివాహానంతరం ఎన్నో మన్వంతరాల (కొన్ని కోట్ల సంవత్సరాలు) కాలం సంతోషంగా గడుపుతూ ఉంటారు. వారిద్దరి శక్తి ఒకటైన తరువాత, వచ్చిన పిండం త్వరగా బిడ్డగా పుట్టాలనే దురుద్దేశ్యంతో ఇంద్రుడు, ఇతర దేవతలు కలసి తారకాసురునికి దొరకకుండా అగ్నిలో దాస్తారు.



ఆ పిండంతో కలసి అగ్ని ఒక గుహలో దాక్కుంటాడు. ఈ లోపు శివ తేజస్సును భరించలేని అగ్ని గంగాదేవికి ఆ పిండాన్ని ఇచ్చేస్తాడు. ఆ తేజస్సును భరించలేని గంగాదేవి ఆ పిండాన్ని రెల్లుపొదల్లో విడిచిపెడుతుంది. అప్పుడు ఆ పిండాన్ని ఆరు కృత్తికలు పోషించగా, కుమారస్వామి జన్మిస్తాడు. ధ్యానం నుంచి బయటకు వచ్చిన పార్వతీదేవి తమ పిండం అగ్ని దగ్గర ఉందని తెలుసుకుంటుంది. తన తేజస్సును దొంగతనం చేసిన దేవతలకు, ఇక పిల్లలు పుట్టరని శపిస్తుంది అమ్మవారు. తన పిండాన్ని తనలో దాచుకున్న అగ్నిని కూడా ఎప్పుడూ మండతూ ఉండమని, ఇది మంచి, ఇది చెడూ అని లేకుండా అన్నిటినీ మండిస్తూ ఉండమనీ శాపం ఇచ్చింది. ఇంతలో అక్కడకు వచ్చిన శివుడు ఆమెను శాంతించమనీ, కుమారస్వామి పుట్టిన వైనాన్ని వివరిస్తాడు. కృత్తికలు జన్మనిచ్చినా, ఆ తేజస్సు తనది కాబట్టీ ఆ బిడ్డ తనవాడేనని పార్వతీదేవి కుమారస్వామిని కైలాశానికి తెచ్చుకుంటుంది. కృత్తికలు పెంచారు కాబట్టీ కార్తికేయుడనీ, రెల్లు పొద(శరవణాలు)లో ఉన్నాడు కాబట్టీ శరవణుడని పేర్లు వచ్చాయి ఆయనకు. అలా లోకమాత అయిన పార్వతీదేవి కుమారస్వామికి తల్లి అవుతుంది. పెరిగి పెద్దవాడైన కుమారస్వామికి తారకాసురునికి శివ, పార్వతుల బిడ్డనైన తన వల్ల తప్ప మరణం లేదన్న విషయం తెలుసుకుని, అతనిపై యుద్ధం ప్రకటించి, దేవతల సేనకు అధ్యక్షుడై అతణ్ణి సంహరించడానికి సిద్ధమవుతాడు. ఆ సమయంలో పార్వతీదేవి దుర్గా అవతారం పొంది కుమారస్వామిని దీవిస్తుంది. అలా దేవ సేనకు అధ్యక్షుడై తారకాసుర సంహారం చేస్తాడు కుమారస్వామి. తిరిగి శంభు, నిశంభులతో యుద్ధ సమయంలో ఐదవ రోజున అమ్మవారు స్కందమాతా దుర్గాదేవి అవతారంలో రణరంగానికి వెళ్ళి కొంతమంది అసురులను చంపుతుంది.

**స్కంధ మాత ఆలయం:** ఈ ఆలయం జైత్పుర పోలీస్ స్టేషన్ సమీపంలో వారణాసి నగరం ఉంది. దుర్గా పూజ పంచమినాడు దేవి స్కందకు ఆరాధకులు ఎంతో గౌరవం ఇస్తారు. దుర్గాసూర్ అనే దుష్ట రాక్షసుడు తన మానవాతీత శక్తులతో మత ప్రజలను హింసించేటప్పుడు చరిత్ర ప్రకారం, శివుడు అతన్ని చంపడానికి పరవతి దేవతను పంపాడు. రాక్షసుడిని చంపి దుర్గాదేవి రూపాన్ని తీసుకున్న తరువాత, ఖాసి ఖండ్ దేవి కాశీని వివిధ రకాల శక్తితో రక్షిస్తాడు. ఆమె ఓర్పు యొక్క నిజమైన దేవత. ఈ హిందూ దేవాలయంలో దుర్గాదేవి విగ్రహం నాలుగు చేతులతో ప్రాతినిధ్యం వహిస్తుంది, ఆమె ప్రతి చేతిలో తామర పువ్వును కలిగి ఉంది మరియు కుమారకార్తికే తన కొడుకును తన ఒడిలో ఉంచుతుంది. భంగిమలో, ఆమె ఎడమ చేతి నుండి ఆశీర్వాదం ఇస్తోంది. ఆమె కమలం మీద కూర్చుని సింహాన్ని తన వాహనంగా ఉపయోగిస్తుంది. ఆమె ధ్యాన స్థితిలో కమలం మీద కూర్చున్నందున ఆమెను "పద్మాసన దేవి" అని కూడా పిలుస్తారు. స్కంద మాతను ఆరాధించడం ద్వారా భక్తులు తమ కోరికలన్నీ నెరవేరుస్తారు మరియు వారు జీవితంలో మరింత శాంతి మరియు ఆనందాన్ని పొందుతారు. ఆమె సూర్యుని కక్ష్యకు కాపలా కాస్తున్నప్పుడు, ఆమె భక్తులకు ఒక ప్రకాశం వెలుతురు లభిస్తుంది. ఆమె స్వచ్ఛత యొక్క దేవత కాబట్టి ఆమెను ఆరాధించడం ద్వారా ప్రజలు వారి ఆత్మను, మనస్సును శాంతింపజేస్తారు.

## స్కంధ మాత స్తుతి
**యాదేవీ సర్వభూతేష/ స్కందమాతృ రూపేణ సంస్థితా**
**నమస్తస్యైనమస్తస్యై / నమస్తస్యైనమో నమః**



**డా. ఈడ్పుగంటి పద్మజారాణి**
**జ్యోతిష్యము & వాస్తు నిపుణురాలు**



## అమ్మవారి నైవేద్యం
నవరాత్రి ఉత్సవాలలో ప్రతి సంవత్సరం ఐదవరోజు శుక్లపక్షంలో దీన్నిజరుపుకుంటారు. అమ్మవారిని పూజిస్తారు మీరు ప్రసాదంగా అరటిపండ్లు, పెరుగన్నం పెడతారు

## శ్రీ మహా లక్ష్మిగా కనకదుర్గ
శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా మహెూత్సవములలో అమ్మవారి దివ్య అలంకారములు కనకదుర్గమ్మ కి 11 రోజులు 11 అలంకారములు చేస్తారు. అందులో భాగంగా సెప్టెంబర్ 26 శుక్ర వారం ఆశ్వీజ శుద్ధ చవితి "శ్రీ మహాలక్ష్మిదేవి" గా ఐదవ రోజు అలంకారము **చేస్తారు.**
**అమ్మవారికి నైవేద్యము: పూర్ణాలు, క్షీరాన్నం, చక్కెరతో చేసినవి**
**అమ్మవారి చీర అలంకారం: గులాబి రంగు చీర** ధారణ



# కోటి జన్మల భాగ్యం... కొల్హాపూర్ మహాలక్ష్మి దర్శనం

కొల్హాపూర్ మహారాష్ట్రలోని మహాలక్ష్మీ దేవాలయానికి ప్రసిద్ధి. ఈ శక్తి పీఠం హిందువుల ప్రఖ్యాత పుణ్యక్షేత్రం. అష్టాదశ శక్తిపీఠాలలో ఎంతో విశిష్టత పొందిన శక్తిపీఠం శ్రీ మహాలక్ష్మి దేవి శక్తిపీఠం. ఇక్కడ మహాలక్ష్మి అమ్మవారు కోలహాసు-రుడును సంహరించి ఇక్కడ వెలసిందని అందుకే కొల్హాపూర్ అనే పేరు వచ్చింది. సకల సంపదలకు నిలయం శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు. ఆమె కరుణ తమపై ప్రసరించాలని కోట్లాది భక్తులు నిత్యపూజలు చేస్తుంటారు. తనని నిత్యం ఆరాధించే భక్తుల కోసం భూమిపై అమ్మగా ఆమె అంబా బాయి గా వెలసిన క్షేత్రమే మహారాష్ట్ర కొల్హాపూర్లోని శ్రీమహాలక్ష్మీ ఆలయం. నిత్యం వేలాదిమంది భక్తులు ఆమెనుదర్శించుకొనిపునీతులవుతుంటారు. ఏడవ శక్తిపీఠంగా కూడా కొల్హాపూర్కు ఆధ్యాత్మిక ప్రాశస్త్యముంది.

**:స్థలపురాణం: ఈ ఆలయం ప్రాముఖ్యత:** ఇక్కడ సతీదేవి నయనాలు పడినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడ అమ్మవారిని దర్శిస్తే అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయి. ఈ ఆలయం అంతా కళా సృష్టి అని చెప్పవచ్చు. ప్రతినిత్యం ఉదయం అభిషేకం అలంకారాదులు నిర్వహిస్తారు. మహాలక్ష్మి దేవి మూల విరాట్ పై సూర్య కిరణాలు నేరుగా ప్రసరించడం ఇక్కడ విశేషం. దీనినే కిరణోత్సవం అంటారు. మహాలక్ష్మిని ప్రేమగా అంబా బాయి అనికూడా పిలుస్తారు. ప్రతి ఏడాది శరన్నవరాత్రి ఉత్సహావాలు వైభవంగా జరుపుతుంటారు. చైత్ర పూర్ణిమ రోజున జరిగే ఉత్సవంలో అమ్మవారి ఊరేగింపు జరుగుతుంది. ఇక్కడ అమ్మవారిని అంబబాయి అని కరివీర్ మహాలక్ష్మి అనే పేరులతో పిలుస్తారు. ఈ ఆలయ ప్రాంగణం అంతా అలనాటి రాజ సంస్కృతుల తో కనిపిస్తాయి. కొల్హాపురంలో వెలసిన అమ్మవారి ప్రాశస్త్యం అందరికి తెలియడంతో క్షేత్రం అందరికి దర్శనకేంద్రంగా మారింది. కొల్హాపూర్ అనే పేరును కొల్హాపూర్ అనే రాక్షసుడు మహాలక్ష్మి చేత జయించబడటంతో అతని పేరు పురాణాలకు అతీతంగా విస్తరించిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ ప్రాంతాన్ని కర్వీర్గా వ్యవహస్తారు. ఆ మహాదంపతులకు ఇష్టమైన ప్రదేశం కావడంతో మహాప్రళయంలోనూ చెక్కుచెదరదు. అందుకనే ఈ క్షేత్రాన్ని అవిముక్తేశ్వర క్షేత్రమని పేర్కొంటారు. లోకమాత జగదాంబ ఈ క్షేత్రాన్ని సృష్టించింది. అందుకనే ఎన్నో వేల సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో మహర్షులు, రుషులు పూజలు చేసినట్టు చారిత్రక ఆధారాలు పేర్కొంటున్నాయి. అమ్మవారి తపస్సు అనంతరం ఒక్క రాత్రిలోనే ఈ ఆలయాన్ని నిర్మించినట్టు తెలుస్తోంది.



**అరుదైన శిలపై అమ్మవారి రూపం:** + గర్భ గుడి ముందు వందడుగుల పొడవుగల మండపం ఉంటుంది. గర్భగుడిలో ఆరడుగుల చదరంగా ఉన్న ఎత్తైన వేదిక మీద రెండడుగుల పీఠం, దాని మీద మహాలక్ష్మి అమ్మవారు విగ్రహం కుర్చొని ఉన్న స్థితిలో ఉంటుంది. శ్రీమహాలక్ష్మీదేవి విగ్రహాన్ని అరుదైన శిలపై చెక్కారు.ఒక రాతి పీఠం మీద నాలుగు చేతులతోనూ, 40 కిలోగ్రాముల వజ్రాలతో తయారైన కిరీటంతోనూ మహాలక్ష్మీ కొలువై ఉంటుంది. 3 అడుగుల ఎత్తుగల నల్లరాతిపై మహాలక్ష్మీ ప్రతిమను చెక్కడం జరిగింది. ఆలయంలోని ఒక గోడపై శ్రీ యంత్రం చెక్కబడి ఉంది. దేవత యొక్క వాహనం రాతితో చేయబడిన సింహం ప్రతిమ వెనుక భాగంలో ఉంటుందినాలుగు హస్తాలు కలిగి భక్తులను దీవిస్తున్న రూపం మనల్ని ఆకట్టుకుంటుంది. ఫలం, గద, కవచం, పాత్రను నాలుగుచేతుల్లో కలిగివున్న దివ్యమంగళరూపం, కిరీటంలో ఐదు తలల పాము ఉంటుంది. ఇంకా. స్కంద పురాణంలోని లక్ష్మీ సహస్రనామంలో, లక్ష్మీ దేవిని "ఓం కరవీర నివాసినియే నమహా" అని స్తుతిస్తారు, అంటే "కరవీరలో నివసించే దేవతకు మహిమ" అని మరియు "ఓం శేష వాసుకి సంసేవ్యా నమహా" అని అంటే" ఆది శేషుడు మరియు వాసుకి సేవ చేసే దేవతకు మహిమ అని. అవి లక్ష్మీ సహస్రనామంలో వస్తాయి..

**:పూర్వ కథ:** అగస్త్య మహాముని అచంచల శివభక్తుడు. ఏటా కాశీ వెళ్లి విశ్వనాథుణ్ణి దర్శించుకునేవాడు. అయితే వృద్ధాప్యంలో అగస్త్యుడికి సుదూరంలో ఉన్న కాశీనగరాన్ని దర్శించుకోవడం కష్టమనిపించి, శివుడి గురించి తపస్సు చేశాడు. శివుడు ప్రత్యక్షమై, వరం కోరుకోమన్నాడు. అగస్త్యుడు తాను వయోభారంతో ఏటా కాశీలో ఉన్న విశ్వనాథుణ్ణి దర్శించుకోలేకపోతున్నానని, కాశీకి ప్రత్యామ్నాయంగా తనకో క్షేత్రాన్ని చూపిస్తే, అక్కడే తాను శివుణ్ణి దర్శిస్తానని కోరాడు. కాశీతో సమానమైన ప్రాశస్త్యం గల నగరం కొల్హాపురమని, అక్కడ శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువై ఉన్న క్షేత్ర సందర్శనం తనను కాశీలో దర్శించుకున్నంత పుణ్య ఫలాలనిస్తుందని చెప్పాడట. శివుని ఆనతిమేరకు అగస్త్యుడు కొల్హాపూర్లో మహాలక్ష్మిని, అతిబలేశ్వరస్వామిని దర్శించి పునీతుడయ్యాడని ఇక్కడి స్థలపురాణాల ద్వారా అవగతమవుతోంది. అమ్మవారు వెలసిన తర్వాత ఈ నగరానికి కరవీరపురమనే పేరు సార్థకమైంది. కొల్హాపూర్ క్షేత్రాన్ని 1359వ సంవత్సరం వరకు శివాజీ మహారాజు పూర్వికులు పాలించగా, 17వ శతాబ్దంలో ఛత్రపతి శివాజీ ఏలుబడిలో దినదిన ప్రవర్ధమానమైందని తెలుస్తోంది. నారాయణిగా ప్రసిద్ధికెక్కిన లక్ష్మీదేవి ఎక్కడ వుంటే అక్కడ సిరిసంపదలకు లోటువుండదు. ఆమె కటాక్షం కోసం యావత్ మానవాళి ప్రార్థిస్తుంది. స్వయంగా ఆమె తపస్సు చేసి వెలసిన ప్రాంతమే కొల్హాపురం. అందుకనే ఆ నగరంలో పేదరికం వుండదని పెద్దలు చెప్తారు.

# యువరాజ్ రికార్డ్ బ్రేక్ చేసిన అభిషేక్

## ఏకైక బౌలర్‌గా కుల్దీప్ - భారత్ - బంగ్లాదేశ్ మ్యాచ్‌లో కుల్దీప్, అభిషేక్ శర్మ రికార్డులు





ఆసియా కప్ లో టీమ్ఇండియా వరుస విజయాలతో అదరగొడుతోంది. తాజాగా సూపర్ 4లో బంగ్లాదేశ్ ఫైనల్కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్లో అభిషేక్ శర్మ అదరగొట్టగా, అనంతరం బౌలింగ్లో కుల్దీప్ యాదవ్ బంగ్లా బ్యాటర్లను చుట్టేశాడు. దీంతో ఆల్రౌండ్ ప్రదర్శనతో భారత్ ఘన విజయం సాధించింది. ఈ క్రమంలోనే ఈ ఇద్దరు స్టార్ ప్లేయర్లు అరుదైన రికార్డు సాధించారు.

**యువరాజ్ సింగ్ రికార్డ్ బ్రేక్ :** యువ సంచలనం అభిషేక్ శర్మ బంగ్లాతో మ్యాచ్లో (75 పరుగులు, 37 బంతుల్లోబీ 6 %ఇ4, 5ఇ% 6) రఫ్ఫాడించాడు. తుఫాన్ ఇన్నింగ్స్తో బంగ్లా బౌలింగ్ను ఊచకోత కోస్తూ, బౌండరీల వర్షం కురిపించాడు. తాజా ఇన్నింగ్స్తో అభిషేక్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ క్రమంలోనే అభిషేక్ ఓ అరుదైన రికార్డు సృష్టించాడు. తాను గురువుగా భావించే టీమ్ఇండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ రికార్డును బద్దలుకొట్టాడు.

ఈ మ్యాచ్లో అభిషేక్ 25 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నారు. 25 అంతకంటే తక్కువ బంతులు లేదా 200 స్ట్రైక్ రేట్తో టీ20ల్లో హాఫ్ సెంచరీ చేయడం అభిషేక్కు ఇది ఐదోసారి. ఈ క్రమంలో అత్యధిక సార్లు హాఫ్ సెంచరీలు చేసిన జాబితాలో యువరాజ్ను (4) అభిషేక్ అధిగమించాడు. ఈ లిస్ట్లో టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ అగ్రస్థానంలో ఉన్నాడు.

**టీ20ల్లో భారత్ తరపున 25 అంతకంటే తక్కువ బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించిన బ్యాటర్లు**

సూర్యకుమార్ యాదవ్ - 7 సార్లు / రోహిత్ శర్మ - 6 సార్లు
అభిషేక్ శర్మ - 5 సార్లు
యువరాజ్ సింగ్ - 4 సార్లు
కేఎల్ రాహుల్ - 3 సార్లులి

**ఈ రికార్డులు కూడా! :** ఆసియా కప్లో అభిషేక్ శర్మ 5 మ్యాచ్లు ఆడాడు. తాజా మ్యాచ్ సహా ఇప్పటిదాకా 17 సిక్సు బాదాడు. ఈ క్రమంలోనే ఆసియా కప్ టీ20 ఫార్మాట్లో సింగిల్ ఎడిషన్లో అత్యధిక సిక్సు బాదిన బ్యాటర్గా రికార్డు సృష్టించాడు. ఇప్పటిదాకా ఈ రికార్డు అఫ్గానిస్థాన్ బ్యాటర్ రహ్మానుల్లా గుర్బాజ్ పేరిట ఉండేది. అతడు 2022లో 15 సిక్సర్లు బాదాడు విరాట్ కోహ్లీ తర్వాత, ఆసియా కప్ టీ20 ఫార్మాట్లో వరుసగా అర్ధ సెంచరీలు చేసిన భారత రెండో బ్యాటర్గా అభిషేక్ నిలిచాడు

**కుల్దీప్ యాదవ్ సూపర్ రికార్డ్ :** ప్రస్తుత టోర్నీలో టీమ్ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ సూపర్ ఫామ్లో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు (12) పడగొట్టిన బౌలర్గా కొనసాగుతున్న కుల్దీప్ మరో అరుదైన ఘనత సాధించాడు. బంగ్లాదేశ్తో మ్యాచ్లో 3 వికెట్లు పడగొట్టి, ఆసియా కప్ హిస్టరీలోనే భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా రికార్డు సృష్టించాడు. ఇప్పటిదాకా కుల్దీప్ 31 వికెట్లు తీశాడు. ఈ క్రమంలో రవీంద్ర జడేజా (29)ను అధిగమించాడు. ఓవరాల్గా కుల్దీప్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ లిస్ట్లో శ్రీలంక మాజీ పేసర్ లసిత్ మలింగ (33 వికెట్లు) టాప్లో ఉన్నాడు.

**ఆసియా కప్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్లు**

లసిత్ మలింగ (శ్రీలంక) - 33 వికెట్లు
కుల్దీప్ యాదవ్ (భారత్) - 31 వికెట్లు
ముత్తయ్య మురళీధరన్ (శ్రీలంక) -30 వికెట్లు
రవీంద్ర జడేజా (భారత్) - 29 వికెట్లు

# విండీస్ టెస్టు సిరీస్- భారత జట్టు ప్రకటన

### - పడిక్కల్ కు సూపర్ ఛాన్స్ - కరుణ్ కు దక్కని చోటు - అక్టోబర్ లో వెస్టిండీస్ క్రికెట్ జట్టు భారత్

అక్టోబర్‌లో వెస్టిండీస్ క్రికెట్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. ఈ పర్యటనలోభాగంగా ఆతిథ్య భారత్‌తో వెస్టిండీస్ జట్టు రెండు టెస్టు మ్యాచ్ సిరీస్ను ఆడనుంది. ఈ సిరీస్కు సంబంధించి టీమ్ ఇండియా జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ గురువారం ప్రకటించింది. శుభ్మన్ గిల్‌తో పాటు 15 సభ్యులనుజట్టులో ఎంపిక చేసింది. ఈ జట్టుకు కెప్టెన్‌గా గిల్ వ్యవహరించనున్నాడు. ఇక స్టార్ బ్యాటర్ రిషభ్ పంత్ గాయం కారణంగా ఈ సిరీస్కు దూరం అయ్యాడు. దీంతో పంత్కు బదులుగా సీనియర్‌ప్లేయర్ రవీంద్ర జడేజాను వైస్ కెప్టెన్గా ఎంపిక చేశారు. అలాగే రిషభ్ పంత కు బదులు ఎన్. జగదీశన్ కు ఎక్స్ ట్రా వికెట్ కీపర్గా ఛాన్స్ వచ్చింది. కాగా, ఇటీవల ఇంగ్లాండ్ సిరీస్లో విఫలమైన సీనియర్ బ్యాటర్ కరుణ్ నాయర్ కు ఈసారి నిరాశ ఎదురైంది. ఈ సిరీస్లో కరుణ్కు సెలక్టర్లు చోటు కల్పించలేదు. అతడి స్థానంలో యంగ్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్కు అవకాశం కల్పించారు.

**ఆ ప్లేయర్ కూడా! :** ఇంగ్లాండ్తో టెస్టు సిరీస్ లో ఆడిన కరుణ్ నాయర్‌తో పాటు ఆల్రౌండర్‌శార్దూల్ ఠాకూర్ను సెలక్షన్ కమిటీ పక్కన పెట్టేసింది. ఇంగ్లాండ్ టూర్లో ఈ ఇద్దరి నుంచి చెప్పుకోదగ్గ ప్రదర్శన రాలేదు. కరుణ్ నాయర్ బదులు దేవదత్ పడిక్కల్ జట్టులోకి వచ్చాడు. అలాగే డొమెస్టిక్ లో అదరగొట్టిన జగదీశన్ కు ఛాన్స్ దక్కింది. రిషభ్ పంత్ లేకపోవడంతో ధ్రువ్ జురెల్ కు బ్యాకప్ కీపర్ అయ్యాడు.



**వెస్టిండీస్ టెస్టు సిరీస్ షెడ్యూల్**

తొలి టెస్టు- అక్టోబర్ 02- 06- అహ్మదాబాద్
రెండో టెస్టు- అక్టోబర్ 10- 14- దిల్లీ

**కరుణ్, షమీపై అగార్కర్ ఏమన్నాడంటే? :** 'నితీశ్ రెడ్డి గత సిరీస్లో అద్భుతంగా ఆడాడు. అతడికి మరిన్ని ఛాన్సు ఇస్తే మెరుగ్గా రాణించే అవకాశం ఉంది. అతడిపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇషాన్ కిషన్ను మేం భారత్ ఏ తరపున ఎంపిక చేసే సమయంలో ఫిట్గా లేడు. ఇప్పుడు ఓకే. కానీ దేశవాళీలో మరిన్ని మ్యాచ్లు ఆడితే బాగుంటుంది. అందుకే తీసుకోలేదు. బుమ్రా వర్క్లోడ్పై ఫిజియోలతో మాట్లాడాం. మాకు జట్టే తొలి ప్రాధాన్యం. బుమ్రా అద్భుతంగా రాణిస్తాడనే నమ్మకం ఉంది'

'అతడు రెండు టెస్టులకు కూడా అందుబాటులో ఉంటాడు. షమీ ఫిట్నెస్పై ఇంకా అప్డేట్ రాలేదు. భారత్ తరపున ఇంకొన్నాళ్లు క్రికెట్ ఆడే సత్తా అతడిలో ఉంది. ఇక కరుణ్ నుంచి మేం చాలానే ఆశించాం. కానీ, అతడు అంచనాలను అందుకోలేదు. పడిక్కల్ ఆస్ట్రేలియాలో బాగానే ఆడాడు. ధర్మశాలలో ఇంగ్లాండ్పై హాఫ్ సెంచరీ కూడా బాదాడు. ఈ సిరీస్లోనూ అదే ఫామ్ కొనసాగిస్తాడని ఆశిస్తున్నాం' అని సెలక్టర్ అగార్కర్ జట్టు ప్రకటన అనంతరం మాట్లాడాడు.

**టీమ్ఇండియా జట్టు ఇదే :** శుభ్మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడికల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ రెడ్డి, ఎన్ జగదీశన్ (వికెట్ కీపర్), ప్రదీప్ సిరాజ్, మహమ్మద్ సిరాజ్

**భారత టెస్టులకు వెస్టిండీస్ జట్టు :** రోస్టన్ చేజ్ (కెప్టెన్), జోమెల్ వారికన్ (వైస్ కెప్టెన్), కెవ్లాన్ ఆండర్సన్, అలిక్ అథనాజ్, జాన్ కాంప్బెల్, చంద్రపాల్, జస్టిన్ గ్రీవ్స్, షాయ్ హోప్, టెవిన్ ఇమ్లాచ్, అల్జారి జోసెఫ్, షామర్ జోసెఫ్, బ్రాండన్ కింగ్, ఆండర్సన్ ఫిలిప్, ఖారీ పియరీ, జేడెన్ సీల్స్

# రోహిత్, కోహ్లీ ఎక్కడ?

### ఆస్ట్రేలియా టూర్ ముందు ఇండియా 'ఏ' జట్టులో కనిపించని బిగ్ స్టార్స్
### ఆస్ట్రేలియా 'ఏ' తో సెప్టెంబర్ 30 నుండి ప్రారంభం కానున్న వన్డే సిరీస్
### ఇప్పటికే ఇండియా ఏ జట్టును ప్రకటించిన బిసిసిఐ
### శ్రేయాస్ అయ్యర్ ను కెప్టెన్ గా నియమించగా అభిషేక్ శర్మ కూ జట్టులో చోటు



క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియా ఏ ఆస్ట్రేలియా ఏ వన్డే సిరీస్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించింది. సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న ఈ మూడు మ్యాచ్ల సిరీస్కు ఎంపిక చేసిన జట్టులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అనుకున్నట్లుగానే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పేర్లు జట్టులో లేవు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇస్తూ, శ్రేయస్ అయ్యర్కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.

ఆసియా కప్లో తనవిధ్వంసక ఫామ్తో ఆకట్టుకున్న యువ ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా ఈస్క్వాడ్లో చోటు దక్కించుకున్నాడు. అతడు రెండో, మూడో వన్డేలలో ఇండియా ఏ తరఫున ఆడనున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో జరగబోయే వన్డే సిరీస్కు టీమ్ ఇండియాలో అభిషేక్ శర్మకు చోటు దక్కే అవకాశం ఉందని భావిస్తున్న తరుణంలో ఈ సిరీస్ అతనికి ఒక కీలకమైన అగ్నిపరీక్షగా నిలవనుంది. ఆస్ట్రేలియా సిరీస్కు ముందు కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ఇండియా ఏ తరఫున ఆడాలని సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. కానీ, తాజాగా ప్రకటించిన స్క్వాడ్లో వీరిద్దరి పేర్లు లేకపోవడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశమైంది. వీరు కావాలనే విశ్రాంతి తీసుకున్నారా, లేక సెలక్టర్ల ప్లాన్ ఏమైనా మారిందా అనే విషయంపై సస్పెన్స్ నెలకొంది. కాగా, బీసీసీఐ ఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు స్క్వాడ్లను ఎంపిక చేసింది.

**మొదటి వన్డేకు ఇండియా ఏ స్క్వాడ్:**
శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, ప్రియాంశ్ ఆర్య, సిమర్జీత్ సింగ్.

**రెండో, మూడో వన్డేలకు ఇండియా ఏ స్క్వాడ్:** శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్-కెప్టెన్), అభిషేక్ శర్మ, ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్‌బదోని, సూర్యాంశుషెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, హర్షిత్ రాణా, అర్ష్దీప్ సింగ్.

**ఇరానీ కప్ కారణంగా స్టార్ ప్లేయర్స్ గైర్హాజరు :** ఈ ఇండియా ఏ జట్టులో రజత్ పటీదార్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ వంటి ప్రముఖ యువ ఆటగాళ్ల పేర్లు లేకపోవడానికి ప్రధాన కారణం ఇరానీకప్. కాగా అక్టోబర్ 1 నుంచి ఇరానీ కప్ ప్రారంభం కానుండగా, ఈ ఆటగాళ్లు రెస్ట్ ఆఫ్ ఇండియా స్క్వాడ్లో ఉన్నారు. రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టుకు రజత్ పటీదార్ కెప్టెన్గా, రుతురాజ్ గైక్వాడ్ వైస్ కెప్టెన్గా వ్యవహరించనున్నారు.

**రెస్ట్ ఆఫ్ ఇండియా స్క్వాడ్ :** రజత్ పటీదార్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్,ఆర్యన్‌జుయాల్, రుతురాజ్‌గైక్వాడ్ (వైస్ కెప్టెన్), యశ్ ధుల్, షేక్ రషీద్, ఇషాన్ కిషన్, తనుష్ కొటియన్, మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్, ఖలీల్ అహ్మద్, ఆకాశ్ దీప్, అన్షుల్ కంబోజ్, సారంగ్. ఈ విధంగా బీసీసీఐ సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతి ఇస్తూ, యువ ఆటగాళ్లకు జాతీయ స్థాయి వేదికపై తమ ప్రతిభను నిరూపించుకునే గొప్ప అవకాశాన్ని ఇచ్చింది.

### ఎత్తు మూడు అడుగులు

# ఆకాశమంత ఎత్తు విజయాలు

### ఆటలో వరల్డ్ రికార్డులు- ఇంటర్నేషనల్ లెవెల్‌లో పతకాలు



ఎన్ని శారీరక అవరోధాలు ఉన్నా, గమ్యం చేరే ఆలోచన బలంగా ఉంటే అన్ని అడ్డంకులు చిన్నవిగా మారిపోతాయని నిరూపించారు బిహార్లోని ఔరంగాబాద్ జిల్లాకు చెందిన సంతోష్ కుమార్. కేవలం మూడు అడుగుల ఎత్తు ఉన్న ఈయన్ను చాలామంది చిన్నచూపు చూశారు. కానీ తన ప్రతిభ, కృషి, పట్టుదలతో ఇప్పుడు ప్రపంచానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. 2024లో జర్మనీలో జరిగిన వరల్డ్ డార్ఫ్ ఛాంపియన్షిప్లో ఆయన 60 మీటర్ల రేస్లో గోల్డ్ మెడల్ సాధించడం మాత్రమే కాదు, ప్రపంచ రికార్డు కూడా సృష్టించారు.

**బాల్యం నుంచి పోరాటం :** సంతోష్ చిన్నతనం నుంచే హైట్ పెరగట్లేదని తన తల్లిదండ్రులు గమనించారు. ఆరుగురు సహోదరుల్లో అతను మాత్రమే చిన్నగా ఉండటంతో రోజూ పాఠశాలలో, బయటా కొత్త సవాళ్లను ఎదుర్కొన్నారు. సహచరులు ఆటల్లోకి రానివ్వకుండా ఎగతాళి చేసేవారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ ఆయన చదువుతోపాటు, క్రీడల్లోనూ పట్టుదలతో ముందుకు సాగారు. ఆ పరిణామాలు అతనిపై ప్రభావం చూపాయి. 'రోజూ రాత్రి దేవుణ్ణి ప్రార్థించేవాడిని, అంటూ రేపు కొత్త సవాళ్లు ఇవ్వకండి దేవుడా' అని కోరుకునేవాడిని అని సంతోష్ ఇటీవల ఈటీవీ భారత్తో తెలిపారు.

**రన్నింగ్, షాట్పుట్లో వందకు పైగా పతకాలు :** 2005లో మొదటిసారి పట్నాలో జరిగిన 'నిశక్త' అనే పోటీలో పాల్గొని అద్భుత ప్రదర్శన చేశారు. దాంతో తమిళనాడులో జరిగిన నేషనల్ గేమ్స్కు ఎంపికై మొదటి గోల్డ్ సాధించారు. అప్పటి నుంచి ఆయన క్రీడా ప్రయాణం మొదలైంది. రన్నింగ్, షాట్పుట్లో ప్రత్యేక శిక్షణ తీసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వందకు పైగా పతకాలు గెలుచుకున్నారు. వాటిలో 12 గోల్డ్ ఉన్నాయి.

**60 మీటర్లలో ప్రపంచ రికార్డు :** జర్మనీలో జరిగిన 2024 వరల్డ్ డార్ఫ్ గేమ్స్లో 60 మీటర్ల పరుగును కేవలం 11 సెకన్లలో పూర్తి చేసి ప్రపంచ రికార్డు సృష్టించారు. అంతే కాకుండా అదే పోటీలో షాట్పుట్లో కూడా రెండో స్థానం సాధించారు. ఈ విజయాలు ఆయన పేరు అంతర్జాతీయ స్థాయిలో వెలుగొందేలా చేశాయి. రాబోయే వరల్డ్ డార్ఫ్ గేమ్స్లో మరోసారి భారత జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో సంతోష్ సన్నద్ధమవుతున్నారు. ఉపాధ్యాయుడిగానే కాకుండా, క్రీడాకారుడిగానూ మరెందరికో స్ఫూర్తి కావాలని ఆయన ఆశిస్తున్నారు.

**ఉపాధ్యాయుడిగా కొత్త మార్గం :** క్రీడలతో పాటు విద్యలోనూ సంతోష్ రాణించారు. ఇంటర్మీడియట్ తర్వాత పట్నా యూనివర్సిటీలో చేరి బీఈడీ పూర్తి చేశారు. 2011లో ఉపాధ్యాయుడిగా ఎంపికై రఫీగంజ్లోని ఒక పాఠశాలలో బోధన చేస్తున్నారు. తాను ఎదుర్కొన్న కష్టాలు మరో విద్యార్థి ఎదుర్కోకూడదనే నమ్మకంతో తన పాఠశాలలోనే పిల్లలకు క్రీడా శిక్షణ ఇస్తున్నారు. ఆయన శిక్షణ పొందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించారు.

**నా ఎత్తు కంటే నా విజయాలు పెద్దవి :** సంతోష్ తండ్రి అశోక్ కుమార్ సింగ్ ఆరుగురు పిల్లల్లో తాను మాత్రమే ఇలాగే చిన్నగా ఉండటంతో చాలా ఆందోళన చెందారని చెబుతారు. కానీ ఇప్పుడు తన విజయాలతో కుటుంబానికి గర్వకారణం అయ్యారు. ఆయన తల్లి నీలం దేవి కూడా కొడుకు విజయం చూసి ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇక సంతోష్ మాట్లాడుతూ 'నన్ను ఇప్పటికీ కొందరు 'పొట్టివాడు' అని పిలుస్తారు. కానీ 'నా హైట్ కంటే నా విజయాలు పెద్దవి. నేను ఒక ఉపాధ్యాయుడిని, అంతర్జాతీయ క్రీడాకారుడిని. గౌరవం పొందడానికి అర్హుడిని' అని గర్వంగా ఈటీవీ భారత్కు తెలిపారు

**అవార్డులు, గుర్తింపు :** 2023లో బిహార్ ప్రభుత్వం ఆయనను సత్కరించి రూ.5 లక్షల నగదు బహుమతిని అందజేసింది. విద్యాశాఖ ఆయనను ప్రత్యేకంగా గౌరవించింది. ఇప్పటివరకు వందకు పైగా మెడల్స్ గెలుచుకున్న సంతోష్, ఇప్పుడు 2027లో ఆస్ట్రేలియాలో జరిగే వరల్డ్ డార్ఫ్ గేమ్స్ కోసం రోజూ కష్టపడి ప్రాక్టీస్ చేస్తున్నారు. ఇక వైద్యులు సంతోష్ పరిస్థితిని 'డార్ఫిజం'గా నిర్వచించారు. ఇది ఒక జన్యు మార్పు వల్ల కలిగే పరిస్థితి. కానీ వారి సామర్థ్యాలు సాధారణ మనుషుల కంటే ఏమాత్రం తక్కువ కావని వైద్యులు చెబుతున్నారు.



# ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్‌గా ఆస్ట్రేలియా మాజీ ప్లేయర్ లిసా కైట్లీ



మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్ ) 2026 సీజన్కు ముందు డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్ కీలక మార్పు చేసింది. రెండు టైటిళ్లు గెలిపించిన చార్లెట్ ఎడ్వర్డ్స్ స్థానంలో ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ లిసా కైట్లీని హెడ్ కోచ్గా నియమించింది. చార్లెట్ ఇంగ్లండ్ జాతీయ మహిళల జట్టు హెడ్ కోచ్గా బాధ్యతలు నేపథ్యంలో గత కొంతకాలంగా ఎంఐ హెడ్ కోచ్ పదవి ఖాళీగా ఉంది

54 ఏళ్ల లిసా తన కెరీర్లో ఆస్ట్రేలియా తరపున 92 మ్యాచ్లు (9 టెస్టు, 82 వన్డేలు, 1 టీ20) ఆడారు. 1997, 2005 ప్రపంచకప్ విజేత జట్టులో భాగమయ్యారు. ఆటకు వీడ్కోలు చెప్పిన తర్వాత కోచింగ్ రంగంలోకి అడుగుపెట్టి, ఆస్ట్రేలియా మరియు ఇంగ్లండ్ జట్లకు కోచ్గా సేవలందించారు. తాజాగా ఆమె నార్తర్న్ సూపర్ చార్జర్స్ను విజేతగా నిలిపారు. లిసాకు మహిళల బిగ్బాష్ లీగ్లో సిడ్నీ థండర్కు కోచ్గా పని చేసిన అనుభవం కూడా ఉంది.

ఎంఐ హెడ్ కోచ్గా ఎంపికైన అనంతరం లిసా మాట్లాడుతూ.. ముంబై ఇండియన్స్ లాంటి అద్భుతమైన ఫ్రాంచైజీలో భాగం కావడం గర్వంగా ఉంది. డబ్ల్యూపిఎల్ లో బెంచ్మార్క్ సెట్ చేసిన జట్టుతో కలిసి పని చేయడం ఆనందంగా ఉందని అన్నారు.

ముంబై ఇండియన్స్ ఇప్పటివరకు మూడు డబ్ల్యూపిఎల్ సీజన్లలో రెండు టైటిళ్లు (2023, 2025) గెలిచింది. 2024 ఎడిషన్లో మాత్రం ఎలిమినేటర్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఓడిపోయింది. గెలిచిన రెండు సీజన్లలో ముంబై, ఢిల్లీ క్యాపిటల్స్ను ఫైనల్లో ఓడించింది. 2026 ఎడిషన్లో లిసా నేతృత్వంలో ముంబై ఇండియన్స్ మరోసారి టైటిల్ కోసం పోరాడనుంది.

suryachitramagazine@gmail.com



# 'గోదారి గట్టుపైన'
## ఫ్రెష్, సోల్ ఫుల్ ఫస్ట్ బ్రీజ్



మేమ్ ఫేమస్ తో స్ట్రాంగ్ డెబ్యు చేసిన న్యూ ఏజ్ యాక్టర్ సుమంత్ ప్రభాస్ గోదారి గట్టుపైన సినిమాతో అలరించబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ కు ఫస్ట్ వెంచర్. మిస్టర్ ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ 'గోదారి గట్టుపైన' ఫస్ట్ బ్రీజ్ ని రిలీజ్ చేశారు. లైట్ హౌస్ పైకి తన ప్రేమికురాలిని తీసుకెళ్లిన హీరో, గోదావరి సముద్రంలో కలిసిపోయే అద్భుత దృశ్యం చూపించే సన్నివేశంతో వీడియో ప్రారంభమవుతుంది. ఇదే సంగమం.. ఇక్కడే గోదారి సముద్రంలో కలుస్తుంది. ప్రకృతి ఎంత విచిత్రమైందో కదా. మంచినీరు ఉప్పునీరు వేరువేరు తత్వాలు అయినప్పటికీ రెండు ఒకటిగా కలిసిపోతున్నాయి. మనుషులు కూడా ఇలా బేధాభిప్రాయాలు లేకుండా ఒకటిగా కలిసిపోతే ఈ మత భేదాలు అనేవి ఉండవు కదా' అని సుమంత్ ప్రభాస్ చెప్పిన డైలాగ్ అందరినీ ఆకట్టుకుంది. గ్లింప్స్ చాలా ఫ్రెష్ అండ్ సోల్ ఫుల్‌గా వుంది. రచన, దర్శకత్వంలో సుబాష్ చంద్ర ఆకట్టుకున్నారు. సుమంత్ ప్రభాస్ తన పాత్రలో ఇమిడిపోయారు, నిధి ప్రజెన్స్ కట్టిపడేసింది. జగపతి బాబు పాత్రకి ఇచ్చిన పరిచయం ఆసక్తి కలిగించేలా ఉంది. సాయి సంతోష్ చిత్రీకరించిన నేచురల్ విజువల్స్ కథలోని భావోద్వేగాలను మరింత అందంగా మలిచాయి. నాగ వంశీ కృష్ణ అందించిన సంగీతం అలరించింది. ప్రావల్య ప్రొడక్షన్ డిజైనర్‌గా, అనిల్ కుమార్ పి ఎడిటర్‌గా, నాగార్జున సౌండ్ డిజైనర్‌గా తమ వంతు నైపుణ్యం చూపారు.

# ఇండియన్‌లో ఎవరు టచ్ చేయని పాయింట్‌తో వస్తున్న 'జాకీ'

శ్రీ కే7 స్టూడియోస్ సమర్పణలో డాక్టర్ ప్రగభల్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం జాకీ. ప్రతిభావంతుడైన డైరెక్టర్ డా. ప్రగభల్ తెరకెక్కించిన పాన్ ఇండియా చిత్రం మడ్డీ. భారతీయ సినిమాలో తొలిసారిగా మట్టి రేసింగ్ నేపథ్యంలో రూపొందిన మడ్డీ చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. అదే విజయోత్సాహంతో మరింత ఆసక్తికరమైన కథాంశంతో, ప్రేక్షకులకు థ్రిల్ ను పంచడానికి డా. ప్రగభల్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం జాకీ. ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల అయింది. వినుత్నమైన కథతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో గోట్స్ ఫైట్ ఆసక్తికరంగా ఉండబోతుందని అర్థం అవుతుంది. ముఖ్యంగా మదురైలో సాంప్రదాయంగా కొనసాగుతున్న ఈ గోట్ ఫైట్ చుట్టు అల్లుకున్న కథ అని తెలుస్తుంది. కేవలం ఫైట్స్ మాత్రమే కాదు అద్భుతమైన భావోద్వేగాలతో ప్రేక్షకులను కట్టిపడేసేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ఫస్ట్ లుక్ చూస్తుంటే అర్థం అవుతుంది. ఈ చిత్రం కోసం డైరెక్టర్ ప్రగభల్ ఎంతో శ్రమించినట్లు తెలుస్తుంది. రియల్ లోకేషన్స్‌లో చిత్రీకరించడమే కాకుండా 2022 నుంచి అక్కడి సాంస్కృతి సాంప్రదాయాలను అర్థం చేసుకోవడానికి అదే ప్రాంతంలో ఉన్నట్లు డైరెక్టర్ తెలిపారు. సహజసిద్ధంగా చిత్రీకరించేందుకు అక్కడి ప్రజలతో మమేకమై, ప్రతీది తెలుసుకొని జాగ్రత్తగా షూట్ చేసినట్లు మేకర్స్ తెలిపారు. అంతేకాదు సినిమా కావాల్సిన ప్రతీ అంశాన్ని జోడించి ఎంతో గ్రిప్పింగ్‌గా స్క్రీన్ ప్లేను సెట్ చేసినట్లు పేర్కొన్నారు. అందుకోసం నటీనటులు గోట్స్ సంరక్షకులతో కొద్దిరోజులు సవాసం చేసి, వారితో, గోట్స్ తో అనుబంధం పెంచుకున్నట్లు మేకర్స్ తెలిపారు. నటీనటులు అద్భుతమైన ప్రదర్శనతో ఆద్యాంతం కట్టిపడేస్తారని, ఫైట్ సన్నివేశాలకోసం శారీరంగా, మానసికంగా రెడీ అయ్యారని అందుకే ప్రతీ సన్నివేశం అద్భుతంగా వచ్చిందని మేకర్స్ తెలిపారు. ముఖ్యంగా గోట్ సంరక్షకుల భావోద్వేగాలు కట్టిపడేస్తాయని, అలాగే మదురైలో ఉన్న ఈ సంస్కృతి ప్రేక్షకులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని చిత్ర యూనిట్ నమ్మకం వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి సంబంధంచి మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు.



# ఒక వారం పాటు మరోసారి థియేటర్లలోకి రానున్న అవతార్



జేమ్స్ కామెరూన్ యొక్క అవతార్: ది వే ఆఫ్ వాటర్ భారతదేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన హాలీవుడ్ చిత్రం. అక్టోబర్ 2, 2025 నుండి ఒక వారం పాటు ఈ చిత్రం 3డిలో థియేటర్లలో మళ్లీ విడుదల కానుంది. డిసెంబర్ 19, 2025న విడుదల కానున్న అవతార్: ఫైర్ అండ్ యాష్ కు ముందుగానే ఈ ఆస్కార్ అవార్డు గెలుచుకున్న చిత్రం, పాండోరా యొక్క అద్భుతమైన నీటి అడుగుని ప్రపంచాన్ని మరోసారి ప్రేక్షకులకు అందిస్తుంది. 2022లో విడుదలైన ఈ చిత్రం ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ కోసం ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. సామ్ వర్తింగ్టన్, జో సల్దానా, సిగౌర్నీ వీవర్, కేట్ విన్స్‌లెట్, స్టీఫెన్ లాంగ్ నటించిన సులీ కుటుంబం యొక్క భావోద్వేగ ప్రయాణాన్ని మరోసారి ఆస్వాదించండి. 20 సెంచరీ స్టూడియోస్ ఇండియా ఈ చిత్రాన్ని అక్టోబర్ 2, 2025 నుండి భారతదేశంలోని థియేటర్లలో 3లో ఒక వారం పాటు విడుదల చేస్తోంది. ఇది అమెరికా రీ-రిలీజ్ కంటే ఒక రోజు ముందు.

# 'జైలర్ -2' డేట్ లాక్

సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాపై పాన్ ఇండియాలో ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదు. %-%జైలర్%-% భారీ విజ యం సాధించడంతో రెండవ భాగంగాపై అంచనాలు అంతంతకు రెట్టింపు అవుతున్నాయి. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా? అని ప్రేక్షకాభిమానులంతా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదరు చూస్తున్నారు. 'కూలీ' కూడా అంచనాలు అందుకోవడంలో విఫలమవ్వడంతో? 'జైలర్ 2' తో ఆలెక్కలన్నీ సరిచేస్తారని అభిమానులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అనూహ్య ప్రకటన ఓ సంచలనంగా: ఈ నేపథ్యంలో రజనీకాంత్ నోట రిలీజ్ డేట్ రావడం సంచలనంగా మారింది. ఈ చిత్రాన్ని జూన్ 12న రిలీజ్ చేస్తున్నట్లు రజనీకాంత్ కేరళ వెళ్లి తిరుగొస్తున్న సమయంలో ప్రకటించారు. ఇప్పుడీ అనూహ్య ప్రకటన అంతే సంచలనంగా మారింది. సాధారణంగా సినిమా రిలీజ్ తేదీని నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటిస్తుంది. రిలీజ్ తేదీల విషయంలో హీరోలు కల్పించుకోరు. నిర్మాణ సంస్థ చెప్పే వరకూ కూడా హీరో నోరు విప్పరు. ఒకవేళ హీరో లీక్ చేసినా నిర్మాణ సంస్థ చెప్పిన తర్వాతే చెబుతారు. ఈ నేపథ్యంలో రజనీ కేరళ టూర్ రిటర్న్ జర్నీలో చెప్పడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇది రజనీ సొంత ప్రకటనా? నిర్మాణ సంస్థ చేయాల్సిన పనిని రజనీ చేసారేంటి? అంటూ సోషల్ మీడియా వేదికగా విమర్శలొస్తున్నాయి. ఓ పెద్ద సినిమా రిలీజ్ తేదీని ఇంత సింపుల్ గా ఎలా ప్రకటిస్తారంటూ మరికొంత మంది వాదనలకు దిగుతున్నారు. ప్రకటన అన్నది ఓ సంచలనంగా ఉండాలి తప్ప ఇంత సింపుల్ గా ఉంటే ఎలా? అంటున్నారు. జూన్ టార్గెట్ గా పెట్టుకుని ప్రకటించిన తేదీ తప్ప ఇది కచ్చితమైన తేదీ కాదని అంటున్నారు. అయితే నిర్మాణ సంస్థ రజనీకాంత్ కి చెప్పకుండానే ఆయన ఇలా ప్రకటించారా? అంత



సాహసం ఆయనెందుకు చేస్తారు? అని మరో వర్గం వాదిస్తోంది. ఈవెన్ నిర్మాణ సంస్థ రంగంలోకి దిగాల్సిందే: మరి ఈ విమర్శ, వ్యతిరేకతకు తెర పడాలంటే నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అధికారికంగా క్లారిటీ ఇస్తే ఇలాంటి అనవసర చర్చకు తెరపడుతుంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 60 శాతం పూర్తయింది. పెండింగ్ చిత్రీకరన కూడా వీలైనంత త్వరగా ముగించాలని దిలీప్ అండ్ కో నిరంతనం పని చేస్తోంది. ఈ సినిమా షూటింగ్ మొదలైన నాటి నుంచి మధ్యలో విరామాలు కూడా ఇచ్చారు.

# 'ఓజీ'కి ఇంతటి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు - చిత్ర బృందం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గర్జించిన చిత్రం ఓజీ. సుజీత్ దర్శకత్వంలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24 రాత్రి నుంచి ప్రత్యేక షోలతో ఓజీ చిత్రం థియేటర్లలో అడుగుపెట్టింది.



మొదటి షో నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ను మునుపెన్నడూ చూడని విధంగా దర్శకుడు సుజీత్ చూపించిన తీరుకి అభిమానులు ఫిదా అవుతున్నారు. పవన్ కళ్యాణ్ స్క్రీన్ ప్రజెన్స్, సుజీత్ దర్శకత్వ ప్రతిభ, తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం, రవి కె చంద్రన్, మనోజ్ పరమహంసల కట్టిపడేసే కెమెరా పనితనం కలిసి.. ఓజీని హాలీవుడ్ స్థాయి చిత్రంగా మలిచాయి. అభిమానులు, ప్రేక్షకుల నుంచి ప్రశంసల వర్షం కురుస్తున్న నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం, తమ సంతోషాన్ని పంచుకుంది. దర్శకుడు సుజీత్ మాట్లాడుతూ.. "దాదాపు మూడేళ్ళ ప్రయాణం. మొదటి రోజు నుంచి మమ్మల్ని సపోర్ట్ చేస్తూ, మా పక్కనే ఉంటూ మాకు కావాల్సినవన్నీ ఏర్పాటు చేసిన నిర్మాతలు దానయ్య గారికి, కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు. ఓజీ కథకి ఇంతటి భారీతనం రావడానికి కారణమైన పవన్ కళ్యాణ్ గారికి మొదటగా థాంక్స్ చెప్పుకోవాలి. నేను ఆయనకు వీరాభిమానిని. జానీ సినిమా సమయం నుంచి పవన్ గారిని కలిస్తే చాలు అనుకునేది. అలాంటిది ఇప్పుడు ఆయనతో సినిమా చేయడం, దానికి బ్లాక్ బస్టర్ టాక్ రావడం చాలా ఆనందంగా ఉంది. తమన్ గారు, నవీన్ నూలి, రవి చంద్రన్ ముగ్గురూ ఈ సినిమాకి మూడు పిల్లర్లు లాంటివారు. వారి వల్లే సినిమా ఇంత గొప్పగా వచ్చింది. ముఖ్యంగా తమన్ గారు అందరికంటే ఎక్కువగా ఈ సినిమాని నమ్మారు" అన్నారు.

నిర్మాత డీవీవీ దానయ్య మాట్లాడుతూ.. "ఆనందంలో మాటలు కూడా రావడంలేదు. నేను మొట్ట మొదటిగా థాంక్స్ చెప్పాల్సింది త్రివిక్రమ్ శ్రీనివాస్ గారికి. ఆయన లేకపోతే ఈ ప్రాజెక్ట్ లేదు. పవన్ కళ్యాణ్ గారితో సినిమా చేద్దాం అనుకున్నప్పుడు.. దర్శకుడు సుజీత్ పేరు త్రివిక్రమ్ గారే సూచించారు. త్రివిక్రమ్ గారు లేకపోతే ఈ సినిమా లేదు, నాకు ఇంత పెద్ద విజయం వచ్చేది కాదు. పవన్ కళ్యాణ్ గారి అభిమానులకు నచ్చే సినిమా అందించాలనే ఉద్దేశంతో ఎంతో శ్రద్ధతో ఈ సినిమా చేశాం. సుజీత్ తో రెండున్నరేళ్ళకు పైగా ప్రయాణం చేశాను. ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డాడో నాకు తెలుసు. ఎన్నో రోజులు నిద్ర కూడా మానుకొని ఈ చిత్రం కోసం పనిచేశాడు. సుజీత్ చెప్పినట్టు.. తమన్, నవీన్ నూలి, రవి చంద్రన్ గారు ముగ్గురూ ఈ సినిమాకి మూడు పిల్లర్లు. వీళ్ళు కూడా పగలు రాత్రి అనే తేడా లేకుండా సినిమా కోసం కష్టపడ్డారు. ఓజీ బ్లాక్ బస్టర్ అవుతుందని తమన్ నమ్మకంగా చెప్పేవాడు. ఇప్పుడు అభిమానుల స్పందన చూస్తుంటే సంతోషంగా ఉంది. సినిమాలో పవన్ కళ్యాణ్ గారి లుక్, యాక్షన్ చూసి నేనే ఆశ్చర్యపోయాను. తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం అందించాడు. నటీనటులందరూ అద్భుతంగా నటించారు. ఏఎస్ ప్రకాష్ గారి ఆర్ట్ వర్క్ బాగుంది. డైరెక్షన్ డిపార్ట్ మెంట్, మా మేనేజర్స్ చేసిన కృషిని మరిచిపోలేను. అలాగే నాగవంశీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. నిజానికి ఓజీ అనే టైటిల్ ను ఆయన రిజిస్టర్ చేసుకున్నారు. కానీ, మా కోసం ఆ టైటిల్ ఇచ్చేశారు. ఓజీ టైటిల్ సినిమాకి ఎంతో హెల్ప్ అయింది. విడుదలకు ముందు అభిమానులు 'ఓజీ ఓజీ' అంటూ ఎంతో ఉత్సాహంగా ఎదురుచూశారు. ఇప్పుడు సినిమా విడుదలై, వారి ఉత్సాహాన్ని రెట్టింపు చేయడం సంతోషంగా ఉంది" అన్నారు.

# 'జటాధర' నుంచి ఫస్ట్ ట్రాక్

నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. హై-ఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఇటివల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్ గా వైరల్ అయ్యింది. ఈ విజువల్ స్పెక్టకిల్ జటాధర నవంబర్ 7, 2025న గ్రాండ్ గా రిలీజ్ అవుతోంది. మేకర్స్ తాజాగా మేకర్స్ ఫస్ట్ ట్రాక్ 'సోల్ ఆఫ్ జటాధార'ను రిలీజ్ చేశారు. 'సోల్ ఆఫ్ జటాధర' సినిమా ప్రిమైజ్‌ని అద్భుతంగా సెట్ చేసింది. సాంప్రదాయ సం గీతం, డివైన్ టచ్ కలిపిన ఈ స్వరాలు మనల్ని జటాధర ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. బీట్‌లు చాలా ఇంటెన్స్‌గా ఉండి, సినిమా టోన్‌తో పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యాయి. "ఓం నమఃశివాయ" జపం గూస్ బంప్స్ తెప్పించింది. సోల్ ఆఫ్ జటాధర'తో ప్రమోషన్స్‌కి ఇప్పుడు కంప్లీట్ జోష్ కంపొచ్చింది. రాజీవ్ రాజ్ కంపోజ్ చేసి, స్వయంగా పాడిన ఈ ఆడియో గ్లింప్స్ అందరిని ఆకట్టుకుంది. డివోషనల్ డెప్త్, రా ఎనర్జీతో కూడినన ఈ పాట సినిమా ఎసెన్స్ ని ప్రజెంట్ చేస్తోంది. జటాధరలో సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా, దివ్య ఖోస్లా, శిల్పా శిరోధ్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, సుభలేఖ సుధాకర్‌తో పాటు ప్రముఖ కనిపించనున్నారు. మంచికి%-%చెడుకి, వెలుగుకి%-%చీకటికి, మానవ సంకల్పానికి విధికి మధ్య జరిగే అద్భుతమైన పోరాటాన్ని ఈ చిత్రం చూపించబోతోంది.

జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మించారు. అక్షయ్ కేజ్రీవాల్, కుసుమ్ అరోరా సహ నిర్మాతలుగా వ్యవహరించారు. డివ్యా విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, భావిని గోస్వామి సూపర్వైజింగ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు.



# హాట్ ఫోజులతో చెమటలు

**బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తాజాగా సాంప్రదాయ దుస్తులతో మెరిసింది. జాన్వీ కపూర్ లేటెస్ట్ లుక్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఈ ఫోటోలు పంచుకోవడంతోపాటు అభిమానులకు నవరాత్రి శుభాకాంక్షలు చెబుతూ సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. జాన్వీ కపూర్ నుండి రాబోయే తాజా మూవీ 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారి'.. ఈ సినిమా చిత్ర యూనిట్ తో కలిసి జాన్వీ కపూర్ దిగిన కొన్ని అద్భుతమైన ఫోటోలని తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. ఈ ఫోటోలలో జాన్వీ కపూర్ తో పాటు చిత్రయూనిట్ అందరూ ట్రెడిషనల్ డ్రెస్సులు వేసుకొని కనిపించారు. అలాగే ఈ ఫోటోకి క్యాప్షన్ గా "నవరాత్రి శుభాకాంక్షలు" అంటూ రాసుకోచ్చింది.**

సాంప్రదాయమైన దుస్తులు ధరించిన జాన్వీ కపూర్ ఆ లుక్ లో చాలా అద్భుతంగా కనిపించింది.. సాంప్రదాయ దుస్తుల్లో కూడా హార్ట్ ఫోజులు ఇచ్చింది అంటూ కొంతమంది ఫాలోవర్స్ కామెంట్లు చేస్తున్నారు. తాజాగా తన రాబోయే మూవీ సన్నీ సంస్కారీకి తులసి కుమారి అనే మూవీ ప్రమోషన్స్ లో భాగంగా అహ్మదాబాద్ లో జరిగిన నవరాత్రి వేడుకల్లో పాల్గొని సినిమాకి ప్రత్యేక ప్రమోషన్స్ చేసుకుంది. అంతేకాకుండా గుజరాత్ లోని ప్రజలతో కలిసి గర్భా స్టెప్పులు వేసి అక్కడున్న అభిమానులను ఆశ్చర్యపరిచింది. అలా ఓ రకంగా సంస్కృతిని పాటించడంతోపాటు తన సినిమాకి ప్రమోషన్ కూడా చేసుకుంది జాన్వీ కపూర్.. ప్రస్తుతం జాన్వీ కపూర్ కి సంబంధించిన ఈ ఫోటోలు,వీడియోలు నెట్టింట వైరల్ గా మారడంతో చాలామంది నెటిజన్లు జాన్వీ కపూర్ లుక్ కి ఫిదా అవుతున్నారు. సన్నీ సంస్కరీ కి తులసి కుమారి సినిమా విషయానికి వస్తే.. శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కరణ్ జోహార్ నిర్మిస్తున్నారు. ఈ మూవీ రొమాంటిక్ కామెడీ జానర్ లో తెరకెక్కింది. ఇక ఈ సినిమా అక్టోబర్ 2 న విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమాలో జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ లు ప్రధాన పాత్రల్లో నటించారు.. వీరి కాంబోలో రాబోయే సినిమాలో ఇద్దరి మధ్య ఎమోషనల్ సన్నివేశాలు ఆకట్టుకుంటాయని తెలుస్తోంది. అలాగే ఈ సినిమాలో సన్యా మల్హోత్రా, మనీష్ పాల్, రోహిత్ సరాఫ్ వంటి వాళ్లు కీలక పాత్రల్లో నటించారు. అలాగే జాన్వీ కపూర్, ఇషాన్ కట్టర్, విశాల్ జైత్వా కలిసి నటించిన హోమ్ బౌండ్ మూవీ రీసెంట్ గానే ఆస్కార్ కి ఎంపికైంది. 2025లో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల మనసు గెలుచుకోవడంతో ఆస్కార్ కి ఎంపిక చేశారు.. మరోవైపు రీసెంట్ గానే జాన్వీ కపూర్ పరమ్ సుందరి మూవీ తో ప్రేక్షకులను పలకరించింది. ఈ సినిమా యావరేజ్ టాక్ తెచ్చుకోవడంతో జాన్వీ కపూర్ ప్రస్తుతం సన్నీ సంస్కారి కి తులసి కుమారి అనే సినిమాపైనే దృష్టి పెట్టింది. మరి ఈ సినిమా రిజల్ట్ ఏ విధంగా ఉంటుంది అనేది చూడాలి.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044